మాయాబజార్ — గత వారంలో మలబారు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 83 పేజీలు : 10+4 వెల : 6.50


**దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర**
-వెంకయ్య నాయుడు
5లో

జి20 శిఖరాగ్ర సదస్సుకోసం భారత్‌కు జో బైడెన్

## 'వారిస్ పంజాబ్ దే' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్

# అరెస్టు



### మోగా జిల్లాలోని గురుద్వారాలో లొంగుబాటు

### అసోంలోని డిబ్రూగఢ్ జైలుకు తరలింపు

### పంజాబ్‌లో భారీగా పోలీసుల మొహరింపు

**చండీగఢ్, ఏప్రిల్ 23:** ఖలిస్థానీ వేర్పాటువాద నేత, 'వారిస్ పంజాబ్ దే' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్‌ను పంజాబ్‌లోని మోగా జిల్లాలో పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. రోడె గ్రామంలోని ఓ గురుద్వారాలో ఉదయం 7 గంటల సమయంలో అమృత్‌పాల్ లొంగిపోయాడని ట్విట్టర్ వేదిక ద్వారా పంజాబ్ పోలీసులు వెల్లడించారు. భద్రతా కారణాలరీత్యా అమృత్‌పాల్‌ను అసోంలోని డిబ్రూగఢ్ జైలుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అనంతరం అమృత్‌పాల్‌ను మొదట బఠిండా వాయుసేన కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో డిబ్రూగఢ్‌కు తరలించారు. ప్రస్తుతం అదే జైలులో అతడి అనుచరులు కూడా ఉన్నారు. అరెస్ట్‌కు ముందు అమృత్‌పాల్ గురుద్వారాలో ప్రసంగించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సందర్భంగా ఇది ముగింపు కాదు అని అతడు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అమృత్‌పాల్ అరెస్టయింది ఖలిస్థాన్ వేర్పాటువాది జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలే స్వగ్రామం కావడం గమనార్హం. మార్చి 18నుంచి దాదాపు నెలరోజులకుపైగా అమృత్‌పాల్ కోసం పంజాబ్ పోలీసులు గాలిస్తున్నారు. అమృత్‌పాల్‌పై నేషనల్ సెక్యూరిటీ యాక్ట్‌ను మోపారు. అమృత్‌పాల్ భార్య కిరణ్‌దీప్‌కౌర్‌ను అరెస్ట్ చేసిన కొన్నిరోజులకే అతడిని కూడా అరెస్ట్ చేయడం గమనార్హం. అమృత్‌సర్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమెను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లండన్ వెళ్లేందుకు విమానాశ్రయానికి చేరుకోగా, కౌర్‌ను గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్ అరెస్ట్ విషయంలో రోడె గ్రామంలోని గురుద్వారాకు చెందిన జ్ఞానీ జస్బీర్‌సింగ్ చెబుతున్న కథనం ప్రకారం అతడు పోలీసులకు లొంగిపోతానని ముందే సమాచారమిచ్చాడు. శనివారం రాత్రే గురుద్వారాకు చేరుకున్నాడు. తాను ఎక్కడఉన్నదీ తెలియజేస్తూ ఫోన్ చేసి ముందే చెప్పాడు. దాంతో, ఇంటెలిజెన్స్ ఐజి నేతృత్వంలోని ≫2

# మజ్లిస్ చేతిలో కారు స్టీరింగ్




ఆదివారం చేవెళ్ల సభలో అభివాదం చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం

### కెసిఆర్‌జీ.. ప్రధాని సీటు ఖాళీ లేదు.. సిఎం సీటు కాపాడుకో..

### రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం

### ముఖ్యమంత్రి కెసిఆర్‌ను జైలుకు పంపిస్తాం

### లీకేజిలపై ప్రశ్నిస్తే బండి సంజయ్‌ను అరెస్టు చేసారా?

### చేవెళ్ల సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధ్వజం

**చేవెళ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** చేవెళ్ల సభ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. వాటిని ఎస్సీ,ఎస్టీ,బీసీలకు కేటాయిస్తామని చెప్పారు. ఓవైసీ అజెండాపై సిఎంకెసిఆర్ పనిచేస్తున్నారన్న అమిత్ షా కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని విమర్శించారు. మజ్లీస్ అంటే తమకు భయం లేదని, కాంగ్రెస్‌తో కలిసేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆదివారం రంగారెడ్డిజిల్లా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కెవిర్ గ్రౌండ్‌లో బిజెపి ≫2



## రేపటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

### జూన్ 12న స్కూళ్లు పునః ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నేడు(సోమవారం) చివరి పనిదినం. రేపటి(మంగళవారం.. ఏప్రిల్ 25) నుంచి రాష్ట్రంలోని పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభించబడనున్నాయి. అయితే జూన్ 1 నుంచి పాఠశాల లకు ఉపాధ్యాయులు రావల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి కార్యక్రమంలో మరమ్మత్తులను పరిశీలించడం.. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం కోసం బడి బాట కార్యక్రమాన్ని జూన్ 1 నుంచి ప్రారంభించనున్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ, ఎయిడెడ్ ≫2

### రూ.40 కోట్ల సుపారీపై

# సిబిఐ ఆరా



### వివేకానంద రెడ్డి హత్య కేసు.. ఐదవ రోజు భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల విచారణ

### అవినాష్ రెడ్డి విచారణకు స్వల్ప విరామం!

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా ఐదవ రోజు ఆదివారం నాడు కస్టడీలోకి తీసుకుని విచారించారు. చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న వీరిని ఉదయం పది గంటల సమయంలో కస్టడీలోకి తీసుకుని వైద్య పరీక్షల తరువాత నేరుగా కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి అక్కడ సాయంత్రం నాలుగు గంటల వరకు భిన్న కోణాల్లో ప్రశ్నించారు. వీరి కస్టడీ సోమవారంతో ముగియనుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి వీలైనంత ఎక్కువ సమాచారం భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల నుంచి సేకరించాలని భావిస్తున్న సిబిఐ అధికారులు వారిని వరుసగా ప్రశ్నించారు. ఈ కేసులో 40 కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు...? ఈ నిధుల్లో ఎవరెవరికి ఎంత ముట్టాయి..? వివేకా హత్య జరిగిన రోజున నిందితులు మీ ఇంట్లో ఎందుకు వున్నారు..? వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు...? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు..? అని ఇద్దరిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. ఇదే సమయంలో వివేకా హత్య జరిగిన రోజున మీ రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్విచ్ఛాఫ్ చేశారని భాస్కర్ రెడ్డిని ప్రశ్నించారని సమాచారం. ఇదే ప్రశ్న ఇంతకు ముందు కూడా భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు పలుమార్లు అడగడం గమనార్హం. వివేకా హత్య కేసులో నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ.. .? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వుండి అప్రూవర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలం గురించి సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను మరోమారు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు చెప్పాల్సి వచ్చిందని, నిజం చెబితే పులివెందులలో ఘర్షణలు చెలరేగే ప్రమాదం వుందని మీరు చెప్పిన మాటలు నిజమేనా...? అని భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివ శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు మరోమారు ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ కేసులో కీలక నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకు ఎంతకాలం నుంచి సంబంధాలు వున్నాయి.. ? ఈ సంబంధాలు ఏమిటీ...? అని భాస్కర్ రెడ్డిని ≫2

### టెన్త్ జవాబు పత్రాల గల్లంతు కేసు:

# సస్పెన్షన్‌తో సరిపెట్టిన పోస్టల్ శాఖ




### ఇప్పటికీ దొరకని జవాబుపత్రాలు

### విద్యార్థులను పాస్ చేయనున్న సర్కార్!

### ఫలితాల సమయంలో ఉత్తర్వులు జారీ?

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల సందర్భంగా జవాబు పత్రాలు గల్లంతయిన విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయనుంది. వారికి తిరిగి పరీక్షను నిర్వహించకుండా.. జవాబు పత్రాలు గల్లంతు అయిన విద్యార్థులందరినీ పాస్ చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి విద్యార్థులు 10వ తరగతిలో చేరిన సమయంలో వారు పొందిన ఇంటర్నల్ మార్కుల ఆధారంగా వారికి మార్కులను వేసి పాస్ చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఎస్ఎస్‌సీ ఫలితాల సమయంలో ఇచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 4న తెలుగు పరీక్ష జరిగింది. పరీక్ష అనంతరం జవాబు పత్రాలను జిల్లా కేంద్రాలకు చేరవేస్తారు. అయితే ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్షల జవాబుపత్రాలను పోస్టల్ శాఖ జిల్లా కేంద్రానికి తరలిస్తున్న క్రమంలో కొన్ని జవాబుపత్రాలు గల్లంతు అయ్యాయి. పరీక్ష అనంతరం విద్య శాఖ అధికారులు జవాబుపత్రాలను పోస్టల్ శాఖ వారికి అప్పగించి.. వాటిని జిల్లా కేంద్రాలకు తరలిస్తున్న సమయంలో ఘటన జరగడంతో.. తమ పరిధిలో ఘటన జరగలేదని.. పోస్టల్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో జవాబు పత్రాలు గల్లంతు అయ్యాయని పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాల తరలింపు సందర్భంగా కొన్ని జవాబుపత్రాలు గల్లంతు అయ్యాయని.. వాటిని కనుగొనేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ కేసు నమోదు చేశారు. ఇప్పటికీ జవాబు పత్రాలు దొరకలేదు. ఈ ఘటనకు బాధ్యులైన పోస్టల్ శాఖ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. జవాబు పత్రాలు లేకపోతే పరీక్షలు రాసిన విద్యార్థుల ఫలితాలను ప్రకటించడానికి వీలుండదు. జవాబు పత్రాల గల్లంతు సందర్భంగా ≫2



## కొవిడ్‌తో తాజాగా 29 మంది మృత్యువాత

### ఒక్క రోజులో 10,112 కేసులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 10,112 కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. దీనితో క్రియాశీల కేసులు దేశం మొత్తం మీద ఇపుడు 67,806కి పెరిగాయి. కొవిడ్‌కేసుల పరంగా మొత్తం ఇపుడు 4,48,91,989 మందికిపెరిగారు. మరణాలుకూడా 29 సంభవించడంతో మొత్తం మృతులసంఖ్య దేశంలో 5,31,329కి పెరిగింది. ఇక రోజువారి పాజిటివీటీరేటు 7.03శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 5.43శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది. క్రియాశీలకేసులు మొత్తం వైరస్ కేసుల్లో ≫2



### నేటి నుంచి సచివాలయ కొత్త భవనంలోకి

# శాఖల తరలింపు

### 6వ అంతస్తులో సిఎం కార్యాలయం సిద్ధం

### మంత్రుల వారీ ఛాంబర్ల కేటాయింపు పూర్తి

### 1 నుండి 5 అంతస్తులు అమాత్యులకే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్23:** తెలంగాణ రాష్ట్ర సచివాలయ నూతన భవనం (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్) ఈనెల 30న ప్రారంభోత్సవం జరుగనున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన పనులు చకచకా జరుగుతున్నాయి. సచివాలయ కొత్త భవనం ప్రారంభోత్సవం అయిన మరుసటి రోజు నుంచే రోజువారీ కార్యకలాపాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో కొత్త భవనం ప్రారంభోత్సవానికి ముందే హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీ నుండి ప్రభుత్వ శాఖల తరలింపు ప్రారంభం కానుంది. ఈ తరలింపు ప్రక్రియ నాలుగు రోజుల్లో పూర్తి కానుంది. ఇందుకు అనుగుణంగా సచివాలయ భవనంలో ఫర్నిచర్, నెట్ వర్కింగ్ సంబంధిత పనులన్నీ ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ భవనంలో పూర్తి స్థాయిలో కొత్త ఫర్నిచర్‌ను మాత్రమే వినియోగిస్తున్న ≫2

### అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటనష్టాన్ని

# వెంటనే అంచనా వేయండి

### సిఎస్ శాంతికుమారికి సిఎం కెసిఆర్ ఆదేశం

### రాష్ట్ర వ్యాప్తంగా దంచికొడుతున్న అకాల వర్షాలు!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్23:** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. కరీంనగర్ జిల్లాచొప్పదండి... కరీంనగర్ రూరల్ మండలంతో సహా రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్దేశించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి దెబ్బతిన్న పంటలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికలు తెప్పించాలని సిఎం తెలిపారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సిఎస్ శాంతికుమారికి కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ కురిసిన వడగళ్ల వానకు పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లింది. వడగళ్ల వానతో వరి పంట పూర్తిగా నేల రాలినట్లు తెలుస్తోంది. కళ్లాల్లోఆరబోసిన వడ్లు వర్షానికి కొట్టుకు పోయాయి. వేల ఎకరాల్లో వరి,మొక్కజొన్న పంట నేల వాలింది. రోడ్లు మంచు గడ్డలతో నిండిపోయాయి. చేతికొచ్చిన పంట ఆకాల వర్షంతో నేలవాడడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ క్రమంలో సిఎం కెసిఆర్ పంట నష్టాన్ని అంచనా వేయాలని సిఎస్‌ను ఆదేశించారు.

ఆరుగాలం శ్రమించి పంట పండిన రైతుల కళ్లలో అకాల వర్షాలు నీళ్లు కొడుతున్నాయి. చేతి కందే దశకు వచ్చిన పైరు వడగళ్ల ధాటికి వెన్ను విరిగి నేలకొరిగింది. ఇప్పటికీ నకిలీలు,పెరిగిన పెట్టుబడి వ్యయంతో కర్షకులు కుదేలవుతున్నారు. వ్యయప్రయాసల కోర్చి పండిన పంటను నేలరాల్చి ≫2

## అసెంబ్లీ ఎన్నికలకు శంఖారావం

### 25న నియోజకవర్గ సభలు.. బిఆర్ఎస్ శ్రేణులతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

7లో

# మజ్లిస్ చేతిలో కారు స్టీరింగ్

≫ చేవెళ్ల లోక్ సభ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా బసవేశ్వర స్వామికి పూలమాలలతో ఘనంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్,కెసిఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని కావాలని సిఎం కెసిఆర్ యువత ఆందోళన చేందుతుంటే ప్రభుత్వంకు చీమకుట్టినట్లు కూడ కావడంలేదన్నారు. పేపర్ లీక్ ఘటనలపై సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.పేపర్ లీకేజీపై హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలో కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తి చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలో అమలు కానివ్వడంలేదన్నారు. కెసిఆర్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలను మోడీ సర్కార్‌నుండి దూరం చేయాలేవన్నారు. ప్రజాధనాన్ని సిఎం కెసిఆర్ దుర్వినియోగం చేస్తున్నారన్నారు.



ఆదివారం చేవెళ్ల సభలో అభివాదం చేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

బిఆర్ఎస్ పెట్టి సిఎం కెసిఆర్ ప్రధాని కావాలని చూస్తున్నారని, పిఎం కుర్చీ ఖాళీగా లేదని,పగటి కలలు కంటున్న సిఎంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు.రానున్న ఎన్నికల్లో కేంద్రంలో మూడవ సారి కూడ ప్రధానిగా మోడీనే ప్రమాణం స్వీకారం చేస్తారన్నారు. ఎంఐఎం భయపడి విమోచన దినం జరుపుకోవడంలేదని, ఒవైసి ఎజెండాలో కెసిఆర్ అమలు చేస్తున్నాడని, కెసిఆర్ అరచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, ఓబిసీ వారు ఎంఐఎంకు భయపడే ప్రసక్తేలేదన్నారు. కేంద్రంలో,తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని, అధికారంలోకి రాగానే హైదరాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో సంబురాలను జరుపుకుందామన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే మైనార్టీల రిజర్వేషన్‌లను పూర్తిగా రద్దు చేస్తామన్నారు.హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి వెడల్పు పనులకు కేంద్ర ప్రభుత్వం

కలలు కంటున్నారు కానీ ఢిల్లీలో ప్రధాని కుర్చీ ఖాళీగా లేదన్న విషయాన్ని కెసిఆర్ గుర్తించుకోవాలని సూచించారు. వచ్చే ఇన్నికల్లో మళ్లీ బిజెపినే గెలుస్తుందని,దేశానికి ప్రధానిగా మోడీనే బాధ్యతలు చేపడుతారని తెలిపారు. కెసిఆర్ ముందు తన సిఎం సీటును కాపాడుకుంటే చాలని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని, బిజెపి సర్కార్ రావాలా?వద్దా? ఢీల్లీలోని ప్రధాని మోడీ వినవడేలా ప్రజలు నినదించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. 9 ఏళ్ళుగా తెలంగాణలో అవినీతి పాలన సాగుతుందని, బిఆర్ఎస్ అవినీతి పాలనను చరమగీతం పాడి బిజెపి పాలనను తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు.తెలంగాణలో అవినీతితో కూడిన కుటుంబ పాలనకు అంతం చేయాలని, అవినీతికి పాల్పడుతున్న వారెవరైనా వారైనా ఊరుకునేదిలేదని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కుతగిన గుణపాఠం చేప్పాలన్నారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అవినీతి కేంద్ర ప్రభుత్వం గమనిస్తుందని, త్వరలో కెసిఆర్‌ను జైలుకు పంపిస్తామన్నారు. పేపర్ లీకేజిల్లో ప్రశ్నించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేస్తారా?ఎం తప్పు చేశాడని అరెస్ట్ చేశారు?అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు బిజెపి నాయకులు కార్యకర్తలు ఎప్పుడు భయపడరని, బిజెపి నాయకులకు అండగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అరెస్టులు చేయడం మొదలుపెడితే సిఎం కెసిఆర్ ఇంట్లోవారు కూడ మిగలరన్నారు. తెలంగాణలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నిధులు మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకుండా భూమిని కూడ అందించలేకపోయిందన్నారు. రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైన వెచ్చిస్తామన్నారు. తెలంగాణలోని బిజెపి నాయకులు కెసిఆర్‌కు భయపడవద్దని, ధైర్యంగా ముందుకు సాగాలని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతి అధికారుల ఆటలు కట్టిస్తామన్నారు. తెలంగాణకు నూతనంగా ప్రాజెక్టులను మంజూరు చేస్తామన్నారు. శంకరపల్లి నుండి వికారాబాద్ వరకు, బోల్లారం-మెదల్-ఫలక్‌నుమావరకు ఎంఎంటిఎస్ రైలును పొడిగిస్తామన్నారు. తెలంగాణలో మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మంచి ప్రభుత్వంను ఎన్నుకుందామని, కార్యకర్తలను జైలుకు పంపిస్తేపరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావాలా?మోడీ నేతృత్వంలో కెసిఆర్,ఒవైసిలను సాగనంపుదామన్నారు. చేతులు ఎత్తండి... భారత్ మాతాకీ జై... వందేమాతరం.. దన్యావాదాలు అంటూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తన ప్రసంగంను ముగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,జాతీయ నాయకులు డికె అరుణ, మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, విశ్వేశ్వరరెడ్డి, ఎవిఎన్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, వెంకటేశం, అరవింద్‌కుమార్, సామరంగారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నర్సింహారెడ్డి, మురళీధర్, మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, వీరేందర్‌గౌడ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయండి

≫ అన్నదాతలను వడగళ్లు... కడగళ్లు మిగులుస్తున్నాయి. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలకు వందల ఎకరాల్లో వరి తుడిచి పెట్టుకుపోయింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి ధాన్యం వడగళ్ల ధాటికి పొలాల్లోనే రాలిపోయింది. యాసంగిలో ఆలస్యంగా నాట్లు వేసుకున్న రైతులు నిండా మునిగామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో సరైన ధరలేదని మామిడి కాయలను తెంప కుండాఆ చెట్లపైనే ఉంచిన రైతుల ఆశలు ఈదురు గాలులకు కొట్టుకుపోయాయి. కొన్ని చోట్ల చెట్లతో సహా నేల కూలాయి. చొప్పదండి మండలం చాపకుంటలో మిరప తోటలు ధ్వంసమయ్యాయి. రామడుగు మండలం లక్ష్మీపూర్‌లో రైతుల ధాన్యం కళ్ళేంరం ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువలోకి కొట్టుకుపోయింది. పలు చోట్ల తూకం కోసం నిల్వ చేసిన ధాన్యం సైతం తడిసి ముద్దయింది. పంట నష్ట ప్రభావిత ప్రాంతాలను మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించి రైతులకు భరోసా నింపారు. ప్రకృతి సహకరించకపోయినా సిఎం కెసిఆర్ ఆదుకుంటారని రైతులు అధైర్యపడొద్దన్నారు. హనుమకొండ జిల్లా పరకాల డివిజన్ వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి,మొక్కజొన్న మిర్చి పంటలు నేల వాలాయి. భీమదేవరపల్లి మండలంలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మిర్చి,వరి పంటలకు భారీ నష్టం వాటిల్లింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 786332
2nd Prize Rs.7000/- 60124
3rd Prize Rs.3500/-
04029 13419 25760 29467 63588
67835 82150 85494 89410 97727
4th Prize Rs.200/-
0431 0482 2553 3154 5123 5690 5814
6538 8815 9988
5th Prize Rs.100/-
0372 1821 2397 3845 3924 4872 5300
6511 6636 9943
6th Prize Rs.50/-
0053 1410 2577 5452 6422 7459 8770
0130 1453 2602 5456 6445 7597 8787
0268 1483 2808 5611 6602 7621 8808
0324 1664 3020 5717 6696 7683 9169
0423 1666 3063 5726 6821 7985 9208
0585 1693 3114 5761 6829 7992 9625
0679 1858 3349 5858 6936 8167 9705
0798 1877 3400 5878 6978 8185 9839
0866 1911 3487 5897 7080 8380 9898
1027 2079 3555 5926 7205 8431 9954
1135 2108 4139 5964 7310 8449
1199 2164 4166 6001 7367 8462
1348 2396 4244 6093 7388 8549
1391 2458 4374 6207 7400 8575
1402 2546 5301 6274 7422 8596

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 366794
2nd Prize Rs.7000/- 24170
3rd Prize Rs.3500/-
05620 12922 39703 41879 63935
71765 74547 85098 86162 88892
4th Prize Rs.200/-
0509 1529 2946 3245 4273 4720 5139
7678 8895 9888
5th Prize Rs.100/-
0390 1418 4781 6436 7323 7460 8502
8647 8806 9394
6th Prize Rs.50/-
0013 1116 2732 3861 5372 6516 9198
0100 1132 2765 3957 5588 6670 9437
0208 1260 2799 4019 5782 6795 9463
0446 1508 3065 4027 5802 6886 9503
0478 1514 3229 4179 5804 6963 9538
0604 1518 3337 4242 6072 6994 9788
0688 1673 3398 4758 6084 7742 9838
0721 1675 3457 4780 6126 8262 9865
0753 1787 3500 4860 6185 8281 9878
0782 2003 3580 4928 6233 8283 9955
0834 2146 3621 5030 6262 8449
0917 2345 3769 5208 6303 8507
0920 2513 3787 5326 6346 8805
1017 2611 3807 5351 6356 9032
1076 2639 3813 5360 6498 9162

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 739826
2nd Prize Rs.7000/- 50651
3rd Prize Rs.3500/-
02471 23484 24514 35129 39524
46412 52496 53886 62632 90997
4th Prize Rs.200/-
0182 0702 0961 1881 2185 3491 4536
6209 6228 6266
5th Prize Rs.100/-
0181 0188 0988 1127 2233 2907 4202
6655 8167 8832
6th Prize Rs.50/-
0032 1044 2507 4280 6205 7947 9424
0038 1212 2565 4306 6282 8027 9491
0143 1244 2613 4307 6526 8166 9497
0162 1301 2664 4349 6548 8300 9522
0169 1382 2715 4355 6605 8517 9579
0228 1400 2777 4550 6699 8540 9636
0259 1836 2802 4634 6792 8856 9683
0364 1849 2995 4636 6794 8880 9746
0429 1875 3117 4696 6951 8935 9856
0435 1956 3224 4842 6958 8971 9995
0562 2011 3341 5325 7031 9020
0700 2046 3372 5460 7256 9047
0859 2338 3578 5510 7534 9093
0953 2394 3891 5703 7703 9197
0980 2415 4113 5749 7865 9243

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 546235
2nd Prize Rs.7000/- 92612
3rd Prize Rs.3500/-
05972 21888 22887 27471 29140
32010 73980 78037 81460 84045
4th Prize Rs.200/-
0817 1480 1772 2021 2296 2933 5505
6712 8266 9148
5th Prize Rs.100/-
0145 1909 2185 2267 2284 5284 7974
8107 8334 9406
6th Prize Rs.50/-
0087 1869 2926 5010 6360 7241 8958
0110 1895 2998 5124 6407 7255 9027
0515 2118 3164 5315 6442 7349 9080
0546 2177 3166 5356 6574 7866 9340
0675 2231 3184 5371 6591 8111 9379
0732 2244 3407 5547 6695 8194 9727
0824 2584 3561 5687 6801 8294 9773
0945 2607 3620 5757 6903 8388 9809
0975 2611 3691 5854 6926 8415 9844
1215 2624 3738 5911 6927 8463 9944
1325 2625 3748 5924 6980 8497
1403 2705 4399 6056 6998 8725
1445 2845 4643 6074 7053 8737
1573 2850 4671 6097 7183 8846
1846 2867 4883 6190 7225 8937

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 414271
2nd Prize Rs.7000/- 60535
3rd Prize Rs.3500/-
10256 21892 29622 43012 43328
58587 67053 88203 88975 94814
4th Prize Rs.200/-
1024 2110 3166 3216 5000 7714 7815
7937 9022 9071
5th Prize Rs.100/-
1112 1414 2283 2847 3471 3479 7154
7594 7724 7749
6th Prize Rs.50/-
0059 0856 2417 4139 5856 6686 8197
0113 0924 2619 4144 5876 6695 8318
0114 1074 2665 4272 5879 6765 8655
0237 1223 2720 4575 6086 6781 8793
0255 1263 2954 4649 6127 6832 8915
0314 1271 3009 4730 6164 6878 9170
0398 1307 3039 4803 6276 6958 9278
0412 1314 3062 5070 6284 6965 9326
0507 1465 3278 5353 6302 7259 9481
0514 1529 3300 5367 6340 7475 9773
0601 1636 3474 5680 6351 7623
0649 1795 3535 5698 6364 7630
0691 2167 3556 5780 6395 7785
0788 2235 3634 5787 6521 7941
0820 2284 3876 5847 6552 8013

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 173748
2nd Prize Rs.7000/- 14641
3rd Prize Rs.3500/-
19569 19651 27773 34655 43505
49867 83042 85525 91298 93470
4th Prize Rs.200/-
0760 0817 0976 1305 3673 4673 7406
8538 9309 9407
5th Prize Rs.100/-
1157 1427 2251 2462 2791 5225 5724
5873 6707 8845
6th Prize Rs.50/-
0354 1471 3522 4947 6458 7895 9444
0488 1525 3545 4981 6626 7983 9457
0598 1576 3592 5051 6645 8112 9490
0625 1608 3622 5277 6670 8342 9510
0799 1818 3867 5338 6716 8444 9557
0819 1867 3895 5521 6932 8459 9610
0848 2594 3938 5759 6995 8460 9677
0850 2624 3957 5866 7029 8769 9782
0936 2785 4168 5945 7071 8784 9835
1010 2813 4212 5968 7106 9020 9896
1136 2830 4285 5971 7129 9052
1193 3102 4311 6267 7428 9071
1217 3162 4406 6297 7433 9076
1242 3193 4614 6374 7546 9413
1361 3445 4678 6397 7834 9417

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 462939
2nd Prize Rs.7000/- 68520
3rd Prize Rs.3500/-
04366 09945 18091 39066 56643
71352 80417 81924 82228 93732
4th Prize Rs.200/-
0123 1310 1889 4175 5663 7482 8306
8760 9769 9900
5th Prize Rs.100/-
0620 2675 2776 3559 5142 5260 5490
5502 6674 6726
6th Prize Rs.50/-
0010 1513 2649 5052 6336 7414 8769
0074 1515 3029 5091 6436 7435 8881
0241 1527 3203 5126 6492 7676 8925
0283 1607 3449 5270 6567 7860 9130
0304 1742 3774 5310 6623 7935 9143
0314 1869 3954 5439 6846 8034 9152
0566 1987 4012 5641 6865 8068 9670
0708 2013 4131 5675 6889 8120 9785
0737 2020 4143 5742 6895 8123 9893
0802 2067 4269 5814 6917 8496 9928
0872 2085 4375 5869 6954 8541
0928 2243 4661 5876 7016 8635
0966 2351 4692 6044 7022 8697
1119 2412 4965 6155 7146 8706
1174 2509 5013 6275 7275 8754

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 679638
2nd Prize Rs.7000/- 16962
3rd Prize Rs.3500/-
02179 07918 21041 26055 48680
62020 62503 77456 78467 79593
4th Prize Rs.200/-
1548 1633 3730 4351 6202 6211 7587
8036 8166 8333
5th Prize Rs.100/-
0590 0724 0971 1482 1970 3772 4047
4249 4559 8367
6th Prize Rs.50/-
0165 1511 2468 3621 5248 7041 9296
0238 1579 2500 3750 5401 7072 9380
0304 1604 2533 3791 5472 7097 9514
0322 1647 2575 3842 5728 7106 9587
0332 1914 2733 4014 6056 7291 9642
0504 1948 2784 4020 6074 7473 9725
0572 1988 2882 4522 6306 7515 9879
0819 1993 2886 4545 6309 7673 9886
0832 2007 3019 4923 6428 7735 9966
0953 2056 3052 5049 6451 7882 9973
1223 2121 3204 5055 6491 8021
1248 2181 3267 5180 6519 8650
1269 2208 3400 5190 6528 9164
1305 2224 3551 5224 6755 9180
1431 2271 3616 5238 6782 9295

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 135205
2nd Prize Rs.7000/- 47622
3rd Prize Rs.3500/-
00551 03112 10377 21408 37288
45986 49900 56743 72816 87010
4th Prize Rs.200/-
0058 1205 1500 3973 4029 5156 7160
7908 9038 9061
5th Prize Rs.100/-
0527 1469 2302 3145 3206 3614 5932
6476 8220 9333
6th Prize Rs.50/-
0207 1981 3009 4942 5729 7036 9121
0352 2037 3020 5002 5759 7220 9175
0513 2096 3625 5045 5841 7335 9216
0812 2172 3807 5147 6223 7441 9296
0988 2174 3963 5196 6244 7602 9321
1000 2206 4232 5272 6307 7636 9431
1118 2232 4233 5300 6313 7839 9635
1129 2321 4273 5319 6365 8086 9730
1358 2367 4355 5365 6424 8097 9907
1361 2370 4362 5494 6628 8149 9985
1431 2714 4461 5501 6757 8688
1442 2904 4582 5555 6804 8703
1465 2917 4791 5635 6851 8884
1531 2920 4798 5643 6881 9020
1927 2990 4802 5697 7012 9098

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 353201
2nd Prize Rs.7000/- 58304
3rd Prize Rs.3500/-
18042 35522 42322 49417 60703
78498 83735 84666 97411 99345
4th Prize Rs.200/-
0272 0615 1017 2542 3830 4521 8458
8679 8771 9351
5th Prize Rs.100/-
0134 1374 1707 2336 3429 5717 7222
8885 8964 9284
6th Prize Rs.50/-
0100 1754 3545 5214 6508 7762 9296
0150 1917 3885 5255 6666 7766 9312
0154 2144 3921 5315 6758 7894 9615
0156 2632 3945 5585 6882 7959 9620
0331 2748 4025 5671 6954 8174 9638
0452 2749 4127 5674 6969 8197 9641
0460 2753 4164 5684 6987 8431 9753
0490 2856 4173 5701 7044 8435 9836
0702 2943 4294 5949 7122 8441 9856
0931 2950 4346 6061 7235 8526 9935
0964 3027 4360 6099 7273 8575
1020 3097 4398 6130 7313 8761
1081 3118 4559 6393 7367 8844
1212 3176 4677 6418 7569 8916
1235 3350 5178 6457 7606 8985

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 795113
2nd Prize Rs.7000/- 62681
3rd Prize Rs.3500/-
16732 27519 38200 49413 51151
73317 73949 84803 95321 95846
4th Prize Rs.200/-
0268 1067 2216 2377 4546 6492 7982
8052 8882 9956
5th Prize Rs.100/-
1116 3918 5359 6347 6705 6759 6800
8592 8765 9757
6th Prize Rs.50/-
0008 1322 2666 4339 6085 7340 8519
0053 1538 2753 4506 6087 7358 8522
0143 1826 2868 4962 6206 7364 8825
0322 1829 2968 5041 6234 7423 8905
0703 1848 3053 5069 6297 7497 8930
0827 1899 3082 5074 6329 7530 9156
0850 2055 3170 5340 6489 7628 9521
0863 2191 3344 5367 6506 7657 9686
0868 2260 3431 5429 6558 7683 9958
0909 2270 3583 5440 6588 7699 9960
0913 2288 3605 5488 6915 7740
0948 2446 3688 5527 6967 7778
1029 2569 3841 5839 7210 7974
1140 2582 3896 6042 7304 8367
1296 2585 3952 6079 7329 8398

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 126858
2nd Prize Rs.7000/- 59264
3rd Prize Rs.3500/-
15476 26236 48191 48985 59583
61202 61874 72918 83604 94316
4th Prize Rs.200/-
0562 1865 2420 3334 3387 4308 6102
6897 7259 8241
5th Prize Rs.100/-
0077 1034 3116 3775 4235 5095 5292
6341 8348 8456
6th Prize Rs.50/-
0007 0953 2586 5116 6509 7710 8953
0009 1029 2749 5142 6751 7744 9204
0066 1179 2781 5215 6817 7844 9242
0072 1363 2866 5241 6835 7971 9466
0135 1383 2956 5281 6851 8029 9489
0179 1462 3066 5346 6877 8039 9579
0211 1464 3450 5504 7070 8044 9693
0298 1666 3528 5636 7113 8138 9700
0320 1750 3700 5908 7140 8401 9789
0437 2029 3842 5990 7203 8450 9810
0481 2124 4164 6136 7437 8466
0736 2233 4537 6169 7476 8513
0836 2267 4755 6215 7494 8525
0935 2356 4880 6250 7608 8538
0952 2456 5043 6462 7660 8548

# సస్పెన్షన్‌తో సరిపెట్టిన పోస్టల్ శాఖ

≫ ప్రభుత్వం తిరిగి ఆయా విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలా? లేకపోతే ఎలాంటి చర్యలు తీసుకుంటే వారికి న్యాయం జరుగుతుందని విద్యాశాఖ ఉన్నతాధికారులను ప్రశ్నించింది. ఇందుకు పాఠశాల విద్య శాఖ వారు గల్లంతు అయిన జవాబు పత్రాలు రెగ్యులర్ విద్యార్థులవి కాదని.. వన్స్ ఫెయిల్డ్ విద్యార్థులవని.. అందులోనూ కేవలం 9 జవాబుపత్రాలేనని చెప్పారు. విద్యార్థులు 10వ తరగతిలో చేరిన సమయంలో వారికి వార్షిక పరీక్షల కంటే ముందు 20 మార్కులకు ఇంటర్నల్ మార్కులను వేస్తామని.. వాటి ఆధారంగా పాస్ చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. అయితే అందుకు సంబంధించిన నిర్ణయం మాత్రం ప్రభుత్వమే తీసుకోవాల్సి ఉంటుంది.

పాఠశాల విద్య శాఖ అధికారులు ఇచ్చిన వివరాల మేరకు జవాబుపత్రాలు గల్లంతు అయిన విద్యార్థులు.. రెగ్యులర్ విద్యార్థులు కాదు కాబట్టి వారికి మొదట టెన్త్ చదివిన సమయంలో వచ్చిన ఇంటర్నల్ మార్కుల ఆధారంగా పాస్ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. విద్యార్థులకు ఇంటర్నల్‌లో వచ్చిన మార్కులను 100 మార్కులకు యావరేజ్ చేసి వారిని పాస్ చేయాలని భావిస్తున్నారు. అంటే ఒక విద్యార్థికి ఇంటర్నల్‌లో 9 మార్కులు వస్తే వాటిని 100కి యావరేజ్ చేస్తే వచ్చే మార్కులు 45 ఆధారంగా పాస్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అలా కాకుండా విద్యార్థులను తిరిగి పరీక్షలను నిర్వహించాలని ప్రభుత్వం భావించి ఉంటే.. మొత్తం పరీక్షలు ముగిసిన అనంతరం ఈ నెల 13 తరువాత వారికి పరీక్షలను నిర్వహించాల్సి ఉండాల్సింది. కానీ పరీక్షలను నిర్వహించలేదంటే.. వారికి ఏదో రకంగా న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే విద్యార్థులు పొందిన ఇంటర్నల్ మార్కుల ఆధారంగా వారిని పాస్ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఎస్ఎస్‌సీ ఫలితాల సమయంలో వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# కొత్త భవనంలోకి శాఖల తరలింపు

≫ తరుణంలో ప్రస్తుతం బూర్గుల రామకృష్ణారావు భవన్ తదితర వాటిలో ఉన్న ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఫర్నిచర్ తదిర వాటిని అక్కడే ఉంచనున్నారు. అవసర మైన మేరకు కంప్యూటర్లు, ఇతర సామాగ్రితో పాటు, దస్త్రాలను మాత్రమే సచివాలయ కొత్త భవనంలోకి తరలించనున్నారు. సచివాలయ భవనంలో ఫర్నిచర్ ఏర్పాటు చేసే పనులన్నీ పూర్తి చేశారు. అవసరమైన ఇక సచివాలయ కొత్త భవనంలోని 6వ అంతస్తుల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్యాలయానికి సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయి.

ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫర్నిచర్ తదితర ఏర్పాట్లకు సంబంధించిన పనులన్నీ ఇప్పటికే పూర్తయి సీఎం రాక కోసం ముస్తాబు చేసి ఉంచారు. ఈ 6వ అంతస్తులోనే ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు కేబినెట్ సమావేశ మందిరం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం ఉండనుంది. మరోపక్క మంత్రు వారీగా కేటాయింపులు సైతం పూర్తి చేశారు. తెలంగాణ మంత్రి మండలిలోని 16 మందికి నూతన భవనంలోని ఒకటవ అంతస్తు నుండి 5 అంతస్తుల వరకూ కేటాయించారు. మంత్రులకు అనుగుణంగా ఆయా శాఖలకు సంబంధించిన కార్యదర్శులు ఉండే విధంగా కేటాయింపులు కసరత్తును కూడా పూర్తి చేశారు. కొందరు మంత్రులకు ఒకటి కన్నా ఎక్కువ శాఖలు ఉండటంతో సదరు మంత్రికి సంబంధించిన కార్యర్శులు అందరకూ ఒకే చోట ఉండేలా కేటాయింపులు జరిపారు. ఈ మేరకు మంత్రుల ఛాంబర్లలో ఫర్నిచరు తదితర వాటిని ఏర్పాట్లు చేశారు. మంత్రుల ఛాంబర్లకు సంబంధించి ఈ నెల 24 లేదా 25వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనున్నట్లు సాధారణ పరిపాలన శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

అలాగే అధికంగా విభాగాలు ఉండే ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన, రెవెన్యూ, పంచాయితీరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖలకు ఎక్కువ విస్తీర్ణం అవసరమున్న దృష్ట్యా అందుకు అనుగుణంగా వాటికి చాంబర్లను కేటాయించారు. సాధారణ పరిపాలన శాఖకు మొదటి అంతస్తు, ఆర్థిక శాఖకు రెండో అంతస్తును కేటాయించినట్లు సమాచారం.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయ భవనంలో 6వ అంతస్తులో సర్వ హంగులతో ముఖ్యమంత్రి కార్యాలయం రూపుదిద్దుకుంది. అత్యాధునిక వసతులతో ముస్తాబవుతోంది. కారిడార్‌ను ప్రత్యేకమైన మార్బుల్స్‌తో తీర్దిదిద్దారు.

ముఖ్యమంత్రి ఛాంబర్ దర్వాజా తలుపులు తెలంగాణ సంస్కృతి సంపద ప్రతిబింబించేలా ఏర్పాటు చేశారు. సిఎం ఛాంబర్ ఎంట్రెన్స్ తలుపులపై సింహం ప్రతిమతో బాహుబలి డిజైన్‌ను ఏర్పాటు చేశారు. వివిధ అంశాలపై అన్ని శాఖల ఉన్నాధికారులు సమీక్ష నిర్వహించేందుకు సిఎం కాన్ఫరెన్స్ హాలు అత్యాధునిక వసతులతో నిర్మించారు. సచివాలయంలో అత్యాధునిక వసతులతో టాయిలెట్లు ఏర్పాటు చేశారు. డైనింగ్ హాలును అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దారు. సరికొత్త డిజైన్ ఫర్నిచర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది. వీఐపీ లాంజ్ స్వర్ణకాంతులతో ధగధగలాడుతోంది. సువిశాల మందిరంలో క్యాబినెట్ మీటింగ్ హాల్ ముస్తాబవుతోంది. వివిధ శాఖల ఉద్యోగులు విధులు నిర్వర్తించేందుకు ప్రత్యేకంగా డెస్కులు ఏర్పాటు చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా అందరికీ అనుకూలంగా,అత్యాధునిక వసతులను ఇకనకడి కల్పించారు. ఎవరి డెస్క్ వారికి కేటాయించారు. నూతన సచివాలయంలో ముందు భాగంలో పార్లమెంట్ తరహాలో రెడ్‌శాండ్ స్టోన్‌తో ఫౌంటేయిన్ ఏర్పాటు చేశారు. సచివాలయం ముందు భాగంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేశారు. సిఎంతో పాటు ఇతర విఐపీ నేరుగా సచివాలయానికి చేరుకునేలా హెలిపాడ్ ఏర్పాటు చేశారు. ఎవరికి అసౌకర్యం కలగకుండా పక్కాగా నిర్మించారు. స్వాగత తోరణం కూడా చాలా అందంగా ఉంది. నూతన సచివాలయాన్ని ఇండో పర్షియన్ శైలిలో ఇంజనీర్లు తీర్చిదిద్దారు. ప్రధాన భవనాలపై ఏర్పాటు చేసిన భారీ డోముల చూపరులకు కనువిందు చేస్తున్నాయి.



న్యూఢిల్లీలో ఆదివారం డబ్ల్యుఎఫ్ఐ ప్రెసిడెంట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లు భజ్రంగ్ పునియా, వినేష్ ఫొగట్, సాక్షి మాలిక్ తదితరులు

# రేపటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

≫ పాఠశాలలు 26,810 ఉండగా.. ప్రైవేటు పాఠశాలలు 11వేల వరకు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా.. ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 26 లక్షల మంది వరకు చదువుతున్నారు. రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 20తో పరీక్షలు ముగిశాయి. అనంతరం పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనాన్ని పూర్తి చేసి విద్యార్థుల ఫలితాలను రెడీ చేసి ఉంచారు. విద్యార్థులకు చివరి పనిదినం అయిన సోమవారం(ఏప్రిల్ 24)న విద్యార్థుల ఫలితాలను పాఠశాలలో ప్రకటించనున్నారు. విద్యార్థుల ఫలితాలను ప్రకటించిన అనంతరం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించనున్నారు. తిరిగి జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి.

# తాజాగా 29 మంది మృత్యువాత

≫ 67,806కి పెరిగాయి. అంటే 0.15శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. జాతీయ స్థాయిలో రికవరీ రేటు 98.66శాతంగా ఉంది. అలాగే మరణాలరేటు కూడా 1.18శాతంగా ఉంది. ఇప్పటివరకూ దేశంలో రికవరీలు 4,42,92,854 మంది కోలుకున్నట్లు బులిటెన్‌లో వెల్లడించింది. 220.66 కోట్లమందికి కరోనా టీకాలు వేసినట్లు కూడా లెక్కలు చెప్పింది. ఇక దేశరాజధాని న్యూఢిల్లీలో కొత్తకేసులు 1515 నమోదయ్యాయి. ఆరుగురుచనిపోయారు. మొత్తం ఇప్పటివరక దేశరాజధానిలో 26,595 మందిచనిపోయినట్లు తేలింది. దేశవ్యాప్తంగా పదిరాష్ట్రాల్లో ఈకోవిడ్‌కేసులు పెరుగుతున్నట్లు కేంద్రం గుర్తించింది. కరోనా ప్రమాణాలు మరింత కఠినంగా అమలుచేయాలని ఆరాష్ట్రాలను ఆదేశించింది.

# 'వారిస్ పంజాబ్ దే' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ అరెస్టు

≫ పోలీసులు అక్కడకు చేరురొని అరెస్ట్ చేసి తీసుకెళ్లారని జస్బీర్‌సింగ్ తెలిపారు. అమృత్‌పాల్ అరెస్ట్‌తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంజాబ్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం, అకాల్‌తక్త్‌తోపాటు, అమృత్‌పాల్ స్వగ్రామం జల్లుపూర్‌ఖేడాలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని ఎప్పటికపుడు పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్ఎస్‌పిలను పంజాబ్ ప్రభుత్వం ఆదేశించింది. అమృత్‌పాల్‌పై జారీ చేసిన నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ వారెంట్‌ను ఆదివారం ఉదయం అమలు చేశామని పంజాబ్ ఐజిపి సుఖ్‌చైన్‌సింగ్‌గిల్ తెలిపారు. ఉదయం 6..45 సమయంలో రోడె గ్రామంలోని గురుద్వారాలో అరెస్ట్ చేశామని తెలిపారు. అతని అరెస్ట్ కోసం పంజాబ్ పోలీసులతో ఇంటెలిజెన్స్ విభాగం సంయుక్త ఆపరేషన్ చేపట్టిందన్నారు. పంజాబ్ పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగానే అరెస్ట్ జరిగిందన్నారు. రోడెలోని గురుద్వారా పవిత్రతకు భంగం కలిగించకూడదని తాము లోపలకు వెళ్లలేదని ఆయన పేర్కొన్నారు. అయితే, అతడు లొంగిపోయాడన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. పోలీసుశాఖలోని వివిధ విభాగాలు అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించాయన్నారు. అమృత్‌పాల్ అరెస్ట్ కోసం చేపట్టిన ఆపరేషన్‌ను పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ శనివారం రాత్రి నుంచి పర్యవేక్షించినట్లు సమాచారం. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో పోలీసులు అమృత్‌పాల్ తలదాచుకున్న గురుద్వారాను చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఆ సమాచారాన్ని వెంటనే సిఎంకు తెలియజేశారని జాతీయ మీడియాలో కథనం.

## వారం - వర్జ్యం

24-4-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
చవితి ఉ.08-34; మృగశిర రా.02-13
వర్జ్యం ఉ.06-42 ల 08-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ప్రతికూలతలు ఉంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృషభం:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మిథునం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**కన్య:** శారీరక, మానసిక శ్రమకు లోనవుతారు. ఉద్యోగులకు పదోన్నతి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఖర్చులు అధికంగా ఉంటాయి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం బాగుంటుంది. స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సుపారీపై సిబిఐ ఆరా

≫ సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. ఇదే విషయమై ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు ప్రశ్నించి సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. అప్పట్లో ఆయన హత్యకు ఆర్థిక లావాదేవీలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాల గురించి మాట్లాడని మీరు ఇప్పుడు వీటి గురించి పదే పదే మాట్లాడం వెనుక గల కారణాలు ఏమిటీ...? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డిని, సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. మీరు చెబితేనే వివేకానంద రెడ్డిని హత్య చేసినట్లు దస్తగిరి చెబుతున్నాడు...? ఇది నిజం కాదా...? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. వివేకానంద రెడ్డి హత్య తరువాత అరెస్టయిన వారంతా ఆ తరువాత మీతో పలుమార్లు ఎందుకు భేటీ అయ్యారు...? ఇందుకు గల కారణాలు ఏమిటీ...? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమా చారం. కాగా ఆదివారం నాడు సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని విచారించలేదు. శనివారం కూడా ఆయనను విచారించని సంగతి తెలిసిందే. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల కస్టడీ సోమవారంతో ముగియనుండడంతో చివరి రోజున అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించే వీలుందని తెలుస్తోంది. ముగ్గురిని కలిపి మరోదఫా విచారించే వీలుందని సమాచారం. సోమవారం నాడు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కో ర్టు విచారణ చేయనుండడం, మంగళవారం నాడు హైకోర్టు కూడా తీర్పు వెల్లడించనుండడం విదితమే.

# అలాంటివారు కనిపిస్తే కాల్చేయాలి

### అతీక్ అహ్మద్‌ను పొగిడిన వారినుద్దేశిస్తూ కేంద్రమంత్రి అశ్వినీ చౌబె ఆగ్రహం

**పాట్నా, ఏప్రిల్ 23:** ఇటీవల హత్యకు గురైన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్‌ను పొగుడుతున్న వాళ్లపై కేంద్రమంత్రి అశ్వినీచౌబె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వాళ్లను కనిపించిన వెంటనే కాల్చి వేయాలన్నారు. బీహార్‌లో కూడా యోగీమోడల్ ప్రభుత్వం రావాలన్నారు. పాట్నాలో శుక్రవారం ప్రార్థనల అనంతరం కొందరు అతీక్ అహ్మద్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ప్రధాని మోడీ, యుపి సిఎంయోగి ఆదిత్యనాథ్‌లకు వ్యతిరేకంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అశ్వినీచౌబె ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్న యోగి మార్క్ ప్రభుత్వం బీహార్‌లోనూ రావాలని అశ్వినీచౌబె అన్నారు. బీహార్‌లో ప్రస్తుతం మామా..అల్లుళ్ల ప్రభుత్వం నడుస్తోందంటూ సిఎం నితీశ్, డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్‌లను ఉద్దేశించి అన్నారు. నితీశ్‌కుమార్ బిజెపి నేతలను టార్గెట్ చేస్తున్నారని, 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వాళ్లకు తగిన గుణపాఠం చెప్పి, యోగి మోడల్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని ఆయన అన్నారు.

# వలస బిజెపి, అసలు బిజెపి మధ్య నడుస్తోన్న యుద్ధం

## యాదగిరిగుట్టలో తడిబట్టలతో ప్రమాణం చేసినప్పుడు ఆత్మసాక్షి లేదా?

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడిన తీరు చాలా అభ్యంతరకరంగా ఉందని, అమ్మ మీద ఒట్టు, అయ్యమీద ఒట్లు, దేవుడి మీద ఒట్టు అంటూ మాట్లాడారని, హిందూ సంప్రదాయాలను, తల్లి, తండ్రులను చాలా కించపరిచినట్లు ఉందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బాగ్యలక్ష్మి దేవాలయాన్ని రాజకీయ వేదికగా చేసి ఆ గుడి చుట్టూ రాజకీయాలు నడిపింది బిజెపి కాదా అంటూ ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో మీ బండి సంజయ్ తడిబట్టలతో ప్రమాణం చేసినప్పుడు ఆయనకు ఆత్మ సాక్షి లేదా అన్నారు. ఈటల రాజేందర్ మీద మాట్లాడితే కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన నాయకులు మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. అక్కడ వలస బిజెపి, అసలు బిజెపికి మధ్య వార్ నడుస్తుందన్నారు. ఈటల రాజేందర్ ఆధారాలు లేకుండా ఎలా మాట్లాడుతారన్నారు. బిజెపి వాళ్లు చేసే ప్రతి ప్రకటన అబద్దాలతో కూడుకున్నదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు గత పది సంవత్సరాలుగా నడుస్తున్నవన్నారు. మా పార్టీ మీద, మా నాయకుల మీద వాళ్లు చేసే ఆరోపణలు ఆధారాలు ఉండవని, కేవలం రాజకీయాల కోసం అబద్దాల మాటలతో పూట గడుపుతారన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకుల పనితీరుపై వారి చీకటి రాజకీయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# బిసిలకు పెద్దపీట వేసింది కాంగ్రెస్ పార్టీయే

## ఈటల రాజేందర్ బిసిల ముసుగులోని రెడ్డి

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** బిసిలకు పెద్దపీట వేసింది కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బిసిల ముసుగులో ఉన్న రెడ్డి అన్నారు. ఎనిమిది సంవత్సరాలు కెసిఆర్ పక్కనే ఉన్న నీకు కెసిఆర్ అవినీతి కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుపై ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోం అన్నారు. కెసిఆర్ దగ్గర నుంచి బయటకు వచ్చిన తరువాత సంగతి చూస్తా అన్న నీవు ఇప్పటి వరకు ఏం చేస్తావని అన్నారు. కెసిఆర్ రహస్యాలు తెలిసినా వ్యక్తిగా నువ్వు ఇప్పటి వరకు ఒక్కటి ఒక్కటి కూడా బయట పెట్టలేదన్నారు. డికె అరుణకు రాజకీయ బిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కౌశిక్‌రెడ్డి నిక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ పైసలతోనే తొడిగాడని, టిఆర్ఎస్‌కు పోయి ఎమ్మెల్సీ అయిన నువ్వు మాట్లాడుతున్నావంటే సిగ్గు ఉండాలన్నారు. బిజెపి పార్టీ కెసిఆర్‌ను కాపాడుతున్నది ఈటల రాజేందర్, ఈటల రాజేందర్ బహిరంగంగా రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఎక్కడ దొరికితే అక్కడ యూత్ కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో రక్షణ కోసం వాచ్‌మన్‌లను నియమించాలి

## వేసవిలో విలువైన వస్తువులు, రికార్డులకు రక్షణ కల్పించాలి

### ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌కు జిహెచ్ఎం అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం వాచ్‌మెన్‌లను నియమించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే విలువైన వస్తువులు, రికార్డులకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అసోసియేషన్ నేతలు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారం ఆదివారం వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడీ కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, అభివృద్ధి చేయడం చేశారని గుర్తు చేశారు. విలువైన ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, టీవీలు, ట్యాబ్‌లు, ఫ్యాన్లు, కంప్యూటర్లు, కేయాన్లు, ప్రొజెక్టర్లు మొదలైన విలువైన వస్తువులను సమకూర్చడం జరిగిందన్నారు. వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంబంధించిన విలువైన రికార్డులు భద్రపరిచబడి ఉంటాయన్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలలకు వాచ్‌మెన్‌లను నియమించలేదని.. కాబట్టి వేసవి సెలవుల్లో పాఠశాలల్లో విలువైన వస్తువులు మరియు రికార్డ్స్ రక్షణకై వాచ్‌మెన్‌ల ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు



బసవేశ్వరుని విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

- జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం బసవ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుని విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, తెలంగాణ బీసీ కమీషన్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ బసవ సందేశాలు ఎంతో గొప్పవని, ప్రధాని మోడీ కూడా లోక్‌సభలో ఎన్నిసార్లు బసవ సందేశాలను ప్రస్తావించారని గుర్తు చేశారు. ఓబీసీలో లింగాయత్ సామాజిక వర్గాన్ని చేర్చేందుకు బీజేపీ ఆలోచిస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటువేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లేనని, కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేధాలు, కాంగ్రెస్ నేతల వైఖరి వల్లనే రేవంత్‌రెడ్డి కంటతడి పెట్టుకున్నారని అన్నారు. పాతబస్తీని కొత్త బస్తీ చేయటమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. బెంగాల్‌లో గూండాలు ఎన్‌కౌంటర్‌లో చనిపోతే ఎంఐఎం నేతలు సంతాపసభలు పెట్టటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం లక్ష్మణ్, ఈటల రాజేందర్, కృష్ణమోహన్ తదితరులు బసవ సందేశాల విశిష్టతను వివరించారు.

# మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రౌండ్‌ట్రిప్‌లను నియంత్రించాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోటారు కార్మికులకు కూడా భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కూనంనేని సీఎం కేసీఆర్‌కు ఆదివారం ఒక లేఖ రాశారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాల్లో ట్యాక్సీలు నడుపుకుంటూ డ్రైవర్లు జీవనం కొనసాగి స్తున్నారని.. వారి సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని కోరారు. మన రాష్ట్రానికి పక్కనున్న కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రౌండ్ ట్రిప్‌ల పేరుతో హైదరాబాద్‌కు వచ్చి ట్యాక్సీలను నడుపుతున్నారని.. దీంతో స్థానికంగా ఉండే ట్యాక్సీ వాహనాలకు తీవ్రనష్టం జరుగుతుందని లేఖలో పేర్కొన్నారు.

ఓలా, ఉబర్ వంటి కార్పొరేట్ కంపెనీలు ఎలాంటి పర్మిషన్ లేకుండానే బైక్ ట్యాక్సీలు నడుపుతున్నాయన్నారు. ఆటో, ట్యాక్సీలు, ట్రక్కులు, లారీల రిపేరు షాపుల్లో పనిచేసే కార్మికులు ఇతర అన్ని రకాల మోటారు కార్మికులందరికీ ప్రభుత్వమే పీఎఫ్‌ను ఏర్పాటు చేసి.. వారికి ప్రభుత్వ ఉద్యోగులు లాగా 55 సంవత్సరాలు నిండిన తర్వాత పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ట్యాక్సీ డ్రైవర్లకు తొలగించిన రేషన్ కార్డులను తిరిగి మంజూరు చేయాలన్నారు. కరోనా కారణంగా ఈఎంఐలు కట్టలేనందున వారికి 6 నెలలు మారిటోరియం పునరుద్దరించాలన్నారు. ప్రతి డ్రైవర్‌కి తక్షణ సహాయం రూ. 10వేలు ఇవ్వాలని.. కరోనాతో చనిపోయిన కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. కాబట్టి ట్యాక్సీ డ్రైవర్లకు పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించి ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న ట్యాక్సీ వాహనాలను నియంత్రించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు ఆదివారం రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

# కులగణన కోసం ప్రతిపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జనగణనలో కులగణన కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్షాలు వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఏకమై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బిసి సంక్షే సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలో బిసి సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణల ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులాల వారీగా లెక్కలు తీయాలని 16 రాజకీయ పార్టీల నాయకులను కలిసి చర్చలు జరిపాక అన్ని పార్టీలు కులగణన చేపట్టాలని ప్రకటించడం శుభపరిణామం అన్నారు. ఇప్పటికే బిహార్, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఎపి, అసోం ప్రభుత్వాలు కూడా కులాలవారీగా లెక్కలు తీయాలని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకున్నాయన్నారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిసి బిల్లు పెట్టాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటైజేషన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షాలన్నీ ఏకమై సమావేశాన్ని బహిష్కరించాలన్నారు. బిజెపి ప్రభుత్వం దిగివచ్చి జనగణనలో కులగణన చేపట్టకపోతే దేశ వ్యాప్తంగా పర్యటించి అన్ని రాష్ట్రాల్లో బిసిలను ఏకంచేసి బిజెపిని గద్దెదించుతామన్నారు. ఈ సందర్భంగా కురమ సంఘం నాయకులు కురమ-కురుబలను ఎస్టీల్లో చేర్చాలని అందుకు పార్లమెంట్‌లో చర్చ చేయాలని కోరగా వచ్చే పార్లమెంట్ ఎన్ని కల్లో కురుమలను ఎస్టీల్లో చేర్చే అంశంపై చర్చిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కోటా సూర్యప్రకాశ్, బాబు, జోషి, భూపేష్‌సాగర్, కే రాము, అనిల్, మారేష్, రాజేందర్, అంజి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, జబ్బల శ్రీనివాస్ తదితరులు

# కస్టమర్లకు ఎస్‌బిఐ కొత్త సర్వీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** తమ ఖాతాదారులకు ఎస్‌బిఐ కొత్త సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఐరిష్ స్కాన్ సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని ఎస్‌బిఐ నిర్ణయించింది. దీని వల్ల ప్రధానంగా సీనియర్ సిటిజన్స్‌కు ఎక్కువగా బెనిఫిట్ ఉంటుంది. పెన్షన్ పొందడానికి ఇబ్బంది పడాల్సిన పని ఉండదు. సీనియర్ సిటిజన్స్‌కు కొంత మందికి ఫింగర్ ప్రింట్ (వేలి ముద్రలు) సరిగా పడవు. ?ఇలాంటి వారికి పెన్షన్ పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎస్‌బిఐ ఐరిష్ స్కానర్ సర్వీసులు అందుబాటులోకి తీసుకురానుంది. అయితే ఈ సేవలను కరస్పాండెంట్స్ లేదా సర్వీస్ కస్టమర పాయింట్ల వద్ద ఐరిష్ స్కానర్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనుంది. ఇందువల్ల సీనియర్ సిటిజన్‌లు ఎటువంటి సేవలనైనా ఇంట్లో నుండే చేసుకోవచ్చని ఎస్‌బిఐ తెలిపింది.



# ప్యారడైజ్ వద్ద కారు, ఆర్టీసి బస్సు ఢీ

## ఏడుగురికి గాయాలు.. నలుగురి పరిస్థితి విషమం

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. చెన్నయ్‌కి చెందిన జితేందర్ జైన్ (34), అక్షయ తృతీయ ఉత్సవాల్లో పాల్గొనేందుకు కుటుంబ సభ్యులతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ చేరుకున్నారు. అక్కడి నుండి వారి బంధువు అయిన అమిత్ జైన్‌తో కారులో వస్తున్నారు. ప్యాట్నీ సర్కిల్ ఎస్‌డి రోడ్డు నుండి ప్యారడైజ్ చౌరస్తాకు చేరుకున్నారు. తాము వెళ్లే గ్రీన్ సిగ్నల్ దాటుతుండగా నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీ బస్సు (టిఎస్ 16జడ్ 0224) డ్రైవర్ ప్రేమ్‌సింగ్ ఎంజి రోడ్డు నుండి రెడ్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా అతివేగంగా దూసుకొచ్చిన ఆర్టీసి బస్సు వారు ప్రయాణిస్తున్న సాంట్రో కారు (ఎపి 09 పిఆర్ 6281)ను బలంగా ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న జితేందర్ జైన్ (34), పద్మా జైన్ (33), అమిత్ (24), ఆపేక్షా (26), సంజాయ్ జైన్ (33), ఇమాన్షు జైన్ (07), వైరా జైన్ (03) గాయాలపాలు కాగా ఇమాన్షు జైన్, వైరా జైన్ ఇద్దరు పిల్లలతోపాటు సంజయ్, జితేందర్‌ల పరిస్థితి సీరియస్‌గా ఉంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత బంధువుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రిఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా ఇటీవల కేంద్రం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్‌ను సవరించిన కారణంగా అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది. ఈనేపథ్యంలో అటవీ, విద్యుత్ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సబ్ స్టేషన్ ఫీడర్ ఛానల్ పరిధిలో ఉన్న గ్రామాలను ఓ యూనిట్‌గా రూపొందించి అందుకు అనుగుణంగా తాజా ప్రతిపాదనలను రూపొందిస్తున్నారు.

# పరిశోధక విద్యార్థిపై ఒయు విసి దాడిని ఖండిస్తున్నాం

## వామపక్ష విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో పెంచిన పీహెచ్‌డీ ఫీజులను ఉపసంహారించుకోకుండా .. దీనిపై పోరాటం చేస్తున్న పరిశోధక విద్యార్థిపై ఓయూ వీసీ రవీందర్ చేసిన వ్యక్తిగత దాడిని ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఒక అంశంపై పోరాటం చేస్తున్న విద్యార్థులకు ఆ అంశంపై సమాధానం ఇవ్వకుండా పరిశోధక విద్యార్థి సత్య నెల్లిపై వీసీ వ్యక్తిగత దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌యూ(విజృంభణ), పీడీఎస్ యూ ప్రకటించాయి. వర్సిటీ క్యాంపస్ ప్రజాస్వామిక భావాలు విల సిల్లవలసిన ఒక మేథోక్షేత్రమన్నారు. ఇక్కడ చర్చలు కూడా మేధో స్థాయిలోనే జరగాలని.. కానీ ఇలా దిగజారుడు మాటలు మాట్లాడటం వీసీ స్థాయికే కాకుండా యూనివర్సిటీ స్థాయిని కూడా తగ్గించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రజాస్వామ్య వాతావరణాన్ని కాపాడి సత్యనెల్లిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మరణిస్తూ మరో ఐదుగురికి ప్రాణదానం

## 10వ తరగతి విద్యార్థి బ్రెయిన్ డెడ్

### చివరి పరీక్ష రోజే బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్స్



అవయవదానం చేసిన కిరణ్ చంద్ భౌతికకాయానికి నివాళలర్పిస్తున్న దృశ్యం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** చదువుతున్నది పదో తరగతి. ఫైనల్ ఎగ్జామ్స్ కావడంతో పరీక్షకు సిద్ధమవుతున్నాడు. ఇంతలోనే తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత శ్రీకాకుళంలో జెమ్స్ మెడికల్ కాలేజ్‌లోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్న తరుణంలో బ్రెయిన్ డెడ్‌తో మరణించి ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచాడు.

అయినా కానీ ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో ఉన్నా వారు తీసుకున్న నిర్ణయం ఇతరుల కుటుంబాల్లో వెలుగులు నింపింది. అంతే కాకుండా అవయవ దానంతో సమాజానికి మార్గదర్శకంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా సోంపేట గీతామందిర్ కాలనీకి చెందిన మల్లారెడ్డి మోహనరావు, గిరిజ కళ్యాణిల కుమారుడు కిరణ్‌చంద్ (15) స్థానికంగా ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 15వ తేదీన చివరి పరీక్ష కావడంతో చదువుతున్న సమయంలో తీవ్రమైన తలనొప్పి వచ్చింది. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చూపించగా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి ఏ మాత్రం మెరుగు కాకపోవడంతో తిరిగి శ్రీకాకుళంలోని జెమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అతనిని రక్షించడానికి వైద్యులు ఐదు రోజుల పాటు ఎంతో శ్రమించారు. కానీ దురదృష్ట వశాత్తు ఆదివారం ఉదయం బ్రెయిన్ డెడ్ అయ్యారు. ఆ తర్వాత అవయవ దానంపై ఆర్గాన్ డోనేషన్ సమన్వయకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులకు బంధువులకు అవగాహన కల్పించారు. అనంతరం మృతుడి తల్లిదండ్రుల అంగీకారంతో గుండె, కళ్లు, కిడ్నీలు, లివర్ దానం చేశారు. చనిపోతూ మరో ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీ జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానెల్ ద్వారా అవసరం ఉన్న చోటుకి అవయవాలను తరలించారని జీవన్‌దాన్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోనే ఇది మొట్టమొదటి అవయవదానం. ప్రతి ఒక్కరూ కూడా అవయదానం పట్ల అవగాహన పెంచుకో వాలని ఏపీ జీవన్ దాన్ ప్రకటనలో తెలిపింది.

# వరి కోతలు షురూ.. కూలీలు, యంత్రాలకు కొరత

- భారీగా పెంచేసిన వరి కోత మిషన్ల అద్దె
- కోసిన వెంటనే కల్లాల్లోనే ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి వరి కోతలు జోరందుకున్నాయి. ముందుగా నాట్లు వేసిన వారికి పంట చేతికి రావడంతో పాటు, రాష్ట్రంలో అకాల వర్షాల భయంతో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కూలీల కొరత పెద్ద ఎత్తున ఏర్పడటంతో రైతులు వరి కోత యంత్రాలనే నమ్ముకుని వాటిపై ఆధారపడ్డారు. ప్రధానంగా వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులు తరచూ పడుతుండటంతో లక్షలాది ఎకరాల్లో వరి చేలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మబ్బులు పడితే చాలు రైతుల గుండెల్లో గుబులు పుడుతోంది.



ఈ నేపథ్యంలో వరి కోతలపైన రైతులు దృష్టిసారించారు. ఫలితంగా వరి కోత మిషన్లకు డిమాండ్ పెరిగి సకాలంలో దొరకడం లేదు. దీంతో మిషన్ల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇదే అవకాశంగా చేసుకుని వరి కోత మిషన్ల నిర్వాహకులు వాటి అద్దె రేటును పెంచేస్తున్నారు. సాధారణ రోజుల్లో వసూలు చేసే రేట్ల కంటే అదనంగా 600 నుండి 900 రూపాయల వరకూ రైతుల వద్ద వసూలు చేస్తున్నారు. గత ఏడాది వరి కోసినందుకు గాను గంటకు 1,600 రూపాయల నుండి 1,800 రూపాయల వరకూ అద్దె వసూలు చేశారు. ఈ ఏడాది గంటకు 2,500 రూపాయల నుండి 3,000 రూపాయల వరకూ వీలును బట్టి వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. మరోపక్క రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించకపోవడంతో కోసిన ధాన్యాన్ని రైతులు నేరుగా మిల్లర్లకే విక్రయిస్తున్నారు. కాగా సన్న రకాలు చేతికి వస్తుండటంతో రాష్ట్రంతో పాటు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు పంట చేల వద్దే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడమే కాకుండా, రైతులు కోసిన ధాన్యాన్ని ఆరబోసి నిల్వ ఉంచే పరిస్థితులు లేకపోవడంతో వ్యాపారులు చెప్పిన ధరలకే విక్రయించి నష్టపోతున్నారు. తరుగు మూడు కిలోలు తీస్తున్నా పచ్చి ధాన్యం కావడం, మరోపక్క చేతిలో డబ్బులు పడిపోవడంతో కోసిన వరి గింజలు కోసినట్లే అమ్మేస్తున్నారు. కోసిన రోజునే పంట చేలు వద్ద కాంట పెట్టి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. బయటి మార్కెట్‌లో సన్న రకాలకు డిమాండ్ ఉండటంతో కర్నాటకలోని బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, గుంటూరు, నెల్లూరు తదితర జిల్లాల నుండి వచ్చిన వ్యాపారులు ధాన్యాన్ని కోసిన వెంటనే కొనుగోలు చేసి, సంబంధిత సొమ్మును వెంటనే రైతులకు చెల్లిస్తున్నారు. కేంద్రం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు 2,060 రూపాయలు, సాధారణ రకానికి 2,040 రూపాయలుగా ధరను నిర్ణయించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో సన్న రకాలను కామన్ వెరైటీ కింద పరిగణలోకి తీసుకోవడంతో రైతులకు ముందుగానే చేతికి వస్తుండడంతో బయటి వ్యాపారులకే ఎక్కువ అమ్మకాలు చేస్తున్నారు. గత సీజనులో మద్దతు ధరకు మించి బిపిటి, జైశ్రీరామ్, హెచ్ఎంటి రకాలను క్వింటాలుకు 2,300 రూపాయల నుండి 2,500 రూపాయల వరకూ చెల్లించి కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యాపారులు కొనుగోలు చేశారు. ఇప్పుడు కూడా ఇదేవిధంగా ఆయా రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారులు రైతుల పొలాల్లోనే ధాన్యాన్ని క్వింటాలుకు 1,780 రూపాయల నుండి 1.890 రూపాయల మధ్య కొనుగోలు చేస్తున్నారు. రైతులు వరి కోత యంత్రాలతో కోయగానే, అదే రోజు ధాన్యాన్ని చేను వద్దనే బస్తాల్లో నింపి తూకం వేస్తున్నారు. కొనుగోలు పూర్తి చేసి వ్యాపారులు ధాన్యాన్ని తమ ప్రాంతాలకు లారీల ద్వారా తరలిస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అయితే అవి ఆలస్యంగ ప్రారంభించడం, తేమ శాతం 17 లోపు ఉంటేనే మద్దతు ధరలకు కొనుగోలు చేయడం, అంతకు మించి ఉంటే రెండు మూడు రోజులు ఆరబోసిన తర్వాత కాని తీసుకోవడం జరగదు. అదే ప్రైవేటు వ్యాపారాలు కోసిన రోజునే తేమ శాతం 30 నుండి 35 శాతం మధ్య ఉన్నా కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం 70 కిలోల బస్తా ద్వారా తూకం వేస్తూ బస్తాకు 3 కిలోలల చొప్పున తరుగు తీస్తున్నారు. పచ్చి ధాన్యం కావడం, కొనుగోలు చేసిన ఆవెనువెంటనే చేతిలో డబ్బు వేయడం వంటి వాటితో ప్రైవేటు వ్యాపారులకే రైతులు విక్రయిస్తున్నారు.

వార్త

మనుషుల్ని, పక్షుల్ని, జంతువుల్ని బాగా ప్రేమించే వాడే బాగా ప్రార్థన చేయగలుగుతాడు.

-కోలరిడ్జ్

# సుప్రీం అధికారాల కుదింపుపై రాజముద్ర


ఏ దేశంలో అయిన చట్టాన్ని సైతం అవసరమైతే నిలిపివేసే అధికారాలు ఒక్క న్యాయవ్యవస్థకే ఉన్నాయి. భారత్‌తో సహా ఇతర ప్రపంచ దేశాలన్నింటిలోనూ ఇదేవ్యవస్థ కొనసాగుతోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ కొనసాగిన కాలంలో కూడా ఫెడరల్ న్యాయవ్యవస్థ ట్రంప్ చేసిన అనేక బిల్లులు, చట్టాలను నిలిపివేసింది. అలాగే భారత్ అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా ఇలా నిలిపివేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. సుప్రీం పరిధి, అధికారాలను కుదించాలన్న యోచన ఈ నాటిదేకాదు పార్లమెంటరీ వ్యవస్థలో జోక్యం తగ్గించేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఈ వ్యవస్థకున్న అధికారాలను పరిమితం చేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇజ్రాయిల్‌లోని బెంజమిన్ నెతన్యాహు ఆధ్వర్యంలోని ప్రభుత్వం కూడా సుప్రీం న్యాయవ్యవస్థ పరిధి అధికారాలను కుదించేందుకు శతవిధాలుగా కసరత్తులు చేసింది. నెతన్యాహుపై ఉన్న అవినీతి ఆరోపణలు,ఇతరత్రా ఉన్న అభియోగాలను విచారించేందుకు సుప్రీంసర్వోన్నత న్యాయస్థానం ఉపక్రమించడంవల్ల కూడా నెతన్యాహూ ప్రయత్నాలకు ఆజ్యంపోసింది.ఇపుడు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో కూడా సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి ఉన్న అధికారాలను కుదిస్తూ నేషనల్ అసెంబ్లీ,సెనేట్‌లు రెండూ ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటికి రెండు పర్యాయాలు వెనక్కి తిరిగి వచ్చింది. అధ్యక్షుడు ఆరిఫ్ ఆల్వికి సుప్రీం అధికారాలను కుదించడం సుతరాము ఇష్టం లేకపోవడంవల్లనే ఈ బిల్లు వెనక్కివచ్చింది. అయితే రాజ్యాంగంలోని 75వ అధికరణం (2) ఉపసెక్షన్ ప్రకారంసుప్రీంకోర్టు ప్రాక్టీస్ అండ్‌ప్రొసీజర్‌చట్టం2023ను చట్టరూపంలోకి తీసుకువచ్చేందుకు గజిట్ నోటిఫికేషన్‌ను కూడా పాక్ ప్రభుత్వం జారీచేసింది. ఈ వివాదాస్పద చట్టంతో అత్యంత సీనియర్ న్యాయమూర్తులు సర్వోన్నత న్యాయవ్యవస్థలో ఉన్నవారు పార్లమెంటరీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి పరిమితులు విధిస్తుంది. గతంలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రజాప్రయోజన నిర్ణయాల్లో సుమోటోగా కూడా స్వీకరించి విచారణ జరిపి తీర్పులు వెలువరించేవారు. ఇపుడు ఆప్రకారం చేయకుండా నిర్దిష్టమైన పరిమితులు విధించింది.ఇకపై న్యాయమూర్తులు ఈతరహా కేసులు విచారించాలంటే ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన చీఫ్‌జస్టిస్ ధర్మాసనం ఈ వ్యవహారాలను విచారించాల్సి ఉంటుంది. ప్రతికేసులో కూడా ఇదేవిధానంలో వ్యవహరించాల్సి ఉంటుందని, సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చే ఏఒక్క అప్పీలు కేసు అయినా సరే ఇదే విధానంలో విచారించాల్సి ఉంటుంది. ఇకపై సుమోటో వ్యవస్థకుపాక్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం మంగళం పాడుతున్నట్లు ప్రకటించింది. నేషనల్ అసెంబ్లీ, సెనేట్‌లు గతనెలలోనే ఈబిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాయి. పంజాబ్, ఖైబర్ ఫక్తూన్‌క్వాలో జరిగే ఎన్నికల సందర్భంగా చెలరేగిన వివాదాలకు అనుగుణంగా ఈ చట్టం ప్రయోగించడంతో మొత్తం న్యాయవ్యవస్థపరిధినే కుదించేందుకు పాక్‌ప్రభుత్వం తలపెట్టింది.అంటే పార్లమెంటరీ వ్యవస్థలోను, శాసన వ్యవస్థలోనూ సుప్రీం జోక్యం పరిమితంగానే ఉంటుంది. ఇప్పటికే షెహబాజ్ షరీఫ్ గజిట్ నోటిఫికేషన్‌కు ఆమోదించింది. నేషనల్ అసెంబ్లీ కార్యదర్శి ప్రింటింగ్ కార్పొరేషన్‌కు సైతం గజిట్ నోటిఫికేషన్ కోసం ఈ సవరణ చట్టాన్ని పంపించినట్లు వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రాక్టీస్ అండ్‌ప్రొసీజర్ బిల్లు ఇకపై చట్టరూపంలో అమలుకు వచ్చినట్లేనని నేషనల్ అసెంబ్లీ కార్యదర్శి వెల్లడించారు.ప్రజాప్రయోజన వ్యాజ్యాల పరంగాను, అవినీతి కేసుల విచారణలోను పాకిస్థాన్‌లో సుప్రీం న్యాయవ్యవస్థవల్లనే ఎందరో పదవులకు ఎసరు వచ్చింది. అప్పటి న్యాయవ్యవస్థ తీర్పుల కారణంగా నవాజ్‌షరీఫ్,పర్వేజ్ ముషారఫ్ వంటి నేతలకు సైతం చిక్కులు తప్పలేదు. అదేవిధంగా మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌సైతం తోషాఖానా కేసు విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.పనామా పత్రాల కేసులో నవాజ్‌షరీఫ్‌ను న్యాయపరంగానే అప్పటి పిటిఐ అధినేత పోరాడి పదవినుంచి దించేసారు. పర్వేజ్‌ముషారఫ్ హయాంలో న్యాయవ్యవస్థనుసైతం తన గుప్పిట్లోకి తీసుకునేవిధంగా వ్యవహరించి చివరకు ఉద్వాసనకు గురై సౌదీ అరేబియాలో ఆశ్రయం పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇదే క్రమంలో ప్రపంచంలోని ఎందరో నేతలు న్యాయవ్యవస్థ తీర్పుల కారణంగా ఉద్వాసనకు గురై జైలుపాలైన సంగతి తెలియంది కాదు. ఇపుడు ప్రభుత్వాలు స్థిరత్వం కోల్పోతున్నాయన్న భయాందోళనలకు లోనవుతు ఏకంగాఅత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంను సైతం తమ గుప్పిట్లోకి తీసుకునే సాహస ప్రక్రియను చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఇపుడు పాకిస్థాన్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తుల అధికారాలను కుదిస్తూ ముగ్గురుసభ్యుల ఏకైక ధర్మాసనం పరిధిలోకి తెచ్చారు. ఏ అప్పీలును అయినా, ఏ సంక్లిష్ట కేసునుఅయినా సుమోటోగా విచారణకాకుండా ఈ ధర్మాసనానికి బదిలీ అవుతుంది. అప్పుడే విచారణకు స్వీకరించాలా? లేక తిరస్కరించవచ్చా?తిరస్కరణకు ఉన్న అంశాలేమిటి? విచారణకు ఆధారాలేమిటి?అన్న అంశాలను ఇపుడు ఈధర్మాసనం మాత్రమే పరిశీలనచేస్తుంది.ఏది ఏమైనా రాజ్యాంగ వ్యవస్థలో సర్వోన్నత వ్యవస్థగా కొనసాగుతున్న న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తిని కుదించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతైనా శ్రేయస్కరంకాదు. గతంలో ఈ ప్రయత్నాలుచేసిన ప్రభుత్వాలు పేకమేడల్లా కూలిపోయాయి. అటు అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం కానీ, ఇటు ఇజ్రాయిల్‌లోని నెతన్యాహుప్రభుత్వంకానీ ఈవ్యవస్థను కుదించేందుకు చేసినయత్నాలతోనే వారికి అక్కడి ప్రజలు ఉద్వాసన పలికారు.ఇపుడు పాకిస్థాన్‌లో సైతం షరీఫ్ ప్రభుత్వం ఈ దుస్సాహసానికి ఒడిగట్టి చిక్కులు తెచ్చుకుంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఒక విషయాన్ని గురించి తెలిసినా, తెలియకపోయినా ఫ్రెంచి పౌరుడు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాడు. ఆంగ్లేయుడు తనకు తెలియని విషయాన్ని గురించి మౌనం వహిస్తాడు.



శామ్యూల్ జాన్సన్

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

# బిఆర్ఎస్ విస్తరణకు మహారాష్ట్రలో పునాదులు?

*తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా తనవిస్తరణ ప్రణాళికలను రచిస్తుంది. ఇప్పటికే మహారాష్ట్రలో నాందేడ్ లోహాలో భారీ బహిరంగ భలు నిర్వ హించి ఔరంగాబాద్ సోలాపూర్‌లలో కూడా బహిరంగ సభలు నిర్వహించడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. రైతు అజెండాతో దళితబంధు పథకంతో దళితుల మద్దతు పొంది మహారాష్ట్రలోని మొత్తం 36జిల్లాల్లో 15 నుండి 16 జిల్లాల్లో విస్తరించ వచ్చని కెసిఆర్ నమ్ముతున్నారు. అదే నిజమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో తన బలాన్ని నిరూపించుకుని దేశ జనాభాలో రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహా రాష్ట్ర రాజకీయాలపై టిఆర్ఎస్ తనదైన ముద్రవేసుకునే అవకాశం కనబడుతుంది.*



డాక్టర్ తిరునహరి శేషు

రెండవేల ఇరవైనాలుగులో జరిగే లోక్‌సభ ఎన్నికలకు మరొక సంవత్సరం ఉండగానే దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్టుగా కనిపిస్తుంది. గత లోక్‌సభ ఎన్నికలలో 303 లోక్‌సభ స్థానాలు గెలిచి వరుసగా రెండవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి బలమైన రాజకీయశక్తిగా ఎదిగిన బిజెపిని ఓడించాలనే వ్యూహాలకు విపక్షాలు పదునుపెడుతున్నాయి. మిగతా విపక్షాలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు అబ్ కీ బార్‌కిసాన్ సర్కార్ నినాదంతో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఎదుర్కోటానికి 22 సంవత్సరాల క్రితం రాష్ట్రసాధన కోసం ఏర్పాటు చేసిన తన పార్టీ పేరుని భారత రాష్ట్రసమితిగా మార్చి ముందుకు కదలబోతున్న నేపథ్యంలో పార్టీవిస్తరణకి మహారాష్ట్రను వేదికగా మలచబోతున్న ఛాయలు కనపడుతున్నాయి. బిఆర్ఎస్ విస్తరణకి బలపేతానికి కెసిఆర్ ఒకవైపు రైతు కార్మిక సంఘాలతో విషయ నిపుణులతో మేధావులతో చర్చలు జరుపుతూ మరొకవైపు వివిధ రాష్ట్రాల్లోని రాజకీయంగా బలమైన నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తూ ముందుకెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తన మొదటి రాష్ట్రశాఖను మరొక తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించింది.అలాగే ఒరిస్సా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ అతని అనుచరులు బిఆర్ఎస్‌లో చేరటంతో ఒడిశాలో కూడా బిఆర్ఎస్‌కి కొంత పట్టు దొరికినట్లుగానే కనబడుతుంది. కానీ తెలంగాణ తరువాత మహారాష్ట్రలో బలమైన పునాదులు నిర్మించుకునే దిశగా బిఆర్ఎస్ అడుగులు వేస్తుంది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు అయిన తరువాత సమైక్యాంధ్రప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే తెలంగాణ ప్రాంతంలో తన బలాన్ని నిరూపించుకుంది. ఆ ఎన్నికలు టిఆర్ఎస్ సంస్థాగతంగా బలపడటానికి ఉపయోగపడినాయి.కాబట్టి అదేతరహా రాజకీయ వ్యూహంతో మహారాష్ట్రలో జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడం ద్వారా ఆ రాష్ట్రంలో బిఆర్ఎస్ విస్తరణకి తన బలాన్ని అంచనా వేసుకోవడానికి కెసిఆర్‌కి ఒక అవకాశం దొరుకుతుంది. కెసిఆర్ దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి ప్రత్యామ్నాయ జాతీయ రాజకీయ శక్తిని ఏర్పాటు చేసే క్రమంలో దేశ రాజకీయాలలో నిలదొక్కుకోగలడా, అన్ని రాష్ట్రాలలో పోటీ చేస్తాడా లాంటి అనేక రకాలైన ప్రశ్నలు ఎదురైనాయి. కానీ కెసిఆర్ రాజకీయాలలో ఓనమాలు నేర్చుకుంటున్న వ్యక్తికాదు. రాజకీయ ఎత్తుగడలలో వ్యూహాలలో అందవేసిన చేయి కాబట్టే కాంగ్రెస్, బిజెపిల మధ్యపోటీ నెలకొన్న కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల నుండి తప్పుకొని అనుకూలత అవకాశాలు ఉన్న మహారాష్ట్ర నుండి బిఆర్ఎస్ విస్తరణకి నడుం బిగించినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణతో సరిహద్దు గల ప్రాంతాలతోపాటు తెలుగువారు అధికంగా ఉన్న లాతూర్ నాందేడ్ యావత్ కాల చంద్రపూర్ సోలాపూర్ ఔరంగాబాద్ ఉస్మానాబాద్, బీడ్ నాసిక్ లాంటి ప్రాంతాలపై దృష్టిపెట్టి మరొకవైపు పెద్దఎత్తున రాజకీయ పలుకుబడి కలిగిన నేతలను చేర్చుకోవడం ద్వారా విస్తరణ అవకాశాలకు పదునుపెడుతున్నారు. ఇప్పటికే రైతు ఉద్యమనేత శరద్‌జోషి అభయ్ కైలాస్ రావు, దిలీప్‌గోరే, సయ్యద్ అబ్దుల్ ఖలీల్, మౌలానా శంకరన్న డొంగే, సంగీత బొంబల్ ఔరంగాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఫిరోజ్‌ఖాన్‌తోపాటు మరికొంతమంది ద్వితీయశ్రేణి




నాయకులు గ్రామపంచాయతీ ప్రెసిడెంట్‌లు టిఆర్ఎస్‌లో చేరటం ప్రతిరోజు మహారాష్ట్ర నుండి బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతుండడంతో బిఆర్ఎస్ రాజకీయంగా బలపడుతున్నట్లుగానే కనపడుతుంది. మహారాష్ట్రలో టిఆర్ఎస్ బలపడటానికి అబ్ కీ బార్ కిసాన్ సర్కార్. రైతు అజెండా ఉపయోగపడుతుందని కెసిఆర్ గాఢంగా విశ్వసిస్తున్నారు. దీనిని బలపరిచే విధంగానే షెట్కార్ రైతు ఉద్యమ నాయకుడైన శరత్‌జోషి బిఆర్ఎస్ పార్టీలో చేరటం మహారాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు కెసిఆర్ పరిష్కారం చూపించగలుగుతారనే నమ్మకం రైతు సంఘాలకు, నాయకులకు, రైతులకు కలిగే విధంగా కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండా ఉండటం బిఆర్ఎస్‌కి సానుకూలమైన రాజకీయ వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. మార్చి నెలలో వేలాది మంది రైతులు భారత్ కిసాన్ సంఘ, కమ్యూనిస్టు పార్టీ ఆప్‌మార్క్సిస్టు ఆధ్వర్యంలో రైతు రుణాలు మాఫీ చేయాలని విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ఉల్లికి కనీస మద్దతు ధర కల్పించాలని పంట నష్టపరిహారం చెల్లించాలని నాసిక్ నుండి ముంబై వరకు లాంగ్ మార్చి నిర్వహించారు. 2018లో కూడా మహారాష్ట్రలో రైతులు సమస్యల పరిష్కారం కోసం ఇదే విధమైన లాంగ్ మార్చి నిర్వహించారు. కాబట్టి మహారాష్ట్రలోరైతులు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలను కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పరిష్కారం చూపించగలుగుతుందనే నమ్మకం కల్పించడం ద్వారా మహారాష్ట్రలో విస్తరించడానికి బిఆర్ఎస్ బలమైన ప్రయత్నాలు చేస్తుంది. రైతుబంధు రైతులకు ఉచిత విద్యుత్ రైతు బీమా పథకాలతో రైతులను ఆకర్షించాలనేది కెసిఆర్ ఎత్తుగడగా కనిపిస్తుంది. మహారాష్ట్రలో సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఇచ్చిన మద్దతులో మరాఠా యోధుడు శరత్‌పవార్ మహారాష్ట్ర రాజకీయాలను శాసించేవిధంగా ఎదిగిన క్రమంలోనే రైతు అజెండాతో మహారాష్ట్ర రాజకీయ చిత్రపటంపై బలమైన పునాదులను నిర్మించుకోవాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. మహారాష్ట్రలో బిఆర్ఎస్ విస్తరించడానికి బలపడటానికి ఉన్న రాజకీయ పరిణామాలు రాజకీయ అస్థిరత రాజకీయ కూటములు కలిసివస్తాయని కెసిఆర్ భావిస్తున్నారు. 1995 తర్వాత మహారాష్ట్రలో ఏ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే 144 శాసనసభ స్థానాలలో గెలవలేకపోతుంది. బిజెపి, శివసేన సంకీర్ణ ప్రభుత్వం లేదా కాంగ్రెస్, ఎన్‌సిపిల సంకీర్ణ ప్రభుత్వాలే మహారాష్ట్రలో ఏర్పాటు అవుతున్నాయి. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో ఇప్పటికే ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుతో మహా ఆగాడి కూటమి ప్రభుత్వం కూలిపోయి మూడవ ప్రభుత్వం ఏర్పాటైన రాజకీయ అస్థిర పరిస్థితులలో భవిష్యత్తులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో మూడో కూటమి ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ ఎంఐఎం మహారాష్ట్ర నవనిర్మాణ సేన సమాజ్ వాది పార్టీ ప్రకాశం అంబేద్కర్‌పార్టీ వామపక్షాలు మూడవ కూటమిగా ఏర్పడి మహారాష్ట్ర రాజకీయాలపై తమ బలాన్ని చూపెట్టే అవకాశాలు లేకపోలేదు. కెసిఆర్‌కి ఉద్ధవ్ ఠక్రే శరత్‌పవర్‌లతో ఉన్న సాన్నిహిత్యంతో మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బిజెపి ఒంటరి చేసే అవకాశం కూడా ఉందనేది రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ తన రాజకీయ ప్రస్తానాన్ని ఢిల్లీనుండి ప్రారంభించి పంజాబ్ మీదుగా గోవా, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లకి విస్తరించి జాతీయపార్టీగా గుర్తింపు పొందిన విధంగానే బిఆర్ఎస్ కూడా తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా తనవిస్తరణ ప్రణాళికలను రచిస్తుంది. ఇప్పటికే మహారాష్ట్రలో నాందేడ్ లోహాలో భారీ బహిరంగ భలు నిర్వహించి ఔరంగాబాద్ సోలాపూర్‌లలో కూడా బహిరంగ సభలు నిర్వహించడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. రైతు అజెండాతో దళితబంధు పథకంతో దళితుల మద్దతు పొంది మహారాష్ట్రలోని మొత్తం 36 జిల్లాల్లో 15 నుండి 16 జిల్లాల్లో విస్తరించవచ్చని కెసిఆర్ నమ్ముతున్నారు. అదే నిజమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో తన బలాన్ని నిరూపించుకుని దేశ జనాభాలో రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహా రాష్ట్ర రాజకీయాలపై టిఆర్ఎస్ తనదైన ముద్రవేసుకునే అవకాశం కనబడుతుంది. ●

# తెలంగాణ విద్యుత్ దేశానికి రోల్ మోడల్!

మోటె చిరంజీవి

తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే అంధకారం అవుతుందని, తెలంగాణవస్తే విద్యుత్ ఎక్కడి నుండి వస్తుందన్న ప్రశ్నలు. విద్యుత్ వ్యవస్థలు కుప్పకూలుతాయనిజోస్యాలు. కాని ఇవేవీ నిజం కాదని ఏడేళ్లలో తెలంగాణ రాష్ట్రం నిరూపించింది. ఏడేళ్లలో అనేక ఇబ్బందులు ఎదురైనా, అవన్నీ ఎదుర్కొని ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ విద్యుత్ రంగం అద్భుత ప్రగతిని సాధించింది.తెలంగాణ ఏర్పడితే చీకటే అన్న వారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఓసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. ఈ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్ల విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతోపాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్ హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయ రంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీనాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యల వార్తలు ప్రతీరోజు పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడంవల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాము కాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంట్ కోతలు, పవర్‌హాలిడేలు విధించేవారు.హైదరాబాద్ నగరంలో రోజురెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్‌హాలిడేలు ఉండేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డాయి. వ్యవసాయానికి రెండు,మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నాశనం అయ్యేది. లోవోల్జేజి సమస్యల వల్ల నిత్యం మోటార్లు కాలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలుచేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజనచట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి మొదటగా స్వీకరించారు.లోటువిద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిసిసిఎల్ ద్వారా కొత్త లైన్ నిర్మాణం చేయించారు. కొత్తవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పనచేశారు.ప్రధానసమస్య విద్యుత్ కనుకప్రభుత్వం వ్యవసాయానికి 2018 జనవరి 1 నుంచి రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయపంపుసెట్లకు 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమైన,ఉచిత విద్యుత్ సరఫరాచేస్తున్న ఏకైకరాష్ట్రంగా తెలంగాణరాష్ట్రం కొత్తచరిత్ర లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16 రాష్ట్రాల్లో సగానికిపైగా బిజెపి పాలిత రాష్ట్రాలే.తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్ ట్రాన్స్మిషన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్యలేదు. సరైన ప్రణాళిక బొగ్గు వనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగామాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌ను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది.తెలంగాణ విషయానికొస్తే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి 2014లో 7,778 మెగావాట్ల నుంచి2022లో 17,228 మెగావాట్లకు పెరిగింది. సోలార్‌పవర్‌ను 74వాట్ల నుంచి4,512 మెగావాట్లకు పెంచింది ప్రభుత్వం. ఎండాకాలం రావడంతోకొన్ని రోజులుగా విద్యుత్ వినియోగం పెరిగింది. అయినా ఎటువంటిలోటు లేకుండా 204.566 మిలియన్ యూనిట్లు గరిష్ట డిమాండ్‌ను తీర్చింది. ●

# ఎవరు విజేతలు, ఎవరు పరాజితులు?

ముచ్చుకోట సురేష్‌బాబు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనేది భారతదేశంలోని ఒక ప్రొఫెషనల్ 20.20 క్రికెట్ లీగ్. ఇది 2008లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియాచే స్థాపించబడింది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన లాభదాయకమైన క్రికెట్ లీగ్‌లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ లీగ్‌లో భారతదేశంలోని ఎనిమిది వేర్వేరు నగరాలకు ప్రాతినిధ్యం వహించే ఎనిమిది జట్లుఉన్నాయి. టోర్నమెంట్ ప్రతి సంవత్సరం మార్చి నుంచి మేవరకు జరుగుతుంది. ఐపిఎల్ ఉద్దేశ్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికను అందించడం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం ఈ లీగ్ ముఖ్యఉద్దేశం. ఈ లీగ్ తన ఆటగాళ్లను వేలం ద్వారా ఎంపిక చేస్తుంది. దీనిని ఆటగాళ్ల విక్రయం అని పిలవాలి. ఆటగాళ్లు డబ్బు కోసం ఆడతారు. జట్టు యజమానులు కూడా సంపాదనే లక్ష్యంగా చేసుకుంటారు. నల్లధనం కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఐపిఎల్‌కు చెందిన పలువురు యజమానులు, ఆటగాళ్లు అరెస్టయ్యారు. ఈ లీగ్ భారతదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ నెలవరకు జరుగుతుంది. ముఖ్యంగా రాజస్థాన్‌లో మండుతున్న ఎండల వేడి కారణంగా క్రీడాకారులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సూర్యుడు ఆటగాళ్లకు సాధారణం కంటే ఎక్కువ చెమట పట్టేలా చేస్తుంది. సాయంత్రం మొదలైన వేడి ఎక్కువగా ఉంటుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఆడాల్సి వస్తుంది. దేశానికి వెన్నెముక విద్యార్థులు, విద్యార్థుల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో మ్యాచులు జరుగుతుంటాయి. విద్యార్థులు ఏకాగ్రతకు భంగం కలిగించి వీరిని దృష్టి మరల్చడానికి కారణమవుతున్నాయి. ఐపిఎల్ జరిగినప్పుడు తరచుగా అంతర్జాతీయ పర్యటనలు జరుగుతాయి. కాబట్టి అన్ని దేశాల నుండి ప్రజలు పాల్గొనగలరని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఈ షెడ్యూల్ చేయడం లేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రస్తుతం పదిహేను సీజన్లలను పూర్తి చేసుకుంది. ఈ పదిహేను ఏళ్లలో లీగ్ ఫార్మాట్, స్క్వాడ్‌లతోపాటు జట్లు అనుసరించిన వ్యూహాలలో చాలా మార్పులు వచ్చాయి. కొంత మంది ఆటగాళ్ళు, అధికారులు ఫిక్సింగ్ కుంభకోణాలకు పాల్పడిన కారణాల వల్ల ఐపిఎల్ కూడా చాలా దృష్టిని ఆకర్షించింది. అయితే ఈ వివాదాలన్నీ లీగ్‌వృద్ధికి దోహదపడ్డాయి. నిరంతర విమర్శలు ఉన్నప్పటికీ ఇది గరిష్ట సంఖ్యలో వీక్షకులను సంపాదించుకోగలిగింది. 2008లో బిసిసిఐ ప్రారంభించిన క్రికెట్‌లో అత్యధికంగా వీక్షించిన లీగ్ నిస్సందేహంగా క్రికెట్ అభిమానులతో భారీ విజయాన్ని సాధించింది. అయితే అది విజయవంతమైందా? డబ్బు సంపాదించడం ద్వారా లేదా పెరిగిన వీక్షకులను సంపాదించడం ద్వారా జనాదరణను క్యాష్ చేసుకోవడమే విజయం అని భావిస్తారు. కేవలం కొంతమంది పెట్టుబడిదారులు కొద్దికాలంలోనే కోట్లు గడించారు.వ్యాపారస్తులు పోరింగ్ పార్ట్నర్ పేరుతో శీతల పానీయాలు, జంక్‌ఫుడ్, విక్రయాలు జోరందుకున్నాయి. భారతదేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్ అనేది గుర్రపు పందెం మీద బెట్టింగ్ చేయడం మినహా చాలా వరకు చట్టవిరుద్ధం. ఇతర అన్ని క్రీడలు బెట్టింగ్ అనేది రాష్ట్రాల చట్టాలపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం క్రికెట్‌తో మరే ఇతర దేశంతో పోల్చలేని ప్రేమను కలిగిఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌పై బెట్టింగ్ అన్నింటినీ మించిపోయింది. ఫలితం అనిశ్చితి క్రీడ ఆకర్షణలో ముఖ్యమైన భాగం.ఫలితంగా ముందుగా నిర్ణయించబడితే, క్రీడల సమగ్రత పోతుంది. దానితో ఎక్కువ భాగం అర్థం అభిమానులను ఆకర్షిస్తుంది. కాబట్టి మ్యాచ్ ఫిక్సింగ్ అనేది క్రికెట్ ఆటకు పెద్ద ముప్పుగా తయారైంది. ఆన్‌లైన్‌జూదం ఆగమనం ఆర్థికలాభం కోసం మ్యాచ్ ఫిక్సింగ్ ప్రమాదాన్ని పెంచింది. ప్రపంచ జూదం పరిశ్రమ భారీస్థాయి వ్యవస్థీకృత నేరాలకు ఆకర్షణీయంగా ఉంది. పందెం రకాల పరిధి పెరిగింది. లోపల తప్పుడు సమాచారం. అటువంటి జూదం, ఫిక్సింగ్ కారణంగా అవినీతి పెరిగింది. ఇది వృత్తిపరమైన క్రీడ.భవిష్యత్తుకు ప్రాథమిక ముప్పు.స్పోర్ట్స్ బెట్టింగ్ చట్టం అనేది గందరగోళంగా సంక్లిష్టమైన అంశం ఎందుకంటే ప్రతి దేశానికి స్పోర్ట్స్ బెట్టింగ్‌కు సంబంధించి దాని సొంత చట్టాలున్నాయి.ఈచట్టంలో ఎక్కువభాగం ఖచ్చితంగా ఏది చట్టబద్ధమైనది, ఏది కాదో స్పష్టంచేయడంలో విఫలమైంది. గుర్రపు పందాలపై బెట్టింగ్‌లు మినహా భారతదేశంలో క్రీడలు బెట్టింగ్‌లు ప్రధానంగా చట్టవిరుద్ధం. అన్ని ఇతర క్రీడలు వ్యక్తిగత రాష్ట్రాల చట్టాలు లేదా భారతదేశ సాధారణ చట్టాలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశంలో ఎక్కువభాగం పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్. 1867 టెక్నాలజీ యాక్ట్ 2000కిలోబడి ఉంది.ఆ చట్టాల ప్రకారం స్పోర్ట్స్ బెట్టింగ్ అనుమతించబడదు. కానీ ఒక్కో రాష్ట్రానికి వారి సొంత చట్టాలను రూపొందించుకునే హక్కు ఉంటుంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ ప్రకారం భారతదేశంలో అన్ని రకాల జూదాలు చట్టవిరుద్ధం. భారతీయవ్యవస్థలో ఆన్‌లైన్ జూదాన్ని నిషేధించే నిర్దిష్ట చట్టం ఏదీలేదు. బెట్టింగ్ కంపెనీలు భారతీయులను ప్రతిదానిపై పందెం వేయడానికి ఈ లొసుగులను ఉపయోగించుకుంటున్నాయి. వివిధ రాష్ట్రాల్లో మార్గదర్శకాలు, నియమాలు చాలా కఠినంగా ఉన్నందున భారతదేశంలో బెట్టింగ్ సంక్లిష్టంగా ఉంటుంది. 1867 పబ్లిక్ గ్యాంబ్లింగ్ చట్టం ప్రకారం దేశంలో బెట్టింగ్ లేదా జూద గృహాన్ని నిర్వహించడం చట్టబద్ధంగా పరిగణించబడదు. బెట్టింగ్ చట్టబద్ధత ఉపఖండం అంతటా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి భిన్నంగా ఉంటుంది. అయినప్పటికీ అవకాశం లేదా అదృష్టం ఆధారిత జూదం నైపుణ్యం ఆధారిత జూదం మధ్య వ్యత్యాసం స్పష్టంగా ఉంది.భారతదేశంలో కొన్ని లాటరీ సందర్భాలు చట్టబద్ధంగా అనుమతించబడతాయి. ప్రతి బెట్టర్ భారీ మొత్తంలో డబ్బు గెలవాలనే ఆశతో పందెం వేస్తాడు. కానీ అదృష్టం ఎల్లప్పుడూ అనుకూలంగా ఉండవలసిన అవసరం లేదు. కొన్నిసార్లు విజయం సాధిస్తారు. చాలాసార్లు వైఫల్యాన్ని ఎదుర్కొంటారు. ఈవాస్తవాన్ని గుర్తించక, ఎలాంటి ప్రణాళిక లేకుండా బెట్టింగ్‌లు కొనసాగిస్తున్నారు. తత్ఫలితంగా వారు బెట్టింగ్‌లను ఓడిపోతూనే ఉంటారు. అందువల్ల భారీ అప్పులు చేసి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. దేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్‌లను నిషేధించడానికి ఇది ప్రధాన కారణం.చాలా మందివ్యక్తులు సులభమైన డబ్బును విశ్వసిస్తారు. బెట్టింగ్ అనేది వ్యక్తులు మంచి లాభాలను ఆర్జించగల సత్వరమార్గం. అయితే ఈ విధానం యువతకు రాబోయే తరానికి మంచిదికాదు. ఐపిఎల్ మ్యాచ్‌లో జాతీయత అనేది కనిపించదు. ఒక జట్టులో వివిధ దేశాల నుంచి ఆటగాళ్లను కొనుగోలు చేస్తారు. అన్ని అనర్థాలకు మూలం ఐపిఎల్‌ను ప్రభుత్వం ఎందుకు నిషేధించిందో అర్థంకాదు. ●

## ప్రజావాక్కు



### టోల్‌ప్లాజాల రుసుము

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతోసహారాబట్టుకోవడానికి టోల్‌పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి.అయితే ఈఏప్రిల్‌నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాల రుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగాఉంది. ఇందువలన అన్ని వాహనసర్వీసుల ధరలు పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వాస్తవానికి రోడ్లు,మౌలికసదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ. 2అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి సెస్ వసూలుచేసిన తర్వాత మరలా టోల్‌పన్నువసూలు చేయడంఏవిధంగా న్యాయమో అర్థంకావడం లేదు.ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలిఅన్న అంచనావేసి టోల్‌చార్జీలు నిర్ణయించాలి.నిర్దిష్ట కాలపరిమితి తర్వాత వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మాదక ద్రవ్యాలను నిషేధించాలి

రాష్ట్రంలో గంజాయి, తదితర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం రాష్ట్రమంతా శరవేగంగా విస్తరిస్తున్న వైనం సభ్యసమాజానికి విస్తుగొలుపుతున్నది. విశ్వవిద్యాలయాల నుంచి పాఠశాలలవరకు, నగరాలనుంచి పల్లెలకు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నది.పోలీసులు కూడారాజకీయ జోక్యంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మీడియాలో విస్తృతంగా ప్రచారమైన సందర్భాలలో నామమాత్రపు కేసులతో ముక్తాయిస్తున్నారు.ప్రపంచమంతా మనవైపు చూసే మాటే మోగాని రాష్ట్రం మొత్తం గంజాయివైపు చూసే పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని నిషేధించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మూఢనమ్మకాలను నియంత్రించాలి

దేశవ్యాప్తంగా పటిష్టమైన మూఢనమ్మకాల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సైన్స్ ప్రచార సంస్థలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూనే ఉన్నా ప్రభుత్వాల నుండి ఆశించిన విధంగా సానుకూల స్పందన రాకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం పెరిగిన ఈరోజుల్లోనూ మూఢనమ్మకాలు కూడా అదేవిధంగా రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న మూఢనమ్మకాలని నియంత్రణ చేయాలంటే పటిష్టమైన నియంత్రణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలి.

-కె.రామస్వామి, నల్గొండ

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకేలా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన మొన్న ఏప్రిల్ ఒకటినుంచి మందుల ధరలు ఏకంగా 12.12 శాతం పెరగటం మరింత బాధాకరం.ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. పెరిగిన పట్టికలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బిపి, చర్మవ్యాధులు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్‌కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి.విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని జాతీయ ఔషధ మండలి ప్రకటించింది. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి కానీ ప్రజలపై భారం మోపడం భావ్యంకాదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువకాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యథేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం.యాదాద్రి జిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగు చూశాయి. ఈ జిల్లాలోని పల్లెల నుంచి పట్నానికి అత్యధిక పాల సరఫరా జరుగుతుంది. ఇలా జరగడం ప్రజలఆరోగ్యం,ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాలసేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలుచేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి.

-టి. గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### పదవులు పోయాక..


పదవుల్లో ఉండగా మూగనోము పాటించే నాయకులు, అధికారులు తమ పదవీకాలం ముగిసిన తరువాత తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు చేసిన తప్పుల గురించి నోరు విప్పడం చాలా విచిత్రంగా ఉంటుంది. ప్రజలకు నిజాలు తెలియచేయాల్సిన బాధ్యత తమపై ఉందంటూ అందుకే తాము నేడు ఇలామీడియా ముందుకు వస్తున్నామంటూ చేస్తున్న వారి ప్రకటనలు వారి నిజాయితీకి దర్పణం పడుతున్నాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జి20 శిఖరాగ్ర సమావేశానికి భారత్‌కు జోబైడెన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జి20 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు భారత్‌కు వస్తున్నారు. వచ్చే సెప్టెంబరులో జరిగే జి20 శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొంటారు. అమెరికా శ్వేతసౌధం అధికారికంగా ప్రకటించింది. అధ్యక్ష హోదాలో తొలిసారిగా బైడెన్ భారత్‌కు వస్తున్నారు. అమెరికా భారత్ సంబంధాల్లో ఇది గొప్ప ఏడాదిగా నిలుస్తుందని అమెరికా విదేశాంగప్రతినిధులు అభివర్ణించారు. జి20 కూటమికి భారత్ అపెక్‌కు అమెరికాలు ఈ ఏడాది నాయకత్వం వహిస్తున్నట్లు తేలింది. తనకు లభించిన జి20 నాయకత్వ అవకాశాన్ని ప్రపంచానికి మంచిచేసే దిశగాభారత్ మరింతగా శక్తివంతంగా మలుచుకుంటోందని అమెరికా విదేశాంగశాఖ దక్షిణ మధ్య ఆసియా వ్యవహారాల సహాయ మంత్రి డోనాల్డ్ లూ ప్రకటించారు. జి20కి భారత్, అపెక్‌కు అమెరికా, జీ7కి జపాన్ ఆతిథ్యం ఇస్తోంది. నాయకత్వబాధ్యతలు నిర్వహిస్తోన్న క్వాడ్‌లోని సభ్యులు చాలామంది ఉన్నారు. ఈ ఏడాది మేమంతా ఏదో ఒక ప్రపంచ బాధ్యతల్లో ఉంటూ మరింత సన్నిహితులమయ్యామని కొన్ని నెలల్లోజరిగే భారత్‌పర్యటనకోసం మేమంతా ఉత్సాహంతో ఎదురుచూస్తున్నట్లు లూ తెలిపారు. భారత్ పర్యటనకు వచ్చే బైడెన్ బృందంలో అమెరికా విదేశాంగమంత్రి టోనీ బ్లింకెన్ ఖజానాశాఖ మంత్రి జానెట్ ఎల్లెన్ వాణిజ్యమంత్రిగినా రైమండో ఉంటారు. బైడెన్‌పర్యటనను పురస్కరించుకుని ఇండియా యుఎస్‌ఫోరమ్ ప్రత్యేక కార్యక్రమాలను ఢిల్లీలో ఏర్పాటుచేస్తోంది. జి20 అధ్యక్షుడిగా భారత్ సానుకూల అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో ముందుంటుందని డొనాల్డ్ లూ వెల్లడించారు. క్వాడ్ విదేశాంగ మంత్రులతో ఇలాంటి బహిరంగచర్చ జరగడం ఇదే మొదటిసారి. మార్చిలో జైశంకర్ నలుగురు విదేశాంగమంత్రులతోకలిసి అసాధారణ బహిరంగ చర్యలకోసం క్వాడ్‌సభ్యులకు ఆతిథ్యం ఇచ్చారు. ఇండో పసిఫిక్‌ప్రజలకు మద్దతిచ్చేందుకు మన నాలుగుదేశాలు ఎలా కలిసిపోతున్నాయనే విషయాన్ని నిజంగా ముందుకు నడిపించాయని డొనాల్డ్ లూ అన్నారు. ఈనెల చివరినాటికి భారత్‌లో అమెరికా కొత్త రాయబారి ఎరిక్ కార్సెట్టీ నియామకం కానున్నారు. అమెరికా ఎంబసీలోని భారతీయ అమెరికన్ సిబ్బందినుంచి అతనికి ఇప్పటికే ఘనస్వాగతం లభించింది. తన వివరాలను అందించిన తర్వాత భారత్‌లోని మిగిలిన వారితో కలిసేందుకు ఎదురు చూస్తున్నట్లు డొనాల్డ్ లూ స్పష్టం చేసారు.

# భూమిని తాకనున్న సౌరశకలాలు, విధ్వంసం హెచ్చరికలు

## నాసా పరిశోధకుల అధ్యయన నివేదికల్లో వెల్లడి



న్యూయార్క్, ఏప్రిల్ 23: సూర్యుడి ఉపరితలంపై అధికసంఖ్యలో అయస్కాంత తంతువులగురించి ఇటీవలే ఖగోళ శాస్త్రవేత్తలు హెచ్చరికలుచేసారు. ప్లాస్మా అయస్కాంత క్షేత్రాలతో నిండి ఉండేఈ తంతువులు యాదృచ్ఛికంగా సూర్యుని ఉపరితలంపై పెద్ద పేలుళ్లకు కారణమవుతాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 21న తంతువుల్లో ఒకదానిలో భారీ పేలుడును నాసా సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ గుర్తించింది. దీనికారణంగా భూమి వైపునకు భారీ కరోనల్ మాస్ ఎజెక్షన్ మేఘాలు కదిలివస్తున్నట్లుకూడా హెచ్చరించింది. దీనిఫలితంగా సౌరతుఫాను అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉంటుందని కూడా సూచించింది. నాసా వెబ్‌సైట్‌లో స్పేస్ వెదర్‌నివేదిక ప్రకారం ఈనెల 21వ తేదీ సూర్యుడి దక్షణార్థగోళంలోని విస్ఫోటనం చెందిన ఒక అయస్కాంత తంతువు భూమి వైపునకు కరోనాల్‌మాస్ ఎజెక్షన్‌ను విసిరింది. ఈ పేలుడుతో ఖచ్చితంగా సిఎంఇని భూమివైపునకు పంపింది. ఎస్ఒహెచ్ఒ ఫోటోలు ఇది నేరుగా మనగ్రహం వైపునకు వస్తున్నట్లు నిర్ధారిస్తున్నాయి. సిఎంఇ బహుశా ఈనెల 24న భూమికి చేరుతుందని, దీనివల్ల జి1నుంచి జి2 క్లాస్ భూ అయస్కాంత తుపానులు వస్తాయని అంచనావేసింది. సౌరకార్యకలాపాలుప్రస్తుతం అత్యధికస్థాయిలో ఉన్నాయి. సూర్యుడు తన 11 ఏళ్ల సౌరచక్రం శిఖరానికి చేరుకోవడంవల్ల సాధారణస్థితికి చేరుకునే ముందు మధ్యలో ఎక్కడోపడిపోతుంది. సూర్యుని ఉపరితలంపై అస్థిర అయస్కాంత క్షేత్రాలను సూచించే సూర్యరశ్మిలు అయస్కాంత తంతువులు ఎక్కువగా ఉండటానికి ఇదే ప్రధానకారణం. తొలుత నాసానుంచి వచ్చిన అంచనాలతో నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియిరిక్ అడ్మినిస్ట్రేషన్ సౌరతుపాను తీవ్రతపై నమూనాను సిద్ధంచేయడం కొనసాగిస్తోంది. నాసా ప్రకారం సూర్యుడి అయస్కాంత తంతువుల్లో విస్ఫోటనం ఫలితంగా సంభవించే సౌరతుపాను జి2 క్లాస్‌కంటే తీవ్రంగా ఉంటుంది. ఇటువంటి శక్తివంతమైన సౌరతుపానులు సాధారణంగా తీవ్రమైన ఆరోరా ప్రదర్శనతో ఉంటాయి. కానీ వెలుగులు వెదజిమ్మే తరహాలో ఇవి మన మౌలికసదుపాయాలకు పెద్ద స్థాయిలో హానిచేస్తాయని నాసాశాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఉపగ్రహాలను దెబ్బతీసి మొబైల్ నెట్‌వర్క్‌లు ఇంటర్నెట్‌సేవలను విచ్ఛిన్నం చేస్తాయని, పవర్‌గ్రిడ్ వైఫల్యాలకు కారణం అవుతాయన్నారు. అంతేకాకుండా సున్నితమైన భూ ఆధారిత ఎలక్ట్రానిక్‌లను నాశనంచేస్తాయని నాసా అంచనా వేసింది. సూర్యుడిపై అధ్యయనానికి నాసా సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ పూర్తిస్థాయిలో సౌకర్యాలను కలిగిఉంది. వివిధ సౌర కార్యకలాపాల సమాచార సేకరణకు మూడు చాలాకీలకమైన పరికరాలను ఉపయోగిస్తుంది. మొత్తం కనిపించే సౌర డిస్క్‌పై రేఖాంశ, వెక్టార్ అయస్కాంత క్షేత్రం హై రిజల్యూషన్ తీసుకునే హీలియోసిస్మిక్ అండ్ మాగ్నెటిక్ ఇమేజర్, సూర్యుడి తీవ్రఅతినీలలోహిత వికిరణాన్ని కొలిచే ఎక్స్‌ట్రీమ్ అల్ట్రా వయెలెట్ వేరియబిలిటీ ఎక్స్‌ఎరిమెంట్ ఏడు తీవ్ర అతి నీలలోహిత చానెల్‌లలో సౌరక్రోమోస్ఫియర్‌కరోనా నిరంతర పూర్తి డిస్క్‌పరిశీలనలను అందించే అట్మాస్ఫియరిక్ ఇమేజింగ్ అసెంబ్లీ వంటివి ఉన్నట్లు నాసా పరిశోధకులు చెపుతున్నారు.

# దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులది కీలకపాత్ర

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలలో ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు

హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త: మన దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రజలకు నేరుగా లబ్ధి కలుగచేసేది సివిల్ సర్వీస్ అధికారులేనని, అటువంటి అధికారులు నీతి, నిజాయితీలతో వ్యవహరించాలని సూచించారు. అధికారులు అంటే అభివృద్ధికి సారధులు, భవిష్యత్తుకు వారధులు అని కితాబిచ్చారు. అధికారులు ప్రజల సాదకబాధలను ఓర్పుతో, సావధానంగా విని, వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. రాజకీయాల్లో విలువలు పడిపోతున్నాయని, చట్టసభలు కాస్తా కొట్లాడుకునే సభలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. సివిల్ సర్వీస్ ఆదర్శవంతమైనదని, శాంతికి విఘాతం కలిగించే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ శక్తివంతమైనదని, సివిల్ సర్వీసెస్‌లో ఉండేవారు తెలివిగా వ్యవహరించాలని అన్నారు. మాతృభాషలో చదివితే ఉన్నత స్థానాలకు వెళ్లలేమనేది అపోహ మాత్రమేనని, పరిపాలనా ఉత్తర్వులు మాతృభాషలో ఉండాలని, కోర్టులు సైతం స్థానిక భాషల్లో వాదనలు వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ, ఐపీఎస్ అధికారి అనంత పద్మరావు, ధీరజ్ కుమార్, తరుణ్‌రెడ్డి, ఒయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూంచ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదుల మెరుపుదాడి

## సైనికుల ఆయుధాలతో పరార్

పూంచ్, ఏప్రిల్ 23: జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేసి సైనికుల ఆయుధాలను ఎత్తుకు పోయారని ఆదివారం అధికారులు తెలిపారు. దాంతో నేరస్తులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ఉధృతం చేశామన్నారు. ఈ ఉగ్రదాడిలో ఐదుగురు సైనికులు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. భాటా దురియన్‌లోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఓ గ్రామానికి ఇఫ్తార్ విందు సందర్భంగా ఈ సైనిక వాహనంలో తినుభండారాలను తీసుకెళ్తుండగా ఉగ్రవాదులు ఈ నెల 20నదాడిచేసి వాహనంపై బుల్లెట్ల వర్షం కురిపించడంతో అది దగ్ధమైంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదవ్యతిరేక కార్యకలాపాల నిమిత్తం రాష్ట్రీయ రైఫిల్స్ విభాగానికి చెందిన సైన్యాన్ని మోహరించారు. ఘటనాస్థలానికి ఎన్ఎస్‌జి, ఎన్ఐఎలకు చెందిన నిపుణుల బృందం చేరుకుని పరిశీలించారని అధికారులు తెలిపారు. ఈ దాడికి సంబంధించి ప్రశ్నించడానికి 12మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదన్నారు.

# సూడాన్ నుంచి రోడ్డు మార్గంలో భారత పౌరులను తరలించే యోచనలో అధికారులు



ఖార్తూమ్, ఏప్రిల్ 23: సూడాన్‌లో సైన్యానికీ.. పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస (ఆర్ఎస్ఎఫ్)కూ మధ్య సాయుధ పోరు భీకర రూపం దాల్చిన విషయం తెలిసిందే. కాగా, పలు దేశాల విజ్ఞప్తి మేరకు పౌరుల సురక్షిత తరలింపునకు వీలు కల్పిస్తామని ఇరు పక్షాలు శుక్రవారం నుంచి 72 గంటల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈద్ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ మొదట ఈ ప్రకటన చేసింది. అయినా, కాల్పుల విరమణ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని పరిశీలకులు చెబుతున్నారు.

ఇప్పటికే ఇరు పక్షాల ఆధిపత్య పోరు కారణంగా ఆ దేశంలోని విమానాశ్రయాలన్నీ మూతపడ్డాయి. దాంతో, అక్కడ చిక్కుకుపోయినభారతీయుల తరలింపు విషయంలో అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. రోడ్డు మార్గంలో సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారత ఎంబసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భయానక పరిస్థితుల నేపథ్యంలో దౌత్య కార్యాలయంతో టచ్‌లో ఉండాలని భారత పౌరులకు అధికారులు సూచించారు. భారతీయుల తరలింపునకు సహకరించేందుకు వీలుగా భారత దౌత్య సిబ్బంది ప్రస్తుతానికి అక్కడే ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. సూడాన్‌లో జరుగుతున్న ఘర్షణల్లో ఇప్పటికే 420మంది చనిపోగా, 3700మంది గాయపడినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారన్నది గమనార్హం.

**అమెరికా దౌత్య సిబ్బంది తరలింపు:** వాషింగ్టన్, ఏప్రిల్ 23: తమ దౌత్య సిబ్బందిని తరలించినట్లు అమెరికా ప్రకటించింది. తాత్కాలికంగా ఆ దేశంలో దౌత్య కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. ' నా ఆదేశాలమేరకు అమెరికా సైన్యం ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించింది. ఖార్తూమ్‌లో ఉన్న అమెరికా ప్రభుత్వ సిబ్బందిని తరలించాం. తాత్కాలికంగా అక్కడ కార్యకలాపాలు నిలిపివేస్తున్నాం. సూడాన్‌లో ధైర్యంగా విధులు నిర్వర్తించిన మా సిబ్బందని అభినందిస్తున్నా. సూడాన్ ప్రజలతో అమెరికా స్నేహం కొనసాగించడంలో వీరి పాత్ర కీలకమైంద్ని అని అధ్యక్షుడు బైడెన్ ట్వీట్ చేశారు.

# ఎస్‌సిఒ సమావేశాల కోసం భారత్ రానున్న చైనా రక్షణమంత్రి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: చైనారక్షణమంత్రి లీషాంగ్‌ఫూ, రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగుల భారత్ పర్యటన ఖరారైంది. ఈ నెల 27, 28 తేదీల్లో న్యూఢిల్లీలోజరగనున్న షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశంలో వారు పాల్గొననున్నారు. ఈ విషయాన్ని ఆ రెండుదేశాలు ధ్రువీకరించాయి. ఈ సమావేశానికి భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు. ఉగ్రవాదం, ప్రాంతీయ భద్రత, అఫ్ఘానిస్థాన్‌లోని తాజా పరిస్థితిలాంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశానికి పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్‌ను కూడా భారత్ ఆహ్వానించింది. కానీ, ఇప్పటివరకు పాక్ మంత్రి హాజరుపై ఆ దేశం నుంచి సమాచారం లేదు. ఎస్‌సిఒలో భారత్, రష్యా, చైనా, కిర్గిస్తాన్ రిపబ్లిక్, కజఃస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్థాన్, పాకిస్థాన్ సభ్య దేశాలు.

2020లో గల్వాన్‌లో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ తర్వాత చైనా రక్షణమంత్రి భారత్‌ను సందర్శించడం ఇదే తొలిసారి కానున్నది. ఇరు దేశాల సరిహద్దుల్లో ఇంకా కొన్ని పాయింట్ల వద్ద విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లీషాంగ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత రష్యా రక్షణమంత్రి షోయిగు భారత్‌లో పర్యటించడం కూడా ఇదే తొలిసారి కానున్నది. మే 5న ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సమావేశం కూడా జరగనున్నది. ఆ సమావేశానికి పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టో జర్దారీ హాజరు కానున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

# ప్రపంచదేశాల్లో 68.64 కోట్లకు పెరిగిన కేసులు

## 68.64 లక్షలకు చేరుకున్న మృతులు



జెనీవా, ఏప్రిల్ 23: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. రోజురోజుకూ రికవరీలకంటే కొత్తకేసుల్లో ఎక్కువ పెరుగుదల నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఆది వారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.64 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,522 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.86 కోట్లకుపైగా నమోదుకాగా 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6432 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.21 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6649 మంది పరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.61 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.62 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,649 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా ఉంటే మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా మరో 7,15,838 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,705 మందిచని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,355 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే 1.41 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 27,076 మంది చని పోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.60 లక్షలమంది ఇప్పటికీ ఆందో ళనకర పరిస్థితుల్లోనే ఉన్నట్లు ఆ దేశాలు వేరు వేరుగా హెల్త్ బులిటెన్లు ప్రకటించాయి.

## జలరవాణాలో మరో ముందడుగు

# కేరళలో వాటర్‌మెట్రో సర్వీసులు



తిరువనంతపురం, ఏప్రిల్ 23: దేశంలోనే తొలి వాటర్‌మెట్రో రవాణా ప్రాజెక్టును ప్రధానిమోడీ మంగళవారం కేరళలో ప్రారంభించనున్నారు. కేరళలో సహజవనరులు సమృద్ధిగా ఉన్నాయి. నీటివనరులకు కొదవలేదు. దీనితో ఈ రాష్ట్రానికి వాటర్‌మెట్రో ఎంతో ఉపకరిస్తుందని భావించి వాటర్‌మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. ఇది కొచ్చి నగరానికి ఎంతోమేలుచేస్తుందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. ప్రయాణంలో సౌకర్యం, సౌలభ్యం, భద్రత సమయపాలన విశ్వసనీయత, పర్యావరణ అనుకూలత ఉంటుందని నిపుణుల అంచనా. ప్రయాణం కూడా సులువుగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా కాలుష్యరహిత ప్రయాణాలు ఉంటాయి. ఇక్కడ వాటర్‌మెట్రో సక్సెస్ అయితే ఇతర నగరాలు, రాష్ట్రాల్లో ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై సర్వేలు కూడా నిర్వహిస్తున్నారు. నదీజలాలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో వివిధ నగరాలమధ్య వాటర్‌మెట్రో ప్రాజెక్టు ఎంతో అనువుగా ఉంటుందని, ముఖ్యంగా కోస్తా తీరం వెంబడి ఉన్న రాష్ట్రాల్లో ఈ వాటర్‌మెట్రో ఎంతో అనువైన లాభదాయక ప్రాజెక్టుగా అమలు చేయవచ్చని ఇప్పటికే పలు ఏజెన్సీలు సర్వేచేసి నివేదికలు రాష్ట్రప్రభుత్వాలకు అందించాయి. వీటి ద్వారా ఇపుడు కేంద్రం కూడా రవాణా అవసరాలను మరింత చేరువచేసేందుకువీలుగా ఈ వాటర్‌మెట్రోవంటి రవాణా మౌలిక సదుపాయాలను మరింతగా కల్పించేందుకు నిర్ణయించింది. తొలుత పైలట్‌ప్రాజెక్టుగా కేరళలో అమలు చేస్తున్నారు. సక్సెస్ అయితే దేశవ్యాప్తంగా ముఖ్యంగా కోస్తాతీరం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశాలున్నాయి.

# కొలీజియం ఓ మైండ్‌గేమ్

## ఉన్నత న్యాయమూర్తుల నియామక వ్యవస్థపై కిరణ్‌రిజీజు వ్యాఖ్య లు



ఇటానగర్, ఏప్రిల్ 23: సుప్రీంకోర్టుతోపాటు హైకోర్టుల న్యాయమూర్తులను ఎంపిక చేసే కొలీజియం వ్యవస్థ పట్ల తనకున్న వ్యతిరేకతను కేంద్ర న్యాయశాఖమంత్రి మరోసారి బహిర్గతం చేశారు. కొలీజియం గురించి తానిక మాట్లాడను అంటూనే..అదంతా ఓ మైండ్‌గేమ్మ్ అంటూ కొలీజియంపట్ల తనకున్న అసంతృప్తినివ్యక్తం చేశారు. దేశంలోని పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల నియామకంపై సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులు కేంద్రప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయంపై విలేకరులు ప్రశ్నించగా కొలీజియం అంశం ఓ మైండ్‌గేమ్, దానిని గురించి మాట్లాడదలచుకోలేద్ను అని రిజీజు అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో 4జి సేవల కోసం నిర్మించిన 254 మొబైల్ టవర్లను ప్రారంభించిన సందర్భంగా సైడ్‌లైన్స్‌లో విలేకరులతో మాట్లాడ్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొలీజియం వ్యవస్థ అనేది రాజ్యాంగంలోనే లేదని, న్యాయమూర్తులే న్యాయమూర్తులను ఎంపిక చేసే విధానాన్ని మార్చాలని కిరణ్ రిజీజు గతంలో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# షార్ శాస్త్రవేత్త గోపీకృష్ణకు ఉగాది పురస్కారం



శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 23 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ తెలుగు సంస్కృత అకాడమి ప్రకటించిన ఉగాది పురాస్కరాలలో షార్ శాస్త్రవేత్త గోపీకృష్ణ ఎంపికయ్యారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల కేటగిరికి సంబంధించి ఆయన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం (షార్)లో ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.గోపీకృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఇస్రోలో వివిధ విభాగాలలో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన గోపీకృష్ణ ఇటీవల ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన శ్రీహరికోటలో జరిగే రాకెట్ ప్రయోగాలు, వివిధ కార్యక్రమాలకు సంబంధించి మీడియా సమన్వయకర్తగా ఉన్నారు. ఇస్రో ఛైర్మన్ల హోదాలో సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయానికి వస్తున్న వారి వెంట ఎప్పుడూ గోపీకృష్ణ ఉంటూ ఆ కార్యక్రమాలను కూడా పర్యవేక్షిస్తూ స్థానికులతోనూ సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గోపీకృష్ణ ఈ పురస్కారం ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,105, మృతులు 22

## దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 4,48,91,989

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్23: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,105కేసులు నమోదయ్యాయి. మృతి 22 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,48,91,989కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,92,854మంది కోలుకోగా 67,806మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,329 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,61,349కి చేరగా, 80,06,680మంది వరకు కోలుకున్నారు. 1,48,502మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,82,862కి చేరింది. అందులో 67,93,674మంది కోలుకున్నారు. 71,749 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,462కి చేరింది. అందులో 40,41,949 మంది కోలుకున్నారు. 40,341మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,05,384కి చేరింది. అందులో 35,63,646మంది కోలుకున్నారు. 38,062 మంది మరణించారు.

# సరస్సులో గల్లంతైన ఇద్దరు భారతీయ విద్యార్థుల మృతదేహాలు లభ్యం



న్యూయార్క్, ఏప్రిల్ 23: అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు సరస్సులో పడిపోయిన ఘటన చివరికి విషాదంగా ముగిసింది. ముమ్మర గాలింపు అనంతరం వారి మృతదేహాలను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇండియానా రాష్ట్రంలోని మాన్‌రోయ్ సరస్సులో ఈ నెల 15న ఇద్దరు విద్యార్థులు గల్లంతు కాగా, వారి కోసం చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో చివరికి వారి మృతదేహాలు దొరికాయి. ఇండియానా యూనివర్సిటీలోని కెల్లీ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో చదువుతున్న సిద్ధాంత్‌షా(19), ఆర్యన్‌వైద్య(20) అనే ఇద్దరు విద్యార్థులు ఈ నెల 15న కొంతమంది స్నేహితులతో కలిసి ఇండియానా పొలిస్‌కు సమీపంలోని మాన్‌రోయ్ సరస్సులో విహారానికి వెళ్లారు. బోటు ప్రయాణం సందర్భంగా వీరిద్దరు ఈత కోసం సరస్సులోకి దూకారు. వారు పైకి తేలకపోయేసరికి తోటి మిత్రులు కాపాడే యత్నం చేశారు. విపత్తు నిర్వహణ బృందానికి సమాచారమందించారు. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది ముమ్మర గాలింపు చేపట్టింది. అత్యాధునిక సాంకేతికతతో భారీ ఆపరేషన్ చేపట్టింది. చివరికి ఆ ఇద్దరి మృతదేహాలను గుర్తించామని ఇండియానా డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేచురల్ రిసోర్సెస్ ప్రతినిధి వెల్లడించారు.

# 300 మంది రోగుల్ని విషపు ఇంజెక్షన్లతో చంపిన నిందితుడి అరెస్ట్

కొరుక్కుపేట, ఏప్రిల్ 23: అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరిన 300మందిని విషపు ఇంజెక్షన్లతో హత్యగావించిన దారుణం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ దారుణానికి పాల్పడ్డ నిందితుడే స్వయంగా ఆ వివరాలు చెప్పిన వీడియో తమిళనాడులో సంచలం సృష్టించింది. ఆ నిందితుడిని అరెస్ట్ చేసి విచారించిన పోలీసులు అతడు చెప్పింది వాస్తవమేనని నిర్ధారించారు. ఈ దారుణానికి పాల్పడ్డ వ్యక్తిని నామక్కల్ జిల్లా పల్లిపాళయం ప్రభుత్వాస్పత్రి మార్చురీలో పని చేసే ఓ ఉద్యోగికి సహాయకుడిగా ఉన్న మోహన్‌రాజ్(50)గా గుర్తించారు. తాను పెద్దసంఖ్యలో హత్యలకు పాల్పడ్డానంటూ మోహన్‌రాజ్ చెప్పిన వీడియో ఈ నెల 18న వెలుగు చూసింది. వయోభారంతో, తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరినవారిని వారి బంధువుల కోరికమేరకు విషపు ఇంజెక్షన్లు ఇచ్చి హత్యగావించినట్లు మోహన్‌రాజ్ ఆ వీడియోలో వెల్లడించాడు. అలా తన చేతిలో హత్యకు గురైనవారి సంఖ్య దాదాపు 300 వరకూ ఉంటుందని అతడు తెలిపాడు. చెన్నై, బెంగళూర్‌ల్లోనూ అక్కడి ఆస్పత్రుల్లో పని చేసినపుడు తాను ఇలాంటి హత్యలకు పాల్పడినట్లు మోహన్‌రాజ్ వివరించాడు. ఒక్కో హత్యకు రూ.5 వేల చొప్పున తీసుకునేవాడినని పేర్కొన్నాడు. ఆ వీడియో ఆధారంగా తాము జరిపిన దర్యాప్తులో మోహన్‌రాజ్ హత్యలకు పాల్పడినట్లు తేలిందని పల్లిపాళయం ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపారు.

# బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి



బసవేశ్వర విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మామిడి హరికృష్ణ, దైవజ్ఞశర్మ, శుభప్రద్‌పాటిల్ తదితరులు

## మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

## మహాత్మా జయంతి సభలో పలువురి నివాళి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయసాధనకు, సమసమాజస్థాపనకు కృషిచేయాలని ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహానుభావులు ఎక్కడ పుట్టింది అనేది ముఖ్యంకాదని, వారు సమాజానికి అందించి సందేశాలు, చూసినమార్గం, చేసిన సేవలే కొలమానంగా వారి జయంతులను ప్రభుత్వపరంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించమే కాకుండా వారి విగ్రహాలను ఆవిష్కరించుకొని తద్వారా వారి, చరిత్ర గురించి భావితరాలకు తెలియజేయడం జరుగుతుందని వివరించారు. మరో ముఖ్యఅతిథి డా. వకుళాభరణం కృష్ణమోహనరావు మాట్లాడుతూ పనే ప్రత్యక్షదైవమని, ఎల్లవేళలా నిజాయితి నిబద్ధతతో మెలగాలని, సమసమాజ ఏర్పడాలంటే ప్రజలంతా ఒక్కటేనని, వివక్షతలు, కుల మత లింగభేదములు లేవని, భగవంతుడు ముందు అందరూ ఒక్కటేనని బోధించిన మహానుభావుడు మహాత్మ బసవేశ్వర్వుడని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ప్రపంచానికి దిక్సూచిగా, దార్శనికుడుగా అనుభవ మంటపం అనే ప్రజాస్వామ్యబద్ధమైన వేదికను 12వ శతాబ్ధంలోనే ఏర్పాటుచేసి నిమ్నవర్గాలకు, శూద్ర అతిశూద్రులకు, మహిళలకు ప్రాతినిధ్యమిచ్చి సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించి పరిష్కార దిశగా మూలాలను వేశారని, స్వేచ్ఛా సమానత్వం, వివక్షరహిత సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా అవిరళ కృషిచేసిన మహనీయుడు బసవేశ్వరుడని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతులశాఖ, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరం ప్రభుత్వపరంగా అధికారికంగా మహాత్మ శ్రీ బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలు మహాత్మ శ్రీ బసవేశ్వర ఉత్సవ నిర్వహణ మండలి నిర్వహణలో వైభవంగా జరిగాయి.

ఉత్సవ నిర్వహణ మండలి నిర్వహణలో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు శుభప్రద్ పాటిల్ సభాధ్యక్షతన జరిగిన ఈ వీరశైవ లింగాయతుల దైవం మహాత్మ శ్రీబసవేశ్వర జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సత్యవతి రాథోడ్, డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు, విశిష్ట అతిథులుగా డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర తొలి సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, మల్కాపురం శివకుమార్, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ, జయంతి ఉత్సవ మండలి సభ్యులు తదితరులు పాల్గొని ముందుగా మహాత్మ శ్రీ బసవేశ్వర విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభకు ముల్కాపురం శివకుమార్ స్వాగతం పలికి శ్రీ బసవేశ్వర తత్వము, ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డా. మామిడి హరికృష్ణ ముఖ్యమంత్రి కెసిఆర్ పంపిన సందేశాన్ని చదివి వినిపించగా బాద్మి శివకుమార్ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ సెల్‌ఫోన్ సందేశాన్ని వినిపించారు. తదుపరి ముఖ్యఅతిథి డా. వకుళాభరణం కృష్ణమోహన్, డా. మామిడి హరికృష్ణ, బాద్మి శివకుమార్, దైవజ్ఞశర్మ తదితర అతిథుల చేతులమీదుగా శ్రీ బసవేశ్వర జయంతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు ప్రసంగించారు.



చేవెళ్లలో నిర్వహించిన బిజెపి లోక్‌సభ సంకల్పయాత్ర సభలో మాట్లాడుతున్న బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్

# విద్యార్థుల కోసం నిలదీస్తే జైలుకు పంపిస్తారా?

## ఢిల్లీ నుండి అమిత్‌షా ఫోన్ చేస్తే వదిలిపెట్టారు

## తెలంగాణ ప్రభుత్వం పెట్టే కేసులకు భయపడం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**చేవెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పేపర్ లీకెజీలీపై విద్యార్దులకు సమస్యల కోసం నీలదీస్తే జైలుకు పంపించారని, బిజెపి నాయకులు కెసులకు భయపడరని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కెవిర్ గ్రౌండ్‌లో బిజెపి చేవెళ్ల లోక్ సభ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ డిల్లీ నుండి అమీత్‌షా పులి ఫోన్ చేయగానే సిఎం కెసిఆర్ భయపడి నన్ను వదిలిపెట్టారన్నారు. బిజెపి నాయకుల ఎప్పుడు కెసులను భయపడరని, బిజిపికి ఒక్కసారి అధికారం ఇవ్వాలన్నారు. బిజెపి అధికారంలోకివస్తే ఉచిత విద్య వైద్యంను అందస్తామన్నారు.

అవినితి పాలనను అంతం చేసేందుకు బిజెపి నాయకులు శాయశక్తులపాటుపడాలన్నారు. కెసిఆర్‌ను ఇంటికి సాగనంపాల్సిన సమయం ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండిసంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, జాతీయ నాయకులు డికె అరుణ, మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, హరిష్‌రెడ్డి, ఎవిఎన్‌రెడ్డి, ప్రేమెందర్‌రెడ్డి, వెంకటేశం, అరవీంద్‌మీనన్, సామరంగారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నర్సింహారెడ్డి, మురళిదర్, వీరేందర్‌గౌడ్, విజయకుమార్, చేవెళ్ల సీనియర్ నాయకులు విజయకుమార్, మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మల్లారెడ్డి,,జిల్లా ప్రదాన కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు, బిజెవైఎం టౌన్ అధ్యక్షుడు బందారి శేఖర్‌రెడ్డి, బిజెవైఎం నాయకుల జయసింహారెడ్డి, నాయకులు చాకలి శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..

# అవినాష్‌రెడ్డి అరెస్టుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీం స్టే

## నేడు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిలుపై సుప్రీం కోర్టు శుక్రవారం ఇచ్చిన స్టేపై సోమవారం విచారించనుంది. దీంతో ఈ కేసుపై తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ కేసులో భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసిన సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని కూడా అరెస్టు చేసేందుకు యత్నించగా ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి సిబిఐ అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు పొందడం తెలిసిందే. అయితే దీని ని సవాల్ చేస్తూ వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన అత్యవసర పిటిషన్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం విచారణకు స్వీకరించి దీనిపై అవి నాష్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. ఈ సందర్బంగా సునీతా రెడ్డి తరపున వాదించిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వివేకా హ త్య కేసు చాలా దారుణమైనదని అభివర్ణించారు. వివేకా నంద రెడ్డి హత్యకుగురై రక్తపు మడుగులో పడివుంటే ఆయన గుండెపోటుతో చనిపోయారని నిం దితులు ప్రచారం చేశారని ఆయన తెలిపారు. ఇలా చేయడం వల్ల నిందితులు హత్యను పక్కదారి పట్టించారని, ఈ కేసులో ఎ4గా వున్న వ్యక్తి అప్రూవర్ గా మారి హత్య జరిగేందుకు దారితీసిన పరిస్థితులను వివరించగా, ఇప్పుడు అతనికి బెదిరింపులు వస్తున్నాయని సునీతా రెడ్డి తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో కడప ఎంపి తండ్రి భాస్కర్ రెడ్డిని, మరో ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేయగా, అవినాష్ రెడ్డిని మాత్రం అరెస్టు చేయకుండా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ కేసులో రాజకీయ వైరుధ్యాలతో పాటు అనేక అం శాలు వున్నాయని, మొదట్లో ఈ కేసును విచారించిన సిఐని సస్పెండ్ చేయగా ఆ తరువాత పదోన్నతిపై తిరిగి నియమించారని, ఇలా జరగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

సునీతా రెడ్డి న్యాయవాది వాదనలపై స్పందించిన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై ఎందుకు అభ్యంతరాలు తెలపలేదని సిబిఐ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. దీనికి స్పందించిన సిబిఐ తరపు న్యాయవాది ఈ కేసులో సాంకేతిక అంశాల ఆధా రంగా విచారణ సాగుతోందని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ఈ కేసులో అవినాష్ రెడ్డి అరెస్టుపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్య ం తర ఉత్తర్వులపై స్టే ఇవ్వడంతో పాటు దీనిపై సోమవారం విచారించనున్నట్లు ప్రకటించింది. ఈ కేసు విచారణకు ఒక గంట ముందుగానే న్యాయవాదులు కోర్టులో వుండాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

## తడచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి 7వేల కేంద్రాలు తెరిచామని.. కొనుగోళ్ళు కూడా ప్రారంభం చేస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటన వాస్తవాలకు దూరంగా ఉందన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యం వారాలు గడుస్తున్నా కొనకపోవడంతో రైతులు మార్కెట్లలోనే ఉండి ధాన్యంకు కాపలా కాస్తున్నారని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా అకాల వర్షాల వల్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం తడచిపోయిందని.. ఈ నష్టాన్ని మార్కెట్ కమిటీలే భరించాలన్నారు. అకాల వర్షాలు, పిడుగుపాటుతో పంట నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్ళను ప్రారంభించి.. నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత యాసంగిలో 90 లక్ష టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పి.. 62 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసి ఆ తరువాత కేంద్రాలను ఎత్తేశారని గుర్తు చేశారు. యాసంగిలో కూడా ఇప్పటి వరకు కొనుగోళ్ళు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యానికి వర్షం నుంచి రక్షణ కల్పించే పరికరాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. తడచిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆందోళనకు దిగకముందే ప్రభుత్వం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ విగ్రహాం ఏర్పాటు దళితుల ఓట్ల కోసమే

## సర్పంచుల నిధులను ప్రభుత్వం దారిమళ్లిస్తోంది

## చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి సర్పంచులను ఇబ్బందులకు గురిచేసు_న్నారని చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం చేవెళ్లలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం ద్వారా వివిధ పథకాల అమలు కోసం నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు దారి మళ్లించి సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. కనీసం విద్యార్థులకు బాత్‌రూమ్‌లు కూడా ఏర్పాటు చేయలేకపోతుందన్నారు. కుల వృత్తుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అక్షయ తృతీయ రోజున ఏ పని ప్రారంభించిన పూర్తి ఫలితం సాధిస్తారని, రాష్ట్రంలో తప్పకుండా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్ర రాజధానిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి దళితులను మభ్యపెట్టి ఓట్లు వేసుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్‌కు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించడం లేదన్నారు. ఫసల్ బీమాకు రాష్ట్రం వాటా ఇవ్వనందుకు రాష్ట్రంలో అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. బీజాపూర్ హైవేకు 2015లో కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ సకాలంలో చేయక పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రింగ్‌రోడ్డుకు కేంద్ర ప్రభుత్వమే రూ.20వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయారు కానీ ఆంధ్రకు వెళ్లి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కొట్టారా.... అని విమర్శించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక ఎకరానికైన సాగునీరు ఇవ్వలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఫసల్ బీమా, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ప్రవాసయోజన వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు, రాయితీపై యంత్రపరికరాలు ఇవ్వలేకపోతుందన్నారు. దళితబంధు ఏమైందని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ చేసి 30లక్షల విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చలగాటం ఆడిందన్నారు. సుస్థిరపాలన బీజేపీతోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో మోడీ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని జ్యోసం చెప్పారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, పార్టీ మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళిదర్‌రావు, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, బీమేందర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, వీరేందర్‌గౌడ్, సామ రంగారెడ్డి, కాశం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ అరవింద్‌మీనన్, నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కిరణ్, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

### ఆకట్టుకున్న కళాకారుల ఆటపాటలు

చేవెళ్లలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప భారీ బహిరంగ సభలో కళాకారులు తమ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, బీజేపీ పొగడ్తలతో కళాకారులు తమదైన శైలిలో పాటలు పాడడంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కనిపించింది.

## పర్యావరణ సమస్యల పరిరక్షణపై చర్చ

**హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** గోవాలోని దక్షిణ ప్రాంత నెట్ జీరో వర్క్‌షాప్‌లో పర్యావరణ సమస్యలు పరిరక్షణపై ఆదివారం చర్చ జరిగింది. వివిధ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు, వాతావరణ మార్పులపట్ల రాజకీయ, ప్రజా నాయకులకు అవగాహన కల్పించేందుకు స్కూల్ ఫర్ పాలసీ అండ్ గవర్నెర్స్ (ఎస్‌పిజి) యొక్క పాన్ ఇండియా ఫెలోషిప్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ వర్క్‌షాప్‌లో దక్షిణాది రాష్ట్రాల నుండి పాల్గొన 27మందిలో ఎంతో ఆసక్తిని రేకెత్తించింది. స్థూలస్థాయిలో జరుగుతున్న ఈ చర్చ రాజకీయ నాయకులకు, విధాన నిర్ణేతలకు ఎంతో ఉపయుక్తంగా, ఉత్తమంగా మిగిలిపోతుందని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాగశ్రవణ్ కిలారు అభిప్రాయపడ్డారు. చర్చ అన్ని స్థాయిల్లో జరగాలని, వాతావరణ మార్పులు, పర్యావరణ సవాళ్లతో ప్రభావితమవుతున్న, ప్రమాదంలో ఉన్న రైతులు, మత్స్య కారులలో అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లాలని సూచించారు.



# ప్రజాసమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర

- జమ్మికుంట మండలం నుంచి కమలాపూర్‌లోకి ప్రవేశం
- ధాన్యం చూపిస్తూ విలపించిన అన్నదాతలను ఓదార్చిన భట్టి

**జమ్మికుంట, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 38వ రోజు జమ్మికుంట మండలంలో జోరుగా సాగింది. ఆదివారం జమ్మికుంట మండలం శాంతినగర్ కాలనీ నుంచి బయలుదేరిన పాదయాత్ర మడిపల్లి, అంకుషాపూర్, కమలాపూర్ మండలం భీంపల్లి, ఉప్పల్, కమలాపూర్ మండల కేంద్రానికి చేరుకున్నది. సుమారు 16 కిలోమీటర్ల మేర సాగిన పాదయాత్రలో అడుగడుగున ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారిచ్చిన విజ్ఞప్తులను స్వీకరిస్తూ భట్టి తన పాదయాత్రను ముందుకు కొనసాగించారు. మడిపల్లి గ్రామంలో నేరేళ్ల వెంకన్న వ్యవసాయ పొలం వద్ద తడిసిన ధాన్యాన్ని భట్టి పరిశీలించారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి దాదాపు 400 బస్తాల ధాన్యం తడిసి ముద్దయిందని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఐకెపి నిర్వాహకులు ఇబ్బందులు పెడతారని, రైతుల ఒత్తిడికి కొనుగోలు చేసిన రైస్‌మిల్లర్లు బస్తాకు నాలుగు కేజీల ధాన్యం తరుగు తీసేయడం వల్ల తమకేమి ప్రయోజనం కలగదని వాపోయారు. అకాల వర్షం, రైస్ మిల్లర్ల దోపిడి వల్ల ఆరుగాలం కష్టపడిన తమకు మిగిలేది ఏమిటని మరో రైతు రాచమల్ల మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కొనుగోలు చేయకపోవడంతో మొక్కజొన్న పంటను రోడ్డుపైన ఆరబెట్టిన్న చింతంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్రకి ఎదురు వచ్చి మొక్కజొన్న కంకులను చూపిస్తూ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల 2500 క్వింటా ధర ఉన్నది ఇప్పుడు 1600 కు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### నీటికుంటలో నీటి ప్రాంగణం

అంకుషాపూర్ గ్రామంలో నీటి కుంటలో ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పరిశీలించారు. క్రీడా ప్రాంగణం బోర్డు తప్ప మైదానం కనిపించడం లేదన్నారు. మిషన్ భగీరథ మాదిరిగానే ఊరూరుకి ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల సంపదను పాలకులు దోపిడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని మహిళలను ఆరా తీశారు.... తెలంగాణను కేసీఆర్ బంగారు తెలంగాణ చేశాడా అని అన్నారు. తమకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని, డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, రేషన్ షాపుల్లో బియ్యం తప్ప మరే ఇతర వస్తువులు ఇవ్వడం లేదని తెలిపారు అన్ని ఇస్తామని మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని మార్చుకుందాం సార్... మీరు గట్టిగా మాకోసం కొట్లాడండి అంటూ అంకుషాపూర్ ప్రజలు భట్టి విక్రమార్కను కోరారు. జోష్ కోసం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డప్పు వాయించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పాదయాత్రకు మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల రాజయ్యలు ఆదివారం అంకుషాపూర్ గ్రామానికి వచ్చి స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. ఆ తర్వాత కమలాపూర్ వరకు భట్టితో కలిసి కదం తొక్కారు. ఈ పాదయాత్ర జమ్మికుంట మండలంలో పూర్తి అయి వరంగల్ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లిలోకి ప్రవేశించారు.



## స్ట్రాంగ్ రూం తాళం తెరిచిన అధికారులు

### 4 బాక్స్‌లకు మాత్రమే తాళాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల ఫలితాలలో అవకతవకలు జరిగాయని 2018 ధర్మపురి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై కోర్టులో కేసు వేసిన విషయం అందరికి తెలిసిందే. కాగా స్ట్రాంగ్ రూం తాళంచెవిలు లేక పోవడంతో మళ్లీ లక్ష్మణ్ కుమార్ కోర్టుకు వెళ్లగా తాళాలు పగుల గోట్టాలని ఆదేశించింది. దీంతో ఆదివారం కేంద్ర ఎన్నికల అధికారి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లగా అందులో 20 బాక్స్‌లలో 4 బాక్స్‌లకే తాళాలు ఉన్నాయి. మిగత వాటికి లేవు. మిగత బాక్స్‌లవి తాళాలు పగుల గోట్టి రికార్డ్‌లు పరిశీలిస్తున్నారు. ఈ ప్రక్రియ రాత్రి వరకు పూర్తి కాలేదు. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసిన న్యాయస్థానాల మీద నాకు నమ్మకం ఉన్నదని వడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వ్యాఖ్యానించారు.

# బిజెపి నేతలు పిచ్చి ఆరోపణలు మానుకోవాలి

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** బిజెపి నాయకులు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రూ.25కోట్లు బిఆర్‌ఎస్ పార్టీ మునుగోడు ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు ఇచ్చిందని ఆదారాలు లేని ఆరోపణలుచేశారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు మల్లురవి, వేం నరేందర్‌రెడ్డి, అనిల్, అద్దంకి దయాకర్, భూపతిరెడ్డి, నర్సా రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఫేం హీ ఖురేషీలో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్బంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ ఇలాంటి పిచ్చి ఆరోపణలు మానుకోవాలన్నారు. శనివారం భాగ్యలక్ష్మి ఆలయానికి రేవంత్‌రెడ్డి వచ్చిన ప్రమాణం చేస్తే ఈటల రాజేందర్ పారిపోయారన్నారు. ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరన్నారు. మరో సీనియర్ నేత మల్లు రవి మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటే దేశంలో విడదీసి పాలించే పార్టీ అన్నారు. బిజెపి పార్టీలో చేరిన మీరు మోసం చేసి, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతారా అన్నారు. భాగ్యలక్ష్మి దేవాలయాన్ని రాజకీయాల్లోకి తెచ్చింది మీరే అన్నారు. ఇప్పుడు నేను రేవంత్‌రెడ్డిని అనలేదు, కాంగ్రెస్ పార్టీ వాళ్లను అన్నాను అంటారు, కాంగ్రెస్ వేరు, రేవంత్‌రెడ్డి వేరు కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల పక్షాన పోరాటలు చేస్తున్నారన్నారు. మరో సీనియర్ నేత అద్దంకి దయాకర్ మాట్లాడుతూ నీ ఆరోపణలు ఆధారాలు లేకుండా అడ్డగోలుగా మాట్లాడారన్నారు. అమిత్ సా, మోడిలు ఐటం సాంగ్‌ల తెలంగాణకు వచ్చిపోతున్నారన్నారు. బిజెపిని కాపాడుతున్న కెసిఆర్, కెసిఆర్‌ను కాపాడుతున్న మోడి, అమిత్ షా అన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ రెండు వేరు కావు, మేము ఆ రెండు పార్టీలపై పోరాటం చేస్తున్నామన్నారు.



ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్

# అసెంబ్లీ ఎన్నికలకు శంఖారావం

## రేపు రాష్ట్రంలో నియోజకవర్గ సభలు

## బిఆర్ఎస్ శ్రేణులతో కెటిఆర్ టెలీకాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** అసెంబ్లీ ఎన్నికలు ముంగిట్లో ఉన్న వేళ జరగబోతున్న బిఆర్ఎస్ నియోజకవర్గ ప్రతినిధుల సభ పార్టీ యంత్రాంగం మొత్తానికి ఒక గొప్ప అవకాశమని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తొమ్మిదేళ్ల ప్రభుత్వ ప్రస్థానాన్ని ప్రజలకు మరోసారి వివరించేందుకు, పార్టీ కేడర్‌ను ఎన్నికలకు అన్ని విధాలుగా కార్మోన్ముఖులను చేసేందుకు ఇది ఎంతగానో దోహపడుతుందని వివరించారు. తొలిసారి నియోజకవర్గ స్థాయిలో జరగబోతున్న ఈ ప్రతినిధుల సభ వచ్చే ఎన్నికలకు ఒక శంఖారావం లాంటిదని అన్నారు. కార్యకర్తల్లో సమరోత్సాహాన్ని నింపడంతో పాటు ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో పార్టీ అద్భుతమైన హ్యాట్రిక్ విజయం సాధించేందుకు ఈ సభల ద్వారా బలమైన పునాది వేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహనతో పాటు బిజెపి అన్యాయాలు, మోసాలు, వైఫల్యాలపై పార్టీ శ్రేణులకు అవగాహన వచ్చేలా సభల నిర్వహణ ఉండాలన్నారు. నాటి తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని, తొమ్మిదేళ్ల తెలంగాణ ఉజ్వల ప్రయాణాన్ని సభలలో సమగ్రంగా చర్చించేలా ప్రసంగాలు, రాజకీయ తీర్మానాలు ఉండాలని వెల్లడించారు. ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో జరిగే నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సభా కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి యంత్రాంగానికి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఆదివారంనాడు పార్టీ శ్రేణులతో వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధుల సభ కార్యక్రమానికి సంబంధించి అనేక సలహాలు సూచనలను పార్టీ నాయకులకు అందించారు. దాదాపు ప్రతి నియోజకవర్గంలో 3,000 నుంచి 3,500 మంది కార్యకర్తలతో ఈ పార్టీ ప్రతినిధుల సభకు ఆహ్వానించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి దాకా అత్యంత కీలకమైన దాదాపు నాలుగు లక్షల మంది పార్టీ నాయకులను ఇందులో మమేకం చేయాలని సూచించారు. 25వ తేదిన జరిగే సభ ద్వారా వారికి ప్రతి కీలక విషయంపైన పూర్తి అవగాహన కల్పించడం ద్వారా ఆయా అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేందుకు పార్టీ యంత్రాంగాన్ని సిద్దం చేయాలని స్పష్టం చేశారు. ప్రధానంగా ఆరు తీన్మానాల ద్వారా పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే బిజెపి తెలంగాణకు అడుగడుగునా ఏ విధంగా అన్యాయం చేసిందో ప్రజలకు వివరించేలా తీర్మానాలు చేయాలని కెటిఆర్ సూచించారు. వ్యవసాయం, సంక్షేమం, పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి, విద్య-ఉపాధి, బిజెపి వైఫల్యాలు, స్థానిక అంశాలపై తీర్మానాలు చేయాలని కెటిఆర్ సూచించారు. వీటితో పాటు వివిధ అంశాలపైన సమయాన్ని బట్టి తీర్మానాలు చేసుకోవచ్చని సూచించారు.



అన్నింటి కన్నా ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి అసాధారణమైనదని, యావత్ దేశానికే తెలంగాణ వ్యవసాయ విధానం ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని తీర్మానాల్లో ప్రస్తావించాలని పేర్కొన్నారు. అలాగే కాళేశ్వరం వంటి ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుల ద్వారా సాగునీటి రంగంలో సాధించిన విప్లవం, మిషన్ కాకతీయ ద్వారా గొలుసుకట్టు చెరువులకు పునరుజ్జీవం పోసిన మహాయజ్ఞంపై పార్టీ శ్రేణులతో మాట్లాడించాలని సూచించారు. కరెంట్ చార్జీల కోతలు, చార్జీల వాతలతో దేశంలోని అన్నదాత కుదేలవుతుంటే... తెలంగాణ రైతు దర్జాగా 24 గంటల ఉచిత విద్యుత్ అందుకుంటున్న అపూర్వ సందర్భాన్ని వివరించాలని కోరారు. దేశానికి వెన్నుముక రైతన్న అయితే... ఆ రైతుకు వెన్నుముకగా కెసిఆర్ నిలిచిన విషయాన్ని ప్రతినిధుల సభా వేదికపై చర్చించాలని సూచించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ పాలకుడు ఆలోచించని విధంగా సిఎం కెసిఆర్ అమలు చేసిన రైతుబంధు, రైతు భీమాపై కూడా పార్టీ సమావేశంలో తీర్మానాలు చేయాలని చెప్పారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున వ్యవసాయ రంగానికి రైతాంగ సంక్షేమానికి పాటుపడుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నల్ల చట్టాలు తెచ్చి దేశంలోని రైతుల నోట్లో మట్టికొట్టే కుట్ర చేసిందని మండిపడ్డారు. దేశం కడుపు నింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ రైతులు కష్టించి పండించిన ధాన్యం కొనకుండా ఏ విధంగా బిజెపి అన్నదాతలకు అన్యాయం చేస్తుందో కూడా సభలో చర్చించాలని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి, సామాజిక భద్రతకు చేపట్టిన కార్యక్రమాలపైన మరొక తీర్మానం ప్రవేశపెట్టి చర్చించాలని కెటిఆర్ సూచించారు. ఇందులో భాగంగా పసిపిల్లవాడి నుంచి పండు ముసలి వరకు అందరికీ అందుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలపైన ప్రత్యేకంగా చర్చ చేయాలని సూచించారు. అలాగే విద్యారంగం ఉపాధి, అనే అంశంపైన మూడో రాజకీయ తీర్మానాన్ని చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు కెటిఆర్ సూచించారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా ప్రసంగతాలు ఉండాలని సూచించారు. దాదాపు రెండు లక్షల 30వేల ఉద్యోగాలను భర్తీ చేస్తున్న తీరుపైన కూడా ప్రత్యేకంగా ప్రస్థావన చేయాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రతి ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాటిచ్చారని ఆ హామీ మేరకు 18 కోట్ల ఉద్యోగాలు కల్పించి ఉంటే రాష్ట్రంలో బిజెపి నిరుద్యోగ మార్చ్ చేయాల్సిన అవసరం ఏముంటుందో ప్రతినిధుల సభలో తీర్మానాలు ద్వారా బిజెపిని గట్టిగా నిలదీయాలని, రాష్ట్రంలోని యువతకు వాస్తవ పరిస్థితి అర్థమయ్యేలా చర్చించాలని కోరారు. నాల్గొవ రాజకీయ తీర్మానంగా పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి ద్వారా అటు పట్టణాలు ఇటు పల్లెల్లో సాధించిన సమగ్ర ప్రగతిపైన విస్తృతంగా చర్చించుకోవాల్సిన అవసరం ఉందని కెటిఆర్ అన్నారు. ఐదో తీర్మానంగా కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనతా పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. మండిపోతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో రాజకీయ తీర్మానంలో ప్రస్తావించాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. దేశ ప్రజల జేబుల్లో నుంచి ఏకంగా 30లక్షల కోట్లను దోచుకుని దోస్తుల రుణాలు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని పార్టీ వేదికలపై ఎండగట్టాలని కోరారు. ప్రియమైన ముఖ్యమంత్రి కెసిఆర్ కడుపులో పెట్టి చూసుకుంటుంటే మోడీ మాత్రం పిరమైన ప్రధానిగా మారిపోయారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాలు, జిల్లాలకు అత్యంత కీలకమైన స్థానిక అంశాలపైన ఆరో రాజకీయ తీర్మానం రూపొందించుకోవాలని కెటిఆర్ సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టిన అంశాలు విభజన హామీలు స్థానిక ప్రజలు చేస్తున్న డిమాండ్ల పట్ల బిజెపి వ్యవహరిస్తున్న వివక్షపూరిత వైఖరి వంటి అంశాలు ఈ రాజకీయ తీర్మానాలు చేసి విస్తృతంగా చర్చించాలన్నారు. వీటితో పాటు స్వతంత్ర భారత చరిత్రలోనే తొలిసారి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడంపై కూడా తీర్మానం చేయాలని సూచించారు. ఏ పాలకుడు ఆలోచించని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్న దళితబంధు దేశం దృష్టిని ఆకర్షిస్తోందనే విషయాన్ని కూడా పార్టీ ప్రతినిధుల సభలో చర్చించాలన్నారు. రాష్ట్ర అత్యున్నత పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర నూతన సచివాలయ భవనానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టుకోవడం రాజ్యాంగ నిర్మాతకు సమర్పిస్తున్న సమ్మునత గౌరవం అనే విషయాన్ని కూడా పార్టీ వేదికపై ఘనంగా చర్చించుకోవాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, ఈ ప్రతినిధుల సభలను పెద్ద ఎత్తున విజయవంతం చేయడం ద్వారా వచ్చే ఎన్నికల సమరానికి బలమైన పునాది వేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు.



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కరచాలనం చేస్తున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## కెసిఆర్‌ను నమ్మి మోసపోయాను

### చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం కెసిఆర్‌ను నమ్మి మోసపోయానని, మోసం చేసే పచ్చి మోసగాడు కెసిఆర్‌అని చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కెవిర్ గ్రౌండ్‌లో బిజెపి చేవెళ్ల లోక్ సభ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్‌ను నమ్మి రాజకీయాలకు ఇదే గ్రౌండ్‌లో టిఆర్ఎస్ చేరి రాజకీయంలోకి వచ్చానని, అలాంటిది నెను తీవ్రంగా మోసపోయానన్నారు. పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలనుప్రవేశపెడుతుందన్నారు. కేంద్ర పథకాలనురాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులిస్తున్న గ్రామ పంచాయతీలకు ఇవ్వడలేదని, సర్పంచులకు నిధులు డ్రా చేసుకునే అవకాశం కూడ ఇవ్వడంలేదన్నారు. రాష్ట్రంలోని సమస్యలను పట్టించుకోడు కాని వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కొంటాడంటా, రాయలసీమను రత్నాల సీమగా మార్చుతానని సిఎం కెసిఆర్ ప్రగల్బాలు పలుకుతున్నాడని, రాష్ట్రంలోని సమస్యలను గాలికి వదిలిలాడన్నారు. దళితులను మోసం చేస్తూ రాష్ట్రంను దోచుకుంటున్నాడన్నారు. కెసిఆర్‌ను బొంద పెట్టి కుటుంబ పాలనను అంత మొందిచాలన్నారు. బిజిపిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండిసంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, జాతీయ నాయకులు డికె అరుణ, మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్, హరిష్‌రెడ్డి, ఎవిఎన్‌రెడ్డి, ప్రేమెందర్‌రెడ్డి, వెంకటేశం, అరవీంద్‌మీనన్, సామరంగారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నర్సింహారెడ్డి, మురళిదర్, వీరేందర్‌గౌడ్, విజయకుమార్, చేవెళ్ల సీనియర్ నాయకులు విజయకుమార్, మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మల్లారెడ్డి,, జిల్లా ప్రదాన కార్యదర్శి జి. వెంకట్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు, బిజెవైఎం టౌన్ అద్యక్షుడు బండారి శేఖర్‌రెడ్డి, బిజెవైఎం నాయకుల జయసింహారెడ్డి, నాయకులు చాకలి శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

# మోడీని ప్రధాని పీఠం ఎక్కిస్తే.. దేశాన్ని బలిపీఠం ఎక్కించినట్టే

## కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు మంత్రి కెటిఆర్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** తెలంగాణలో మరోసారి రాజకీయ వాతావరణం హీటెక్కింది. చేవెళ్లలో బిజెపి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. డీయర్ అమిత్‌షా జీ, త్వరలో అధికారంలోకి కాదు, బిజెపి అంధకారంలోకి, త్వరలో రాష్ట్రంలో బిజెపి ఖాళీ... ఢిల్లీలో ప్రధాని కుర్చీ ఖాళీ.. అని పేర్కొన్నారు. 2024లో వైఫల్యాల మోడీకి గుజరాత్ ఘర్ వాపసీ తప్పదు, మరోసారి మోడీని ప్రధాని పీఠం ఎక్కిస్తే... దేశాన్ని బలిపీఠం ఎక్కించినట్టే అనే బలమైన భానలో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.

కారు స్టీరింగ్ కాదు.. బిజెపి స్టీరింగే అదానీ చేతికి చిక్కింది. కార్పొరేట్ దోస్తు కబంధ హస్తాల్లో కమలం... విలవిలలాడుతోంది. హిండెన్ బర్గ్ రిపోర్ట్‌తో బిజెపి ఫుల్ పిక్చర్‌ను దేశ ప్రజలు 70 ఎంఎంలో చూసేశారు. ఇంకా ట్రయిలర్ అవసరం లేదన్నారు. తెలంగాణలో గల్లీ బిజెపి నేతల పగటి వేషాలు నడవవు, ఢిల్లీ పెద్దల పగటి కలలు నెరవేరవు, ఆదానీపై జేపీసీ వేయని బిజెపికి సిట్టింగ్ జడ్జి విచారణ అడిగే హక్కు ఉందా? అని ప్రశ్నించారు. ముక్కు నేలకు రాసినా... మెరాళ్ళ యాత్ర చేసినా... మోసాల మోదీని తెలంగాణ నమ్మదు, బట్టేబాజ్ బిజెపిని తెలంగాణ సమాజం క్షమించదని దుయ్యబట్టారు. కరప్షన్‌కు కెప్టెన్... మోడీ, క్యాప్షన్ బిజెపి అని వ్యాఖ్యానించారు.

ఎంఐఎం భుజంపై తుప్పుపట్టిన బిజెపి తుపాకీ పెట్టి ఎంతకాలం కాలుస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో సొంత బలం లేని పార్టీ బిజెపి పల్లె పల్లెనా బలగం కలిగిన పార్టీ బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. కేంద్ర నిధులు దుర్వినియోగమా? బారాణా తీసుకుని చారాణా కూడా ఇవ్వని బిజెపికి మిగిలేది బూడిదే అన్నారు. అదానీ విషయంలో జేపీసీ కాదు కదా కనీసం సిట్ కూడా వేయని వవారు అవినీతి గురించి మాట్లాడితే దుయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. గుజరాత్‌లో మోడీ హయాంలో అమిత్‌షా హోమ్ మంత్రిగా ఉన్నప్పుడు పేపర్ లీకులలో గుజరాత్ నెం.1గా ఉన్న మాట నిజం కాదా? గత ఎనిమిది ఏళ్లలో గుజరాత్‌లో 13 సార్లు పేపర్ లీక్స్ కాలేదా? ఈ దేశంలో వ్యాపం లాంటి అతి జుగుప్సాకరమైన స్కాం చేసింది మీ బిజెపి పార్టీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. పిఎం కేర్‌లో ఎంత జమైంది. ఏ విధంగా ఖర్చు అయ్యిందో చెప్పనివారు, కాగ్ అడిట్ పిఎం కేర్‌కు వర్తించదని నిస్సిగ్గుగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేశారు కదా అని పేర్కొన్నారు. ఎనిమిది ఏళ్లుగా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించకుండా ఇక్కడికి వచ్చి ఎవరో ఈ గులాములు రాసిచ్చిన స్క్రిప్టును వల్లే వేస్తే నమ్మేదెవరు అని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 51 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,312పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3163 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,57,493మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,851 మంది కోలుకోగా (99.47శాతం) ఆదివారం 30 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 350కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో 31 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## కోకాపేటలో బసవ భవన్ నిర్మాణానికి 10కోట్ల రూపాయలు: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన భారతీయ దార్శనికుడు, నాటి కాలం ప్రజా నాయకుడు బసవేశ్వరుని జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని వీరశైవ లింగాయత్‌లు, లింగ బలిజలు సహా రాష్ట్ర, దేశ ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు. వారు జాతికి చేసిన సేవలను, వారి బోధనలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న మత ఛాంధస విలువలను సంస్కరిస్తూ, సాంఘీక దురాచారాల మీద పోరాటం చేయడమే కాకుండా, వర్ణ వివక్ష, కుల వివక్ష, లింగ వివక్ష లేని సమాజం కోసం దాదాపు 900 ఏండ్ల క్రితమే పోరాడిన సామాజిక దార్శనికుడు బసవేశ్వరుడు అని సిఎం కొనియాడారు. ‘ అనుభవ మంటపం’ వ్యవస్థను ఏర్పాటు చేసి, అన్ని కులాలకు అందులో ప్రాతినిధ్యం కల్పించి, నాటి కాలంలోనే పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు బీజాలు వేశారన్నారు. బసవేశ్వరుని జయంతిని ఏటా రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ, వారి ఆశయాల సాధన దిశగా కార్యాచరణ చేపట్టిందని సిఎం తెలిపారు. బసవేశ్వరుని స్పూర్తిని రేపటి తరాలు కొనసాగించేందుకు గుర్తుగా వారి కాంస్య విగ్రహాన్ని ట్యాంకుబండు మీద నెలకొల్పుకున్నామన్నారు. హైదరాబాద్ కోకాపేటలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో బసవ భవన్ నిర్మాణానికి 10కోట్ల రూపాయల నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని సిఎం తెలిపారు. కుల మతాలకు అతీతంగా మనుషులంతా వొక్కటేనేప బసవేశ్వరుని సమతా తాత్వికతను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సిఎం అన్నారు. దళిత బహుజన కులాల గిరిజన, మహిళా అట్టడుగు వర్గాల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ బసవేశ్వరుని ఆశయాలను కొనసాగిస్తామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## రాజకీయాల్లో అగర్వాల్ సమాజ్ కీలక భూమిక

### నూతన అధ్యక్షుడు మున్నాలాల్ అగర్వాల్

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** అగర్వాల్ సమాజ్ ఓటర్లు ప్రస్తుతం కర్నాటక ఎన్నికలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల్లోనూ ప్రభావితం చేయగలరని అగర్వాల్ సమాజ్ ఏపి, తెలంగాణ నూతన అధ్యక్షుడు మున్నాలాల్ అగర్వాల్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్నాలాల్ అగర్వాల్‌ను బిజెపి ఓబిసి మోర్చా సోషల్ మీడియా, ఐటి జాతీయ ప్రతినిధి పెరిక సురేష్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా మున్నాల్ అగర్వాల్ మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 20లక్షల మంది అగర్వాల్ సమాజం ఉందని, రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే సత్తా ఉందన్నారు. ప్రధానంగా సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని గోషామహల్, ఖైరతాబాద్, నాంపల్లి, ముషీరాబాద్, అంబర్‌పేట్, సనత్‌నగర్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో తమ ప్రాభల్యం ఉందని పేర్కొన్నారు. పెరిక సురేష్ లాంటి యువ నేతలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిజెపి తరుపున పోటీ చేస్తే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఇదే విషయాన్ని అమిత్ షా సమక్షంలోనూ చెప్పామని గుర్తు చేశారు. ఈ కారన్యరకమంలో సెక్రటరీ సుభాష్ అగర్వాల్, సెంట్రల్ కమిటీ మెంబర్లు, కైలాష్ అగర్వాల్, సురేంద్‌గోయల్, ప్రమోద్ గోయల్, సురేష్ పట్వారీ, సురేష్ అగర్వాల్ పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై వైసిపి అల్లరిమూకల దాడిని ఖండించిన కాసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై వైసీపీ అల్లరిమూకల దాడిని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తీవ్రంగా ఖండించారు. చంద్రబాబును లక్ష్యంగా చేసుకుని చేసిన ఈ రాళ్ల దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నా, రక్షణగా ఉన్న ఎన్ఎస్‌జి కమెండో తీవ్రంగా గాయపడటం దారుణమన్నారు. ప్రతిపక్ష నేతపై దాడికి వైసీపీ ప్రభుత్వమే కారణమని, శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్ ప్లస్ కేటగిరి భద్రత మధ్య ఉన్న మాజీ సిఎంపై వైసీపీ కార్యకర్తలు రాళ్ల విసిరి దాడికి దిగడం అధికార పార్టీ దౌర్జన్యానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు పర్యటన సజావుగా సాగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పోలీసులు అల్లరి మూకలు వీరంగం సృష్టిస్తుంటే అదుపు చేయకపోవడం సహించరాని నేరమన్నారు. స్వయంగా మంత్రి ఆదిమూలపు సురేష్, ఆయన అనుచరులు రోడ్లపైకి వచ్చి చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల రువ్వుతూ దూసుకురావడం హింసాకాండను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని జ్ఞానేశ్వర్ విమర్శించారు.

## పిఎసి-1 వద్ద ఇక భక్తులకు అన్నప్రసాదాలు

**తిరుమల, ఏప్రిల్ 23ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరుని దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు నిరంతరాయంగా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వితరణ చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆదివారం యాత్రికుల వసతి సముదాయం (పిఎసి1)వద్ద అన్నప్రసాద వితరణశాలను ప్రారంభించారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో అన్నప్రసాదం భవనంలో వేచివుండకుండా భక్తులకు సుల భంగా రద్దీ ఉన్నచోట్లలో అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై సమాలోచనలు చేసిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు వీలుగా పిఎసి 1వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణశాలను ప్రారంభించారు.

ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు, తిరిగి సాయంత్రం 6.30గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు అన్నప్రసాదాలు పంపిణీ ఉంటుంది. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, అన్నదానం ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి భక్తులకు పులిహోరను తొలిరోజు పంపిణీ చేశారు. గతంలో ఉన్న ఈ విధానాన్ని కరోనాతో నిలుపుదలచేశారు. మళ్లీ ఆదివారం నుంచి ప్రారంభించి నిరంతరాయంగా కొనసాగించేలా చూస్తామని డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ తెలిపారు. తిరుమలలో ప్రస్తుతం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, పిఎసి 2, రాంభగీచా బస్టాండ్, సిఆర్ఒ వద్ద ఉన్నాయి.

## రేవంత్‌రెడ్డి ఏడుస్తూ సంస్కారం లేకుండా మాట్లాడారు

### ఏ ఉద్యమంలో జైలుకు పోయారు

### నీకు, నాకు పోలిక ఏమిటి?

### నీ చరిత్ర ఏంటి? నా చరిత్ర ఏంటి?

### బ్లాక్‌మెయిల్ చేశారని ఏ ఒక్కరు చెప్పినా ముక్కు నేలకు రాస్తా: ఎమ్మెల్యే ఈటల



**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్లమెంటులో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారని, సూరత్ కోర్టు తీర్పుపై ఇది చీకటి తీర్పు అంటూ అందరి కంటే ముందుగా స్పందించింది సిఎం కెసిఆర్ అని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ధీరుడు లెక్క కొట్లాడుతాడు అనుకున్నానని, ఎప్పుడు ఏడువడు, ధీరుడు కొట్లాడతాడు కానీ ఏడవడు అన్నారు. రేవంత్‌రెడ్డి ఏడుస్తూ సంస్కారం లేకుండా నీ అమ్మ, నీ అబ్బా అని మాట్లాడారన్నారు. నేను విద్యార్థిగా ఉన్నప్పుడే నెలల తరబడి జైల్లో ఉన్నానని, ఫీ, డైట్ చార్జీలు, యూనివర్సిటీ నిర్ణయాలు ఎదురించి కొట్లాడానని అన్నారు. తాను ఉద్యమంలో కొట్లాడుతున్నప్పుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబు పంచన చేరరన్నారు. కరీంనగర్ మీటింగ్‌కి తెలంగాణ వ్యతిరేకులు ఎలా వస్తారని ప్రశ్నిస్తే టిడిపి మీటింగ్‌కి తుపాకి తీసుకుని వచ్చిన సంగతి నువ్వు మరిచిపోయినా, మేము మరిచిపోలేదన్నారు. అశోక్ అనే ఉద్యమకారుడు తుపాకి గుంజుకున్న సందర్భంగా ఇంకా గుర్తుకు ఉందన్నారు. ఉద్యమంలో తాను కరీంనగర్, మహబూబ్‌నగర్ జైల్లో ఉన్న, నువ్వు అప్పుడు ఎక్కడ ఉన్నావన్నారు.

మాకు, నీకు పోలిక ఏమిటన్నారు. మీరు ఓటుకు నోటు కేసులో జైలుకు పోయారే తప్ప ప్రజల కోసం పోలేదన్నారు. 2014లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అందరూ టిఆర్‌కు వచ్చింది వాస్తవం కాదా? పార్టీ ఫిరాయించిన మాట వాస్తవం కాదా అన్నారు. 2019లో 90 మంది ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ ఉన్న తరువాత కూడా కెసిఆర్ లాక్కున్నారన్నారు. కాంగ్రెస్‌లో 19 మంది గెలిస్తే 12 మంది టిఆర్ఎస్‌లో చేరారన్నారు. తాను బ్లాక్‌మెయిల్ చేశారని చెప్పే ముక్కు నేలకు రాస్తానన్నారు.

రాజగోపాల్‌రెడ్డిని ఒడగొట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు ఆర్థికంగా సపోర్టు చేశారని, ఇది మునుగోడు అంతా చర్చ జరుగుతుందన్నారు. మునుగోడు కూడా రేవంత్ మహిళల మీటింగ్ పెట్టి ఏడ్చినా డిపాజిట్ రాలేదన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి, చివరికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కూడా బిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నామన్నారు. నీ ఆశలన్ని అడియాసలు అయ్యాయని ముఖ్యమంత్రి కావాలనే కలలు కల్లాయనే అన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలన్నారు. కెబిఆర్ పార్కు దగ్గర రెండు అంతస్తుల కంటే ఎక్కువ కట్టారు, నిబంధనలకు విరుద్దంగా ఆ బిల్డింగ్ దగ్గర పోతున్నాం అన్నారు. మీడియా వారు రమ్మంటే ఎందుకు వెళ్లలేదన్నారు. నా పంచాయతీ కెసిఆర్‌తో నీతో కాదన్నారు. మహిళగా ఉండి డిల్లీ లిక్కర్ స్కాంఒ ఇరుక్కుంటే ఎందుకు మాట్లాడలేదన్నారు.

రేవంత్‌రెడ్డి ఏ ప్రోగ్రాం ఇచ్చినా హౌజ్ అరెస్టులు చేస్తారు, నిన్న ఎలా రైట్ రాయిల్‌గా పంపించారు, ఇందులో ఉన్న మతలబు ఏమిటన్నారు. గిరిజన రాష్ట్రపతి అభ్యర్థి ముర్ముకు మద్దతు ఇవ్వకుండా బిఆర్ఎస్ కాంగ్రెస్ మద్దతు ఇవ్వలేదా అన్నారు. నా నియోజకవర్గంలో పోలింగ్ అధికారికి రూ. 2కోట్ల రూపాయల డబ్బులు పంపించారు. ఆ అధికారి నాకు తెలుసునన్నారు. కెసిఆర్ దుర్మార్గాలు చేస్తున్నారరు. వాటి మీద పోరాటం చేయాలన్నారు. కొట్లాడాలి అంటే మా దగ్గరకు కొట్లాడదాం అన్నారు. బిజెపి ఒంటరి కొండతా, మీరంతా ఒకటి బిజెపి ఒకటి అన్నారు.

కాంగ్రెస్ సీనియర్లు సపోర్టు చేయడం లేదు, లీడర్లు జారిపోతున్నారన్న బాధలో రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. మర్రిశశిధర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి ఎందుకు బయటకు వచ్చారని, టిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే గూటి పక్షులు అన్నారు.

## కొత్తకోట దయాకర్‌రెడ్డికి అస్వస్థత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 23:** మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కొన్ని రోజులుగా హైదరబాద్‌లో ఆయన ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం తెల్లవారు జామున దయాకర్‌రెడ్డి స్వగ్రామం చిన్నచింతకుంట మండలంలోని పర్కాపురం గ్రామానికి ఆయనను కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పర్కాపురం వెళ్లి దయాకర్‌రెడ్డిని పరామర్శించారు.

## పేపర్ లీకులు దేశాలు దాటిపోయినా పట్టింపు లేదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకుల్లో సిట్ దర్యాప్తు కొండను తవ్వి ఎలుకను పడుతున్నట్లుందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశామని సిట్ చెప్తుందన్నారు. పాత్రదారులను మాత్రమే దోషులుగా చూపెడుతూ సూత్రదారులకు క్లీన్ చిట్ ఇచ్చే పనిలో పడిందన్నారు. ప్రగతి భవన్‌లో డైరక్షన్‌లోనే సాగుతున్న దర్యాప్తులో తెరవెనుక ఉన్న అసలు దొంగలను దాచిపెడుతున్నారన్నారు. పేపర్ లీకులు దేశాలు దాటిపోయినా పట్టింపులేదన్నారు. బోర్డు సభ్యుల్లో ఒక్కరినీ అదుపులోకి తీసుకోలేదన్నారు. కనీసం కాన్ఫిడెన్షియల్ అధికారిని కూడా బాధ్యతల నుంచి తప్పించలేదన్నారు. దర్యాప్తు ముగిస్తే వరకు బోర్డు సభ్యులపై కనీసం నిఘా పెట్టలేదన్నారు. పేపర్ లీకుల్లో కేవలం ఉద్యోగులు మాత్రమే ఉంటే సిబిఐ దర్యాప్తుకు కెసిఆర్ అండ్ బ్యాచ్‌కి భయమెందుకు అన్నారు. సిబిఐ పేరు చెప్తేనే వన/కు పడుతుందంటే అసలు దొంగలు ప్రగతి భవన్‌లో ఉన్నట్లా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే పేపర్ లీకులపై సిబిఐ విచారణ జరిపించి, బోర్డును రద్దు చేసి కొత్త బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

# వరల్డ్‌వైడ్‌గా సాలిడ్ ఓపెనింగ్స్

మెగా సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా టాలెంటెడ్ హీరోయిన్ సంయుక్త మీనన్ సాలిడ్ రోల్‌లో నటించిన ఇంటెన్స్ థ్రిల్లర్ విరూపాక్ష... మంచి అంచనాల మధ్య వచ్చింది.. ఈచిత్రం మంచి మౌత్ టాక్‌ను సంతరించుకుని ఇపుడు హౌస్‌ఫుల్ రన్‌తో దూసుకెళ్తోంది.. దీంతో తాజాగా వరల్డ్‌వైడ్‌గా రెండో షో నుంచే పుంజుకున్న ఈచిత్రం వరల్డ్‌వైడ్ సాలిడ్ వసూళ్ల నమోదు



చేసినట్టుగా తెలిసింది. మొదటి రోజు ఈచిత్రం 12 కోట్ల గ్రాస్‌ను రాబట్టినట్టుగా తెలుస్తోంది.. దీంతో సాయితేజ్ కెరీర్‌లో ఇది మంచి ఓపెనింగ్‌గా నిలిచింది.. ఇక రెండో రోజు మూడో రోజులు కూడ అదే స్థాయిలో ఉంటాయని ట్రేడ్ టాక్.. ఈ సాలిడ్ థ్రిల్లర్‌ను కొత్త దర్శకుడు కార్తీక్ చందు తెరకెక్కించారు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర భారీ

# 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



టాలీవుడ్ దిగ్గజ నటుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న ఎన్టీఆర్ తన అద్భుత నటనతోసినిమాల్లో , అలాగే రాజకీయ జీవితంలో, సిఎంగా తిరుగులేని విధంగా దూసుకెళ్లి తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా చాటిన సంగతి విదితమే. ఆయన కుమారుడు బాలకృష్ణ , కుటుంబ సభ్యులు ప్రస్తుతం మంచినటులుగా మంచి క్రేజ్, పేరుతో ఉన్నారు.. విషయం ఏంటంటే ఈనెల 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆరోజు విజయ వాడలోని పోరంకిలో జరిగే కార్యక్రమంలో కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరుకా నున్నారని తెలిసింది.. అలాగే నందమూరి బాలకృష్ణ, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కూడ పాల్గొనబోతున్నారు. ఇదిలా ఉండగా చాలా రోజుల తర్వాత ఇద్దరు సూపర్‌స్టార్స్ రజనీకాంత్, బాలయ్యను ఒకే వేదికపై చూడబోతున్నామనే ఆనందంలో అభిమానులు ఉన్నారు. అయితే ఈ వేడుకకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# 'ప్రాజెక్టు కే' దర్శకుడికి స్పెషల్ విషెస్





పాన్‌ఇండియాస్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఆదిపురుష్'.. రిలీజ్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈసినిమా తర్వాత ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో వరల్డ్ లెవల్ ప్రాజెక్టు చిత్రం 'ప్రాజెక్టు కే' తెలిసిందే.. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ మాసివ్ ప్రాజెక్టు శరవేగంగా కంప్లీట్ అవుతూ ఇండియన్ సినిమా వద్ద ప్రస్తుతానికి అత్యంత ఖరీదైన సినిమాగా నిలిచింది.. ఈ సినిమా దర్శకుడు బర్త్‌డే కావటంతో యూనిట్ తమ కెప్టెన్ ఆఫ్‌ది షిప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ప్రభాస్ ఇన్‌స్టాలో తన విషెస్ తెలిపారు. మోస్ట్ టాలెంటెడ్ , దయా హృదయం కలిగిన మా దర్శకుడు నాగ్ అశ్విన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నానని క్రియేషన్‌ను వరల్డ్‌కి చూపించటానికి చాలా ఎగ్జయిటెడ్‌గా ఉన్నానని

# మమ్ముట్టికి మాతృవియోగం



మళయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రస్తుతం మలయాళలంలో హీరోగా పలు సినిమాలు చేస్తున్నారు. రీసెంట్‌గా పలు చిత్రాలు తెలుగులో కూడ డబహ అయ్యాయి.. అయితే యంగ్ టాలెంటెడ్ అఖిల్ అక్కినేని హీరోగా భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఏజెంటలో ఆయన ఓ బలమైన పాత్రలో నటిస్తున్నారు. యూనిట్ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా మమ్ముట్టికి మాతృవియోగం సంభవించింది. ఆయన మాతృమూర్తిఫాతిమా ఇస్మాయిల్ (93) వయోభార సమస్యలతో కన్నుమూశారు. ఏజెంట్ యూనిట్ విషాదంతో ఆవేదక వ్యక్తం చేసింది.. మమ్ముట్టికి పలువురు సానుభూతి తెలిపారు.

# స్టార్ డైరెక్టర్‌తో హ్యాట్రిక్ మూవీ






కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లాఠీ'.. విశాల్ తాజాగా తన కెరీర్‌లో34వ చిత్రాన్ని ప్రకటించారు. ఈచిత్రంతో తన కెరీర్‌లో రెండు సాలిడ్ మాస్ యాక్షన్ హిట్ చిత్రాలను ఇచ్చిన స్టార్ దర్శకుడు హరితో విశాల్ కొలాబరేట్ అవుతున్నట్టు తాజా ప్రకటన వచ్చింది.. ఈచిత్రాన్ని కూడ ఓ భారీ యాక్షన్ డ్రామాగా ప్లాన్ చేస్తున్నట్టు పోస్టర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. ఇందులో ఓ స్టెతస్కోప్, చుట్టూ కత్తులు అలాగే సంకెళ్లు కన్పిస్తున్నాయి.. మొత్తానికి ఈ కాంబినేషన్ నుంచి మరో సాలిడ్ మాస్ చిత్రం రాబోతోందని తెలుస్తోంది. స్టోన్ బెంచర్స్, జీ

# మహేష్ మూవీ తాజా అప్‌డేట్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా శ్రీ లీల, పూజా హెగ్డే హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం అందరికీ తెలిసిందే.. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో హ్యాట్రిక్ మూవీగా చేస్తుండటంతో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మహేష్ కెరీర్‌లో 28వ సినిమాగా ఓ సూపర్ మాస్ ఎంటంట్రైనర్‌గా అయితే మేకర్స్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇక ఆల్‌రెడీ పలు షెడ్యూల్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసుకున్న ఈచిత్రం ఇపుడు చిన్న బ్రేక్‌లో ఉంది.. ఇక నెక్ట్స్ షెడ్యూల్ అయితే ఈ మే మొదటి వారం నుంచి స్టార్ట్ చేసుకోనున్నట్టుగా తెలుస్తోంది.. అలాగే ఇదే మేనెలలో ఓ బిగ్ అప్‌డేట్‌ను కూడ మేకర్స్ ఆందివ్వనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. హారిక సంస్థ నిర్మాణం వహిస్తోంది.




అందాల బొమ్మ జాన్వీకపూర్.. 'అతిలోకసుందరి' శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి పరిచయమైంది.. తన టాలెంట్‌తో తనకంటూ ఇక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది.. గ్లామర్‌తోపాటు ప్రయోగాత్మక చిత్రాల్లో నటించేందుకు తాను ఎల్లపుడూ సిద్ధమే అంటూ వ్యవహరిస్తుందనే సంగతి విదితమే. మీరు సినిమా నటి కాకుండా ఉండి ఉంటే అనే ప్రశ్నకు ఆమె సమాధానంగా తనకు రోమింగ్ ఇష్టమని, ఒక ప్రాంతంలో ఉండిపోకుండా, అలా తిరుగుతూ ప్రపంచాన్ని చుట్టేసి దాన్నని, పుస్తకాలు రాసేదాన్ని అని తెలిపింది.. కొత్త వ్యక్తులను కలుసుకునేందుకు తనకున్న ఆసక్తిని చెప్పుకొచ్చింది.. తనకు ఇష్టమైన కారు బెంజ్‌గా చెప్పింది. తనకు నటిచన టూరిజం స్పాట్ మాల్దీవులుగా పేర్కొంది. ప్రశాంతత కోసం మూడు నెలలకు ఓసారైనా తాను అక్కడికి వెళ్తానని తెలిపింది.. ఇంతకీ కాబోయే

## కాబోయే ఆయనలో ఇవి ఉండాల్సిందే...

శ్రీవారు ఎలా ఉండాలన్న రోటీన్ ప్రశ్నకు స్పందిస్తూ. కాన్న భిన్నమైన విషయాలను చెప్పుకొచ్చింది.. తన వృత్తిని గౌరవించే వ్యక్తి లైఫ్‌లోకి రావాలని తాను కోరుకుంటానని చెప్పింది.. మంచి సెన్సాఫ్ హ్యూమర్ ఉండాలని, తెలీని విషయాన్ని నేర్చుకుంటే ఏదో ఒకటి తనకు ఉత్సాహంగా చేర్పించే వ్యక్తి ఉండాలని చెప్పింది. అన్నింటికంటే ముఖ్యంగా తన తండ్రి కంటే ఎక్కువ హైట్ ఉండాలన్న పాయింట్ చెప్పింది.. తననుకేరింగ్‌గా చేసుకునేవాడై ఉండాలని తెలిపింది.. తాను చేసిన సినిమాల్లో అత్యంత కష్టమై పాత్రలను చెబుతూ.. మిలి మూవీలో షూటింగ్‌లో భాగంగా మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌లో సెట్ ఏసిన నిజమైన ఫ్రీజర్ బాక్సుల్లో ఉండాల్సి వచ్చిందని, ఈసినిమా కారణగా తన ఆరోగ్యం దెబ్బతిందని, షూట్ అయ్యాక ఇంటికి వెళ్లినా ఫ్రీజర్‌లో ఉన్నట్టుగా తనకు అన్పించేదని చెప్పింది. గుంజన్ సక్సేనా మూవీలో పైలెట్‌గా కన్పించటం కోసం ఎంతో కష్టపడ్డానని తెలిపింది..హెలికాప్టర్ నడపటం, దానిలోంకి కిందకు దిగటం చాలా భయమేసేవని, కానీ అలాంటి సాహసాలు చేశాకే మనమేంటో మనకు అర్థమవుతుందని చెప్పుకొచ్చిందంది.. తనకు స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టమని, ముంబై వీధుల్లో తిరుగుతూ నచ్చిన ఫుడ్ తినేయాలని ఉంటుంది.

# ఓటిటిలోకి 'ధమాకా' హిందీ వెర్షన్



మాస్ మహారాజా రవితేజ హీరోగా త్రినాధరరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన సక్సెస్‌ఫుల్ మూవీ ధమాకా.. శ్రీలీల హీరోయిన్‌గా నటిం చింది.. ఈమూవీకి బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు దీన్ని గ్రాండ్ స్థాయిలో నిర్మించారు.. రవితేజ మార్క్ యాక్షన్ , ఎంటర్‌టైన్ మెంట్ అంశాలతో దర్శకుడు త్రినాధరావు తెరకెక్కించారు. ధమాకా మూవీ రవితేజ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్స్ సొంతం చేసుకున్న మూవీగా రికార్డు క్రియేట్ చేసింది.. ఇక ఇటీవల ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం నెట్‌ప్లిక్స్ ద్వారా తెలుగు వెర్షన్ ఆడియెన్స్ కు అందుబాటులోకి వచ్చింది . మంచి వ్యూస్ రాబట్టుకుంటోంది.. తాజాగా జీ5 ఓటిటి మద్యం ద్వారా మూవీ హిందీ డబ్బింగ్ వెర్షన్ కూడా అందుబాటులోకి రావటం జరిగింది. ఇక థియేటర్లలో ఆడియెన్స్ ను ఫ్యాన్‌ను ఆకట్టుకున్న ధమాకా ప్రస్తుతం ఓటిటి ఆడియెన్స్ ను కూడ అలరిస్తుండటంతో యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

# 'వాల్తేరు వీరయ్య' 100 రోజులు

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన మెగాస్టార్ చిరంజీవి ఇటీవల బాబీ కొల్లి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో నటించిన బ్లాక్ బస్టర్ మూవీ వాల్తేరు వీరయ్య.. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ చిత్రంలో వీరయ్యగా ఊర మాస్ రోల్‌లో మెగాస్టార్ సూపర్ పెర్ఫామెన్స్ కు అందరి నుంచి మంచి పేరు లభించింది.. రవితేజ ప్రత్యేకపాత్రలో నటించారు.



ఈమూవీలో ప్రకాష్‌రాజ్, బాబీ సింహా, వెన్నెల కిశోర్, రాజేంద్రప్రసాద్, సుబ్బరాజు తదితరులు నటించిన సంగతి తెలిసిందే.ఇటీవల సంక్రాంతి కానుకగా వచ్చి అన్ని ఏరియాల్లో అద్భుత కలెక్షన్స్ రాబట్టుకుంది.. తాజాగా విజయవంతంగా 100 రోజులు పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా తన అధికారిక ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఇంత పెద్ద విజయాన్ని తమకు అందించిన ప్రేక్షకులకు, అలాగే తనని తన కథను నమ్మి తనతో సినిమా చేసినందుకు ప్రత్యేకంగా మెగాస్టార్ చిరంజీఇకి, మాస్ మహారాజా రవితేజకు ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీస్‌కు దర్శకుడు బాబీ కృతజ్ఞతలు తెలిపారు. బాబీ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్‌గా 24 ఏళ్లు కంప్లీట్



టాలీవుడ్ సినిమా పరిశ్రమలోని ప్రస్తుతం మంచి క్రేజ్ ఉన్న దర్శకుల్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ ఉన్నారు. తొలి నుంచి రైటర్‌గా దర్శకుడిగా ఆడియెన్స్ లో తనకంటూ ప్రత్యేక పేరు, క్రేజ్ ఏర్పరచుకున్నారు. దర్శకుడిగా తొలిసారిగా నువ్వే నువ్వే.. మూవీతో మెగాఫోన్ పట్టారాయన.. అయితే అంతకు ముంద 1999లో వేణు తొట్టెంపూడి, లయ హీరోహీరోయిన్లుగా విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందిన స్వయంవరం మూవీతో రైటర్‌గా టాలీవుడ్‌కుతొలిసారిగా ఎంట్రీ ఇచ్చారు.. అలా రైటర్‌గా తొలి మూవీతోనే మంచి సక్సెస్ అందుకున్న త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆపై పలు చిత్రాలకు పనిచే శారు.. ఆ తర్వాత దర్శకుడిగా తొలి మూవీ నువ్వే నువ్వేతో సక్సెస్ అందుకున్నారు. అనంతరం పలు టాలీవుడ్ అగ్ర హీరోలతో పలు హిట్ చిత్రాలను తెరకెక్కించారు.. కాగా ఆయన రైటర్‌గా పనిచేసిన తొలి సినిమా స్వయంవరం 1999 ఏప్రిల్ 22న విడుదలైంది.. దీంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన విజయవంతంగా 24 ఏళ్లు పూర్తయ్యాయి.. పలువురు సినీ ప్రేక్షకులు, త్రివిక్రమ్ అభిమానులు ఆయనకు ప్రత్యేకగా శుభాబినందనలు తెలిపారు. ప్రస్తుతం త్రివిక్రమ్ మహేష్‌బాబుతో ఎస్ఎస్ఎంబి 28 మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.

# శివకార్తికేయన్ 'మహావీరుడు'



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో శివ కార్తికేయన్ ప్రస్తుతం మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు.. ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో శివ కార్తికేయన్‌కు జోడీగా ఆదితి శంకర్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్ కు మంచి స్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మహావీరుడు రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు.. ఈచిత్రాన్ని ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు.. ఈ చిత్రానికి విదు అయ్యన్న సినిమాటోగ్రఫీ అంది స్తుండగా, భరత్ శంకర్ సంగీతం సమ కూరు స్తున్నారు..

# ధనుష్ కెప్టెన్ మిల్లర్‌లో కీలక రోల్




ధనుష్ హీరోగా ఇటీవల వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'సార్' మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయం సొంతం చేసుకుంది.. దీని తర్వాత ధనుష్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లింగ్ డ్రామా మూవీ 'కెప్టెన్ మిల్లర్' 1930-40 మధ్య కాలం నాటి కథగా దర్శకుడు అరుణ్ మాధేశ్వరన్ గ్రాండ్ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ పోస్టర్స్ తో పాటు ఇటీవల రిలీజ్ అయిన మేకింగ్ వీడియో అందరినీ ఆకట్టుకుని మూవీపై మంచి అంచనాలు ఏర్పరచింది. అయితే విషయం ఏంటంటే ఇటీవల ఆర్ఆర్ఆర్ మూవీలో ఎడ్వర్డ్‌పాత్రలో కన్పించిన అమెరికన్ యాక్టర్ ఎడ్వర్డ్ సొనెన్ బ్లిక్ కెప్టెన్ మిల్లర్ మూవీలో కీలకపాత్రలో నటించనున్నట్టు మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ భారీగా నిర్మిస్తున్న ఈ మూవీ తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. త్వరలో ఈ మూవీకి సంబంధించి మరింత సమాచారం రానుంది.

# సమాజంపై సానుకూల ప్రభావం చూపాలని..



వ్యాపారం చేయాలి.. చేసేదేదైనా సమాజంపై సానుకూల ప్రభావం చూపాలన్నది ఆమె కోరిక. ఖర్చులకు సంపాదించుకోవచ్చు. పిల్లలకు సాయం చేసినట్టూ అవుతుందని ట్యూషన్లు చెప్పడం ప్రారంభించింది. అది కాస్తా వ్యాపారమైంది. అలా అలా ఒక్కోటీ ప్రయత్నించుకుంటూ వెళ్లడమే కాదు.. విజయాలూ సాధించింది. ఇతర స్టార్టప్‌లకూ పెట్టుబడి అందిస్తోంది త్రినాదాస్. ఆమె ప్రయాణమిది!

సమాజానికి సాయపడాలన్నది నాన్నని చూసే నేర్చుకున్నానంటుంది త్రినా. ఈమెది కోల్‌కతా. తండ్రి వ్యాపారవేత్త. ప్రతివారం దగ్గర్లోని పల్లెల్లో క్యాంప్‌లు నిర్వహించి, విద్య, వైద్య సేవలందించేవారు. త్రినా ఆయనతోపాటు వెళ్లి. వీలైనంత సాయం చేసేది. ఓసారిలాగే దగ్గర్లోని హాల్దియా అనే గ్రామానికి వెళ్లింది. అక్కడ ఇంటర్ పిల్లలు ట్యూషన్ చెప్పమని కోరారు. అప్పటికి ఆమె బిటెక్ చదువుతోంది. తన ఖర్చులకూ వస్తాయని కొంత మొత్తం తీసుకొని వారాంతాల్లో వచ్చి చెప్పేది. కొద్ది రోజుల్లోనే విద్యార్థుల్లో మార్పు కనిపించడంతో సంఖ్య పెరిగింది. దీంతో 'బి-జీనియస్' ప్రారంభించి ట్యూషన్లు కొనసాగించింది. ఏడాదిలోనే 1800 మంది విద్యార్థు లయ్యారు. దీంతో కొందరు ఉపాధ్యాయులను నియమించుకుంది. ఇదంతా 2012లో అప్పుడే నెలకు రూ.8-10 లక్షలు సంపాదించిందామె. తర్వాత వేరే గ్రామాలు, పట్టణాల్లోనూ ఫ్రాంఛైజీలు ఏర్పాటు చేసిన త్రినా మూడేళ్లలో తన సేవలను నైజీరియా, సౌత్ ఆఫ్రికా, నేపాల్ వంటి 8 దేశాలకు విస్తరించింది. 2016లో ఎబోలా వ్యాప్తి సమయంలో ఆఫ్రికా దేశాల్లో స్కూళ్లు మూతపడితే.. విద్యార్థులకు ఉచితంగా బోధన కొనసాగించి, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గ్లోబల్ స్టూడెంట్ ఆంత్రప్రెన్యూర్ సహా ఎన్నో పురస్కారాలు అందుకుంది.

**ఒబామా మెప్పు...** హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి మేనేజ్‌మెంట్‌లో పిజి చేసింది త్రినా. 2017లో విద్యావిధానాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని టీచింగ్ విత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (టిఎఐ) ప్రారంభించింది. దీని ద్వారా కష్టమైన కాన్సెప్టులే కాదు ప్రాబ్లెమ్ సాల్వింగ్, రీజనింగ్, పబ్లిక్ స్పీకింగ్ వంటి ఎన్నో నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేది. ఇక్కడ పాఠాలు చెప్పడానికి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, ఐఐటి వంటి ప్రముఖ విద్యాలయాల్లో చదివిన వారిని ఆహ్వానించింది. దాంతో ఈ సంస్థకు బాగా ఆదరణ పెరిగింది. లక్షల మంది విద్యార్థులను సంపాదించుకుంది. ప్రపంచవ్యాప్తంగా 130 సెంటర్లను తెరిచి బరాక్ ఒబామా నుంచి మెప్పునే కాదు. గ్రాంట్‌నీ అందుకుంది. అదే సమయంలో త్రినా స్నేహితులతో కలిసి 'టాలెంట్ ల్యాబ్స్' ప్రారంభించింది. ఇదో హెచ్‌ఆర్ సంస్థ. రంగంతో సంబంధం లేకుండా మేనేజర్ నుంచి టెక్నీషియన్ వరకు ఉద్యోగులను అందించడం వీరి పని. ఏడాదిలోనే రూ.20 కోట్ల టర్నోవర్ అందుకుందీ సంస్థ.

**సేవలు అందిస్తూ...** కరోనా సమయంలో సెక్యూరిటీ గార్డులు, ఆఫీస్ బాయ్స్ వంటి చిన్న ఉద్యోగులు ఎక్కువ ప్రభావితం అవ్వడం గమనించింది త్రినా. దీంతో దృష్టి మొత్తం వీరిపైకే మళ్లించింది. ఎందరికో తిరిగి ఉపాధి కల్పించగలిగింది. అయితే 2022లో వీళ్ల పనికి విలువ ఇవ్వకపోవడం. తక్కువ మొత్తం చెల్లించడం గమనించిందీమె. దీంతో ఉద్యోగుల సరఫరా కాకుండా సంస్థలకు వారి సేవలను మాత్రమే అందించే 'గిగ్‌చెయిన్' ప్రారంభించింది. ఇప్పుడా సంస్థ విలువ రూ.102 కోట్లకు పైమాటే ! త్రినా వయసు 32 ఫోర్బ్స్ జాబితాలోనూ చోటు దక్కించుకున్న ఈమె.. స్టార్టప్‌లకు పెట్టుబడి సాయాన్నీ అందిస్తోంది. ❑

# ఈ కాలంలో ముఖానికి చల్లగా !



ఎండలోకి అలా వెళ్లొచ్చామో లేదో దప్పిక వేస్తుంటుంది. చల్లచల్లగా ఏదైనా తాగేయాలనిపిస్తుంది. చర్మం పరిస్థితీ అంతే! తేమ తగ్గిపోవడమే కాదు ఎర్రగా కందడం, చెమటకు దుమ్ము చేరి యాక్నే వంటి ఇబ్బందులకూ దారి తీస్తాయి. దానికీ చల్లదనాన్ని అందించేయండిలా...

- చిన్న ముక్క కీరదోసకి చెంచా చొప్పున కలబంద గుజ్జు, తేనె కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దాన్ని ముఖం, మెడకి పట్టించి, 15 నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. చర్మానికి చల్లదనంతోపాటు కావాల్సిన తేమా అందుతుంది. వాపు, ఎర్రబడటం వంటివీ తగ్గుతాయి.
- అయిదు స్పూన్ల పెరుగుకు 5-10 పుదీనా ఆకులు చేర్చి మెత్తగా చేసుకోవాలి. దాన్ని పావుగంటసేపు ముఖానికి రాసుకొని, గోరువెచ్చని నీటితో కడిగేయాలి. పుదీనా చల్లదనాన్ని స్తే పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని లోతుగా శుభ్రం చేసి, మెరుపునిస్తుంది.
- స్పూను గంధానికి తగినన్ని గులాబీనీళ్లు కలిపి, ముఖానికి పట్టించండి. ఆరాక చల్లని నీటితో కడిగేస్తే సరి. ఈ లేపనంతో చర్మతాపం తగ్గడమే కాదు.. తగినంత తేమ అందుతుంది. ఛాయా మెరుగుపడుతుంది. 4. 5 స్పూన్ల గ్రీన్‌టీకి స్పూను తేనె కలిపి ముఖానికి రాయండి. గ్రీన్‌టీ చల్లదనాన్ని ఇవ్వడంతోపాటు దానిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. తేనె తేమని అందిస్తూనే ఇన్ఫెక్షన్ల బారి నుంచి రక్షిస్తుంది. అన్ ఈవెన్ టోన్‌నీ సరిచేస్తుంది. ❑

# చివర్లు చిట్లకుండా !

జుట్టు తడిగా ఉన్నప్పుడే పడుకోవడం, గట్టిగా ఉండే దువ్వెట్లు, దిండ్లు, కాలు ష్యం, పోషకలేమి, సౌందర్య ఉత్పత్తులు, సాధనాలు, సంరక్షణ లేకపోవడం.. ఇలా జుట్టు చిట్లడానికి బోలెడు కారణాలు.. కురులు ఆరోగ్యంగా, చిట్లకుండా ఉండాలంటే



పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా ప్రొటీన్, ఇనుము, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలున్న పదార్థాలను తీసుకోవాలి. పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు, చేపలు ఆకు కూరలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

- జుట్టుకు తప్పనిసరిగా పూతలు, కండిషనర్ వాడాల్సిందే. పూతలు కేశాలకు కావాల్సిన పోషణను అందించి తేమగా ఉంచుతాయి. మూడు నెలలకోసారి జుట్టు చివర్లను కత్తిరిస్తూ ఉండాలి.

4. తేనె, పెరుగు, అరటిపండు, బొప్పాయిలతో పూతలను ఇంట్లోనే ప్రయత్నించొచ్చు. వీటిని జుట్టుకు పట్టించి ఇరవై నిమిషాల తర్వాత కడిగేయాలి. షాంపూ చేసుకున్నాక కండిషనర్ వాడటం మరవొద్దు. ❑

# పట్టుచీరెలు దాచుకునే పెట్టె..







పెళ్లి కోసం ప్రత్యేకంగా వేలు ఖర్చు పెట్టి కొన్న పట్టుచీరను కూడా కబోర్డ్‌లో కుక్కేస్తే మడతలు పడి, నాణ్యత దెబ్బతింటుంది కదా.. వాటికి ఏమైనా మరకలు పడితే వాటినంత సులువుగా శుభ్రం చేయలేం. అందుకే మనసుకు నచ్చి కొనుక్కున్న పట్టు చీరలను అపురూపంగా దాచుకునేందుకు వచ్చినవే ఈ శారీబాక్స్‌లు. వివిధ వర్ణాల్లో, మెడళ్లలో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇంకెందుకు ఆలస్యం మీరూ తెచ్చేసుకోండి.











# రుచుల పొడులు



వంట చేయడానికి కూరగాయలు ఎంత అవసరమో అందులో వేసే దినుసులు, పొడులూ అంతే ముఖ్యం. ముఖ్యంగా మసాలా పొడుల ప్రాముఖ్యం చాలా ఎక్కువ. వీటితోనే కూర రుచి పెరుగుతుంది. మరి అంతటి రుచుల పొడులు మీ వంట గదిలో ఉన్నాయా.

**దాల్చినచెక్క పొడి..** నాన్‌వెజ్ కూరల్లో మసాలాలతో కలిపి దీన్ని వాడుతారు. ప్రత్యేకంగా స్వీట్లు, పెరుగులో, వేసుకుంటారు. వంటకాలకు మరింత తియ్యదనం కావాలంటే దీన్ని చేర్చుకుంటే సరి.

**బిర్యానీ ఆకులు...** వీటిని అన్ని శాకాహార, మాంసాహార వంటకాల్లో, సూపుల్లో వేసుకోవచ్చు. అయితే పరిమితంగా వాడుకోఅలి. ఎక్కువ వేస్తే చేదవుతుంది. నట్‌మగ్ పొడి.. జాజికాయ గింజలను మెత్తగా నూరి ఈ పొడి తయారుచేస్తారు. ఏదైనా వంటకానికి తీపిని జోడించే మసాలా, తక్కువ మోతాదులోనే వాడాలి సుమా.

**జీలకర్ర పొడి..** వేయించిన జీలకర్ర పొడి వంటల్లో వాడుకోవాలి. ఇది కూరకు ఘాటును, రుచిని అందిస్తుంది. రైతా, చాట్‌లలోనూ వేసుకోవచ్చు. కాసింత జీలకర్రను వేయించి పొడి చేసి పెట్టుకుంటే అవసరమైనప్పుడు వాడుకోవచ్చు. ధనియాలపొడి.. ఇది లేనిదే చాలా మంది కూ వండరు. కొత్తిమీరకు ప్రత్యామ్నాయంగా వాడుకునే ఇది రుచితోపాటు మంచి ఆసనను ఇస్తుంది.

**కూర కారం..** ధనియాలు, జీలకర్ర, ఆవాలు, పల్లీలు, సెనగపప్పు, చింతపండు, ఎండుమిర్చీ, వెల్లుల్లిని వేయించి పొడి చేసి పెట్టుకోవాలి. ఈ కారాన్ని కూరల్లో వేసుకుంటే రుచి అమోఘంగా ఉంటుంది. కారాన్ని పక్కన పెట్టేయండి మరి. ❑

### చెలి చిట్కా

చక్కెర గట్టిపడకుండా ఉండాలంటే ఆ డబ్బాలో ఎండిన నారింజ తొక్క వేస్తే చాలు. ఎంతకాలమైనా పొడిపొడిగా ఉంటుంది. ❑



# వేళ్లు బలంగా ఉండాలంటే..

అసలే 'డెస్క్' ఉద్యో గాలు.. ఆపై ఎడతెరిపిలేని పని ఒత్తడులు.. ఇక వ్యాయామానికి తీరిక ఎక్కడుంటుందనుకొనేవారికి ఇప్పుడు కావ ల్సినంత సమయం. శరీరంపై నిజంగా శ్రద్ధ ఉం డాలే కానీ.. పెద్ద గా సమయం, శ్రమ లేకుండానే ఫిట్‌గా ఉండవచ్చు. అలా పది నిమిషాల లోపే కానిచ్చేసే ఎక్సరేసైజ్ అది. దీని వల్ల చేతి వేళ్లు, మణికట్టు బలంగా తయారవుతాయి.



**మణికట్టు :** అరచేతిపైకి కనిపించేలా పెట్టా, కుడి చేతిని ముందుకు చాచండి. ఇప్పుడు అరచేతిని వెనక్కు వంచి, వేళ్లను మరో చేతి వేళ్లతో పట్టుకొని, నిదానంగా మీ వైపునకు లాగండి. బలప్రయోగం వద్దు. సాధ్యమైనంత వరకు వంచండి. ఐదు సెకన్లు అలాగే ఉంచుతూ, మూడుపార్లు ఇలా చేయండి. తరువాత చేతితో ఇదే విధంగా చేయాలి. వేళ్లకు కుడిచేయి ముందుకు చాచి, అరచేతి నేలను చూస్తున్నట్టు పెట్టండి. బొటన వేలిని రెండో చేత్తో నెమ్మదిగా సాధ్యమైనంత సాగదీసి 25 సెకన్లపాటు ఉంచండి. ఇప్పుడు బొటనవేలిని అరచేతి వైపు పుష్ చేసి, 25 సెకన్లు ఆగండి. ఇలాగే అన్ని వేళ్లతో చేయండి.

**పంజాల్లా:** చేతులు ముందుకు చాచి, అం చేతులు మిమ్మల్ని చూసేలా వంచండి. బొటనవేలు బయటకు ఉండాలి. ఇప్పుడు ప్రతి వేలి కొన.. ఆ వేలి మొదళ్లను తాకేలా బెండ్ చేయండి. అలా 30 నుంచి 50 సెకన్లు ఉన్న తరువాత వేళ్లను వదిలే యండి ఇలా నాలుగుసార్లు చేయండి. ❑

# మంచి ఫ్రెండ్స్ మీరే !



చిట్టితల్లికి వచ్చే సందేహాలన్నీ మాస్టారులా మీరే తీర్చాలి. వాళ్ల కబుర్లకు ఊఊ కొట్టాలి. ఎన్ని పనులున్నా.. వారి కోసం కాస్త ఎక్కువ సమయం కేటాయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే..

◆ ఆదివారం పార్కుకు తీసుకెళతా. పండగకు అమ్మమ్మవాళ్ల ఇంటికెళదాం.. అంటూ చిన్నారులకు అమ్మలు అప్పుడప్పుడు చెబుతుంటారు. ముఖ్యంగా పిల్లలకు చెప్పడం కంటే వారికి నచ్చినవి చేసినప్పుడు మరింత ఆనందపడతారు.

◆ రోజులో ఎక్కువసార్లు చిన్నారిని దగ్గరకు తీసుకోవాలి. మీ వెచ్చని స్పర్శ వారికి వెయ్యి ఏనుగుల బలాన్నిస్తుంది. మెచ్చుకోలుగా చిన్న కౌగిలింత, ఓ ముద్దు ద్వారా మీ ప్రేమను వ్యక్తపరుస్తూ ఉండాలి. ఇవి వారిలో మీ పట్ల ప్రేమను రెట్టింపు చేయడమే కాకుండా మీరున్నారనే భరోసా కలుగుతుంది. 3. కొందరు చిన్నారులు చురుగ్గా ఉంటారు. మరికొందరు ఏ పనైనా నెమ్మదిగా చేస్తారు. అలాంటప్పుడు వారికి చదువు చెప్పే సమయంలో, పనులు అప్పగించేటప్పుడు మృదువుగా వ్యవహరించాలి. సరిగా చేయకపోతే మరోసారి బాగా చేయమని ప్రోత్సహించాలే తప్ప కోప్పడొద్దు. వారికి చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవాటు చేయాలి. ఈ క్రమంలో కాస్త కఠినంగా ఉన్నా ఫరవాలేదు.

◆ చిన్నారి భద్రత గురించి అన్ని రకాలుగా ఆలోచించాలి. అన్ని సందర్భాల్లో తను ఆనందంగా, ధైర్యంగా ఉండేలా చూడాలి. స్కూలుకెళ్లే వారైతే ఆ రోజు స్కూల్లో ఏం జరిగిందో అడిగి తెలుసుకోవాలి. వారికి కావాల్సినవి, వారు భయపడిన సందర్భం, ఇష్టాలు.. ఇలా అన్నింటిని అడిగి తెలుసుకోవాలి. వారితో ఎక్కువ సమయం గడపాలి.

◆ చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇతరుల పిల్లలతో లేదా తోబుట్టువులతో పోలుస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇలా చేస్తే వారిలో ఆత్మన్యూనతా భావం పెరిగిపోతుంది. క్రమంగా ఎవరితోనూ కలవకుండా ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడతారు.

◆ టెన్నిస్, క్రికెట్, తాడాట, బంతాట.. ఇలా వారికి నచ్చిన ఆటను ఇద్దరూ కలిసి ఆడితే వారి ఆనందానికి అవధులుండవు.. ఇలా చేస్తే మీకూ ఆనందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి. ❑

# అక్షరాభ్యాసం



విద్య బతుకు తెరువును చూపేది మాత్రమే కాక. బతుకు పరమార్థాన్ని తెలిపేది అని కూడా మని పెదల్ల అభిప్రాయం. ఈ దృష్టితోనే అక్షరాభాస్యాన్ని ఒక పవిత్రమైన సంస్కారంగా మన వాళ్లు రూపొందించారు. పర్వదినాలు అక్షరాభాసానికి అనువైనవి. ముఖ్యంగా విజయదశమీ, శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం ఉన్న రోజు, శ్రీపంచమి వంటి పర్వదినాలలో ఈ కార్యక్రమం చేయటంవల్ల ఆ దేవతల ఆశీస్సు లూ అనుగ్రహమూ లభించి, విద్యాభివృద్ధికి దోహదం కలిగిస్తుం దని మన నమ్మ కం. సర్వసాధారణంగా అక్షరాభాస్యం ఐదో ఏట చేస్తారు. ఆ వయస్సు వచ్చే సరికి విషయాన్ని గ్రహించి అర్థం చేసుకుని మనస్సులో నిలుపుకొనే శక్తి విద్యార్థికి లభిస్తుంది. ఈ కాలంలో దేశకాల పరిస్థితులను బట్టి మూడవయేటనే అక్షరాభాస్యం చేస్తున్నారు. ఉదయం వేళ ఇంట్లోగానీ, దేవాలయంలోగానీ, పాఠశాలలోగానీ, పెద్దలు, గురువుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించవచ్చు. మన సంప్రదాయంలో విద్యాధిదేవతలు కొందరున్నారు. అక్షరాభ్యాసం నాడు ఆ దేవతలను పూజించి విద్యార్థిచేత అక్షరాలు దిద్దంచటం సంప్రదాయం. సకల విఘ్నాలనూ తొలగించే వినాయకుణ్ణి, విద్యల దేవత అయిన సరస్వతీ దేవిని అర్చించి ఈ కార్యక్రమాన్ని ప్రారం భిస్తారు. దక్షిణామూర్తి, దత్తాత్రే యుడు, విష్వక్సే నుడు మొదలైన వారిని విద్యా దేవతలుగా పూజిస్తారు. ఆ తరువాత 'ఓం నమః శివాయంః సిద్ధం నమః' అనే అక్షరా లను విద్యార్థిచేత దిద్దిస్తారు. విద్యాధి దేవత సర స్వతి అయినా, జ్ఞాన స్వరూపు డు శివుడు కాబట్టి 'నమశ్శివాయ' అక్షరాలు దిద్దడంతో అక్షరాభ్యాసం ప్రారంభమవుతుంది. విద్యార్థితో తొలి అక్షరాలను బియ్యంపై రాయించే ఆచారం కొన్నిచోట్ల ఉంది. ఆ చిన్నారికి ఎప్పుడూ ధనధాన్యాలు సమృద్ధిగా చేకూరాలని దీవించడమే ఇందులోని అంతరార్థం. ❑



ఆధ్యాత్మికం

# రాజస్థాన్‌పై ఆర్సీబీ 'రాయల్' విక్టరీ

## ఏడు పరుగుల తేడాతో రాజస్థాన్ ఓటమి



**బెంగళూరు:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 32వ మ్యాచ్‌గా బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ రాజస్థాన్‌రాయల్స్ పోటీలో చివరకు ఆర్సీబీ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో రాజస్థాన్ విజయానికి 20 పరుగులు అవసరం కాగా హార్షల్ పటేల్ బౌలింగ్‌కు వచ్చాడు. తొలి బంతికి అశ్విన్ ఫోర్ బాదాడు. రెండో బంతికి రెండు పరుగులు తీసాడు. మూడో బంతికి అశ్విన్‌మరో ఫోర్ బాదాడు. దాంతో రాజస్థాన్ విజయసమీకరణం మూడు బంతులకు పది పరుగులుగాచేరింది. నాలుగో బంతికి భారీ షాట్‌కువెళ్లిన అశ్విన్ క్యాచౌట్ అయ్యాడు. తర్వాత రెండు బంతులకు హార్షల్‌పటేల్ కేవలం రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆర్సీబీ ఏడు పరుగుల తేడాతో విజయం అందుకుంది. 190 పరుగు లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో ఆరువికెట్లకు 182 పరుగులు చేసింది. దేవ్‌దత్ పడిక్కల్ 34 బంతుల్లో 52పరుగులుచలేసాడు.


ఏడుఫోర్లు ఒకసిక్స్ తన ఖాతాలో వేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో 47 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్సర్లతో రాణించాడు. చివరిలో ధ్రువ్ జురెల్ 16 బంతుల్లో 34పరుగులు చేయడంతో పాటు రెండు ఫోర్లు, రెండు సిక్సర్లు బాది విజయం కోసం ఒంటరిపోరాటంచేసాడు. మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీకెప్టెన్సీ అదిరినా గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరగడం ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. బౌలింగ్‌లోమార్పులుచేస్తూ రాజస్థాన్‌ను కట్టడిచేసాడు. టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ గ్లెన్ మాక్స్‌వెల్ 77 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగాడు. డుప్లెసిస్ 62 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్‌లతో ఇద్దరూ అర్థసెంచరీలు బాదారు. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్, సందీప్ చెరో రెండు వికెట్లు తీసారు. అశ్విన్, చాహల్ చెరో వికెట్‌తీసారు. ఆర్సీబీ టీమ్‌లో డుప్లెసిస్ సుయాస్ హసరం గాలరూపంలో ముగ్గురు రనౌట్ అయ్యారు. అలాగే చివరి ఏడు ఓవర్లలో ఏడు వికెట్లను బెంగళూరు టీమ్ నష్టపోయింది. అయినా కూడా 189 పరుగులుచేయగలిగిందంటే అది కేవలం డుప్లెసిస్, మాక్స్‌వెల్‌ల జోరుతోనేనని స్పష్టం అయింది. మొదటి బాల్‌కే కెప్టెన్ కోహ్లీ ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన షబాజ్ అహ్మద్ రెండుకూడా ట్రెంట్‌బౌల్డ్ క్రీజులో నిలవనీయలేదు. కానీ నాలుగో నెంబరులో వచ్చిన గ్లెన్ మాక్స్‌వెల్‌తోకలిసి డుప్లెసిస్ ఒక్కసారిగా రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మాక్స్‌వెల్ స్విచ్‌హిట్‌తో రాజస్థాన్ స్పిన్నర్లని టార్గెట్‌చేయగా డుప్లెసిస్ ఫాస్ట్‌బౌలర్లపై ఫోకస్ పెంచాడు. 13.1 ఓవర్లు గడిచేసరికి రెండు వికెట్ల నష్టానికి 139 పరుగులతో తిరుగులేని స్థితిలో ఆర్సీబీ కనిపించింది. కానీ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో లేనిపరుగుకోసం ప్రయత్నించి డుప్లెసిస్ రనౌట్ అయ్యాడు. మిడాఫ్‌లో బంతిని అడ్డుకున్న యశస్విజైస్వాల్ గురిచూసి వికెట్లపైకి బంతిని విసిరాడు. దాంతో 127 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే అశ్విన్‌బౌలింగ్‌లో మాక్స్‌వెల్ బ్యాక్‌టుబ్యాక్ స్విచ్‌హిట్ ఆడబోయి సింపుల్‌గా హోల్డర్‌కి క్యాచౌట్ అయ్యాడు. అక్కడినుంచి ఆర్సీబీ వెనుకబడింది. చివరిలో మహీపాల్ లూమర్ ఎనిమిది, హసరంగా ఆరు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఫినిషర్ దినేశ్‌కార్తీక్ మాత్రం 13 బంతుల్లో రెండు ఫోర్లతో 16 పరుగులుచేసాడు. 200 పైచిలుకు పరుగులుచేయాలని భావించిన ఆర్సీబీ చివరకు 189 పరుగులకే పరిమితం అయింది. అయితే తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్‌జట్టును తమ బౌలింగ్‌తో కట్టడిచేయడంలో ఆర్సీబీ బౌలర్లు సఫలీకృతులయ్యారు. ఎట్టకేలకు ఏడుపరుగుల తేడాతో ఆర్సీబీ విజయం సాధించింది.

## గోగ్రీన్ మ్యాచ్‌లో కోహ్లీ మళ్లీ గోల్డెన్‌డక్!



**బెంగళూరు:** ఐపిఎల్‌లోప్రతిసీజన్‌లోను కనీసం ఒక్క మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ జట్టు గ్రీన్ జర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం చిన్నస్వామి స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో గ్రీన్ జెర్సీలో ఆర్సీబీ ఆడుతోంది. ఈమ్యాచ్‌లో టాస్‌గెలిచిన రాజస్థాన్ ఫీల్డింగ్‌ఎంచుకోగా ఓపెనర్‌గా వచ్చిన తాత్కాలిక కెకెప్టెన్ విరాట్‌కోహ్లీ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. అదికూడా మ్యాచ్‌లో మొదటి బంతికే ఆతడు ఎల్బీడబ్ల్యుగా ఔట్ అయ్యాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌వేసిన ఎడమచేతి వాటం ఫాస్ట్‌బౌలర్‌ట్రెంట్ బౌల్ట్ మొదటి బంతిని ఇన్‌స్వింగర్‌రూపంలో సంధించాడు. దాంతో బంతి నేరుగా వెళ్లి ప్యాడ్‌ణి తాకింది. ఈక్రమంలో ఎల్బీడబ్ల్యుకోసం రాజస్థాన్ రాయల్స్ అప్పీల్‌చేయగా ఫీల్డ్ అంపైర్‌వేలెత్తేశాడు. ఔట్ అయిన తీరుతు షాక్‌కి గురయిన కోహ్లీ కనీసం డిఆర్ఎస్‌కోరేసాహసంకూడా చేయలేదు. రిప్లేలో బంతినేరుగా వెళ్లి మిడిల్‌స్టంప్‌ను తాకేలా కనిపించింది. గ్రీన్‌జెర్సీలో మ్యాచ్ ఆడుతూ కోహ్లీ ఇలా గోల్డెన్‌డక్‌గా ఔట్ కావడం ఇది రెండోసారి.

## వేలంలో అన్‌సోల్డ్‌హీరో ఇపుడు గ్రేట్ ఐపిఎల్ క్రికెటర్!



**అమ్మదాబాద్:** టీమిండియా బౌలర్ మోహిత్‌శర్మ కెరీర్ ఆకస్మికంగా మలుపులు తిరిగింది. ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసి పర్పుల్ క్యాప్‌సొంతంచేసుకున్న ఈపేసర్ తర్వాత వేలంలో ఎవరూ తీసుకోకూపోవడంతో నెట్‌బౌలర్‌గా అవతారం ఎత్తాడు. తన ప్రతిభతో మళ్లీ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చి గుజరాత్ టైటాన్స్ విజయాల్లో కీలకపాత్రపోషిస్తున్నాడు. 2013నుంచి 2015వరకూ చెన్నైతరపున ఆడిన మోహిత్‌శర్మ ధోనీకి నమ్మకస్తుడైన బౌలర్‌గా మారాడు. 2014సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 23 వికెట్లతో పర్పుల్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. కానీ చెన్నై ఫ్రాంచైజీపై బిసిసిఐ రెండేళ్లపాటు నిషేధం విధించడంతో మోహిత్ పంజాబ్‌కు మారాడు. 2016:18 వరకూ ఆతడు పంజాబ్‌కింగ్స్ తరపున ఆడినా పెద్దగా రాణించలేకపోయాడు. 2019లో తిరిగి చెన్నై జట్టులోకి వెళ్లిన మోహిత్ గాయం కారణంగా ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. 2020 సీజన్‌లో ఆతడు ఢిల్లీ కేపిటల్స్ తరపున ఆడాడు. తర్వాత ఫ్రాంచైజీలు వేలంలో మోహిత్‌శర్మను పట్టించుకోలేదు. సర్జరీచేయించకుని క్రికెట్ ఆడాలనిచూస్తున్న మోహిత్‌శర్మకు షాక్‌తగిలింది. 2022లో గుజరాత్ టైటాన్స్ ఐపిఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వగా ఆఫ్రాంచైజీ హెడ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టిన ఆశిష్‌నెహ్రానుంచి మోహిత్‌శర్మకు పిలుపు వచ్చింది. తర్వాత గుజరాత్ మేనేజ్‌మెంట్ వేలంలో 50 లక్షల బేస్‌ప్రైస్‌కు కొనుగోలుచేసింది. మొదటి మూడు మ్యాచ్‌లు ఛాన్స్‌రాలేదు. పంజాబ్‌తోజరిగిన మ్యాచ్‌లోకి వచ్చిన మోహిత్ 18రన్స్‌మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. రాజస్థాన్‌తోమ్యాచ్‌లో రెండు ఓవర్లే బౌలింగ్‌చేసిన మోహిత్ ఏడు రన్స్‌మాత్రమే ఇచ్చాడు. లక్నోతో జరిగిన మ్యాచ్‌లోకూడా రెండు వికెట్లుతీసాడు.

## అర్షదీప్ బంతి వేగానికి బిసిసిఐకి 60 లక్షల నష్టం!





**ముంబయి:** వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఉత్కంఠపోరులో పంజాబ్‌కింగ్స్ చివరి ఓవర్‌లో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో అర్షదీప్‌సింగ్ అద్భుతంగా బౌలింగ్‌చేసి పంజాబ్‌ను గెలిపించాడు. చివరి రెండు ఓవర్లలో ముంబై విజయానికి 31 పరుగులు అవసరం అయితే 19వ ఓవర్‌లో 15 వచ్చాయి. చివరి ఓవర్‌లో ముంబయి విజయానికి 16 పరుగులకు అనుభవం ఉన్న అర్షదీప్ చివరి ఓవర్‌ను అద్భుతంగా బౌలింగ్‌చేసాడు. మొదటి రెండు బంతులకు ఒక్కపరుగుమాత్రమే ఇచ్చిన అర్షదీప్ మూడో బంతికి అద్భుత యార్కర్‌తో తిలక్‌వర్మను బౌల్డ్‌చేసాడు. అర్షదీప్ బంతి వేగానికి మిడిల్‌స్టంప్ విరిగిపోయింది. నాలుగోబంతికి అచ్చుగుద్దినట్లు అదేలావేసిన అర్షదీప్ నేహాల్ వదేరాలను బౌల్డ్‌చేసాడు. ఈసారి కూడా మిడిల్‌స్టంప్ రెండు ముక్కలయింది. దీనితో రెండు వికెట్లు నష్టపంచేయడమేకాకుండా పంజాబ్‌జట్టు 13 పరుగుల తేడాతో విజయం అందుకోడానికి అర్షదీప్ కీలకం అయ్యాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 13 వికెట్లు తీసిన అర్షదీప్ పర్పుల్‌క్యాప్‌ను సొంతంచేసుకున్నాడు. అర్షదీప్ విరగ్గొట్టిన ఎల్ఇడి స్టంప్స్ జత ధర వేలడార్లలో ఉంటుంది. కెమేరా, ఎల్ఇడి లైట్లు, జింగ్ బెయిల్స్ ఉండటంతో ఈ స్టంప్స్ ధర ఎక్కువ. ఒక్కటి దెబ్బతిన్నా సెట్‌మొత్తం మార్చాలి. ఎల్ఇడి స్టంప్‌ధర రూ.24 లక్షలనుంచి రూ.30 లక్షలవరకూ ఉండే అవకాశం ఉంది. రెండు స్టింప్‌లకు కలిపి అర్షదీప్‌కారణంగా బిసిసిఐకి రూ.60లక్షలవరకూ నష్టం వాటిల్లింది. చేరింది. దీనితో పంజాబ్‌కెప్టెన్ సామ్‌కరన్ అర్షదీప్‌చేతికి బంతిని ఇచ్చాడు. ఒత్తిడిమధ్య టీమిండియా తరపున ఫైనల్ ఓవర్‌వేసి గెలిపించిన

## రిషబ్‌పంత్‌కు స్టార్ స్పోర్ట్స్ బంపర్ ఆఫర్



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ ఆటకు దూరం అయిన టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బంపర్ ఆఫర్ వచ్చింది. ఐపిఎల్‌సహా క్రికెట్‌మ్యాచ్‌లు ప్రసారంచేస్తున్న స్టార్‌స్పోర్ట్స్‌నుంచి ఆఫర్ భారీగా వచ్చింది. దేశంలోక్రికెట్‌పాపులారిటీని పెంచేందుకు స్టార్ స్పోర్ట్స్ కొత్తకొత్త క్యాంపెయిన్లు చేపడుతోంది. ఇందుకోసం ప్రముఖ క్రికెటర్లతో బిలీవ్ అంబాసిడర్లుగా ఒప్పందంచేసుకుంటోంది. ఈ అంబాసిడర్లు దేశంలో వివిధప్రాంతాలనుంచి వస్తారు. వేరువేరు ఐపిఎల్ టీమ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. విస్తృత ప్రచారంతో క్రికెట్, ఐపిఎల్‌పాపులారిటీపెంచడంతోపాటు ఫ్యాన్స్‌లో మరింతజోష్ తెచ్చేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించింది. తమ ఫోకస్‌మొత్తం యంగ్‌టర్క్‌లపైనే ఉంటుందని వివరించింది. ప్రస్తుతం ఈతరహా అంబాసిడర్లు ఇద్దరుమాత్రమే ఉంటే ఇపుడు ఆ సంఖ్యను ఆరుగురికి పెంచింది. వీరిలో విరాట్‌కోహ్లీ, హార్దిక్‌పాండ్యా వంటి స్టార్‌ప్లేయర్లు ఉన్నారు. ఈ బృందంలోకి రిషబ్‌పంత్‌ను కూడా ఇపుడు ఎంపికచేసింది. పంత్ ఈసంస్థతో కలిసి పనిచేయడంవల్ల క్రికెట్‌పాపులారిటీ పెరుగుతుందని విశ్వసిస్తున్నట్లు స్టార్‌స్పోర్ట్స్ నిర్వాహకులు తెలిపారు. స్టార్‌స్పోర్ట్స్ బిలీవ్ అంబాసిడర్‌గా సంస్థతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందని పంత్ వెల్లడించాడు. క్రికెట్‌కు మరింత పాపులారిటీ తీసుకువస్తానని, కుర్రాళ్లలో ఈ క్రీడపట్ల క్రేజ్‌ను పెంచుతానని అన్నాడు.

# 8 బ్యాంకులపై ఆర్‌బిఐ వేటు!

**ముంబై, ఏప్రిల్ 23:** గత కొన్నేళ్లుగా బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు కఠిన చర్యలు తీసుకుంటోంది. దీంతో కొన్ని బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసింది. ఇది మాత్రమే కాదు, సెంట్రల్ బ్యాంకు కొన్ని పెద్ద బ్యాంలకుపై భారీ జరిమానాలు విధించింది. రిజర్వ్ బ్యాంకు ఈ చర్య వల్ల సహకార బ్యాంకులు గరిష్ట నష్టాలను చవిచూస్తున్నాయి. మరోవైపు సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఎనిమిది సహకార బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసింది. నిబంధనలు పాటించని బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు 114 సార్లు జరిమానా విధించింది. సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. ఈ బ్యాంకుల ద్వంద్వ స్థితి, బల హీనమైన ఫైనాన్సింగ్ వ్యాపారం కారణంగా ఈ సహకార బ్యాంకులు స్థానిక రాకీయ నాయకుల జోక్యంతో సమస్యను ఎదుర్కొంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు చర్యలు ప్రారంభించింది. గత యేడాది ఎనిమిది బ్యాంకుల లైసెన్సులను రద్దు చేశారు. ముధోల కో-ఆపరేటివ్ బ్యాంకు, మిలాత్ కో-ఆపరేటివ్ బ్యాంకు, శ్రీ ఆనంద్ కో-ఆపరేటివ్ బ్యాంకు, రూపి కో-ఆపరేటివ్ బ్యాంకు, దక్కన్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు, లక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు, సేవా వికాస్ కో-ఆపరేటివ్ బ్యాంకు, బాబాజీ డేట్ ఉమెన్స్ అర్బన్ బ్యాంకు వంటి బ్యాంకులపై కొరడా ఝులిపించింది. తగినంత మూలధనం లేకపోవడం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టాన్ని పాటించకపోవడం వంటి కారణాలతో ఆర్‌బిఐ ఈ బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసింది. భవిష్యత్తులో ఆదాయం తగ్గేఅవకాశం ఉన్నందున ఈ బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లుగా ప్రకటించింది. గత కొన్నేళ్లుగా సహకార బ్యాంకింగ్ రంగంపై ఆర్‌బిఐ పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేసింది.





## విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబై, ఏప్రిల్ 23:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాప్రకారం భారత్‌లో విదేశీ మారక నిల్వలు వరుసగా రెండవ వారం కూడా పెరిగాయి. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు మొత్తం 586.41 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతకుముందు వారం కంటే ఇది 1.65బిలియన్లు ఎక్కువ. గత వారంలో మొత్తం నిల్వలు 6.306 బిలియన్ డాలర్లు పెరిగి 584.755 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2021 అక్టోబర్‌లో భారత్ విదేశీ నిల్వలు 645 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పడిపోకుండా చూసే క్రమంలో రిజర్వ్ బ్యాంకు భారీగా డాలర్లు వ్యయం చేయడంతో గరిష్టస్థాయి నుంచి 100 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయాయి. ఏప్రిల్ 14తో ముగిసినవారానికి యుఎస్ఇ 2.204 బిలియన్లు పెరిగి యుఎస్‌డి 516.635 బిలియన్లకు చేరుకుంది. యుఎస్-యేతర లాభం లేదా తరుగుదల విలువ విదేశీ మారక నిల్వలలో ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి కరెన్సీలు డాలర్‌పరంగా నిర్ణయించబడిన విదేశీకరెన్సీ ఆస్తులలోచేర్చారు. అపెక్స్ బ్యాంకు గణాంకాల ప్రకారం రిపోర్టింగ్ వారంలో ఐఎంఎఫ్‌తో భారత్ రిజర్వ్‌స్థానం యుఎస్‌డి 12 మిలియన్లు పెరిగి యుఎస్‌డి 5.19 బిలియన్లకు చేరుకుంది. భారతదేశం విదేశీ నిల్వలు వరుసగా రెండవ వారంలో పెరిగాయని కూడా వెల్లడించింది. దేశీయ కరెన్సీలో స్థిరత్వాన్ని కొనసాగించేందుకు విదేశీ మార్కెట్లలో ఆర్‌బిఐ జోక్యంతో ఏప్రిల్ 14, 2023న ఇది 584.76 బిలియన్ డాలర్ల నుంచి 1.657 బిలియన్ డాలర్లు పెరిగి 586.421బిలియన్లకు చేరిందన్నారు. విదేశీ నిల్వలు 9 నెలల్లో అత్యధికంగా పెరిగాయన్నారు. బంగారం నిల్వలు యుఎస్‌డి 521మిలియన్లు తగ్గి యుఎస్‌డి 46.125 బిలియన్లకు చేరుకున్నాయి. సెంట్రల్ బ్యాంకు ప్రకారం, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ యుఎస్‌డి 38మిలియన్లు తగ్గి యుఎస్‌డి 18.412 బిలియన్లకు చేరుకున్నాయి. మరో వైపు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 81.77 నుంచి 82.09కు పడిపోయింది.



## యాక్సిస్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన కాలవ్యవధులపై బ్యాంకు 5 బేసిస్ పాయింట్లు పెంచామని బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై 9 నెలల నుంచి యేడాది, 24 నెలల కాలవ్యవధిపై 5బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీరేటు 6శాతానికి మార్చింది.





మొత్తంగా 7 రోజుల నుంచి 10 యేళ్లలోపు ఎఫ్‌డిలపై బ్యాంకు 3.5శాతం నుంచి 7.20శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. 2 యేళ్ల నుంచి 30 నెలల మధ్య డిపాజిట్లకు అత్యధికంగా 7.20 శాతం వడ్డీని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు 7.95శాతం వడ్డీని బ్యాంకు అందచేస్తోంది. బ్యాంకు అధికారం వెబ్‌సైట్ ప్రకారం, 7-45 రోజుల డిపాజిట్లకు 3.5శాతం, 46-60 రోజులకు 4శాతం, 61 రోజుల నుంచి 3 నెలలకు 4.5శాతం, 3-6నెలల మధ్య 4.75శాతం, 6-9నెలల మధ్య కాలానికి 5.75శాతం, యేడాది నుంచి యేడాది 24రోజులకు 6.8శాతం, యేడాది 24 రోజుల నుంచి 13 నెలలకు 7.1శాతం, 13 నెలల నుంచి 2యేళ్ల వరకు 7.15శాతం, 30 నెలల నుంచి 10యేళ్ల వరకు 7 శాతం వడ్డీ లభిస్తుంది. అన్ని కాలవ్యవధులపై సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం వడ్డీ వర్తిస్తుంది.

## ఐటిసి అరుదైన ఘనత

**ముంబై, ఏప్రిల్ 23:** భారత్ ఎఫ్ఎంసిజి దిగ్గజం ఐటిసి మార్కెట్ విలువపరంగా అరుదైన ఘనతను సాధించింది. దేశంలోనే 7వ అతిపెద్ద భారతీయ సంస్థగా నిలిచింది. ద్రవ్యోల్బణం, గ్రామీణ మార్కెట్లో బలహీన అమ్మ కాలు ఉన్నప్పటికీ కంపెనీ మెరుగ్గా రాణిస్తోంది. ఈ యేడాది ప్రారంభం నుంచే 21శాతం, గతేడాది కాలంలో 56శాతం మేర పుంజుకుంది. దాంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.5 లక్షల కోట్ల మార్కును కూడా దాటింది. ఈ మైలు రాయిని చేరిన 11వ కంపెనీగా మారిన అనంతరం, హెచ్‌డిఎఫ్‌సిని అధిగమించి ఏడవ అతిపెద్ద దేశీయ కంపెనీగా ఎదిగింది. గత మూడు సెషన్లలోనే ఐటిసిలో పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ల సంపద రూ.11,400 కోట్లకు పైగా పెరిగింది. ఇదే సమయంలో కంపెనీ 56 శాతం రాబడిని ఇవ్వగా, ఇది మరో దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ స్టాక్ 13శాతం రాబడిని ఇచ్చింది.





# వాణిజ్యం

## టాక్స్ పేయర్లపై సైబర్ నేరగాళ్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** మోసాలు చేసి బతికే వాళ్లకు ప్రతి దానిలోనూ అవకాశాలు కనిపిస్తూనే ఉంటాయి. పైగా ప్రస్తుతం డిజిటల్ యుగం విస్తృతంగా వ్యాప్తి చెందిన తరుణంలో అన్ని పనులు ఉన్న చోటు నుంచే పూర్తి చేసుకోవడం పెరిగింది. సైబర్ నేరగాళ్లు వీటిని అదునుగా తీసుకుని కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. పాత ఆర్థిక సంవత్సరం ముగిసిన తరుణంలో చాలా మంది తమ టాక్స్ రిటర్న్ ఫైల్ చేసే కంగారు లో ఉన్నారు. ఇప్పటి వరకు క్రెడిట్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ కెవైసి మోసాలకు పాల్పడిన సైబర్ కేటుగాళ్ల వలలో ఇప్పుడు టాక్స్ పేయర్స్ చిక్కుకుంటున్నారు. అలా డబ్బు పోగొట్టుకుంటున్న ఘటనలు తాజాగా వెలుగులోకి వస్తున్నాయి. పన్నులు చెల్లించే వారి వివరాలు తెలుసుకుంటున్న సైబర్ నేరగాళ్లు, వారికి ఫేక్ ఎస్ఎంఎస్, ఇ-మెయిల్స్ పంపుతున్నారు. పాన్, ఆధార్ వంటి వివరాలను వెంటనే అప్‌డేట్ చేయాలని లేకుండా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని నమ్మ బలుకుతున్నారు. పొరపాటున వారి మాటలు నమ్మిన వారు పంపిన మేసేజీల్లోని లింక్స్ క్లిక్ చేస్తే, ఒక యాప్ మీ స్మార్ట్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. అందులో మీ బ్యాంకు వివరాలు, ఆధార్ వంటి కీలక సమాచారానికి సంబంధించి వివరాలను అడుగుతున్నారు. పొరపాటున వాటని నింపితే ఇక అంతే సంగతులు. విలువైన మీ పర్సనల్ సమాచారం సైబర్‌మోసగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. అందువల్ల వ్యక్తిగత వివరాలు, సున్నితమైన బ్యాంకింగ్‌సమాచారం. ఫిన్‌నంబర్లు వంట వాటివివరాలను మోసగాళ్లకు అందకుండా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఇందుకోసం ముందుగా అనుమానాస్పద లింక్స్, మెసేజీలకు దూరంగా ఉండడంచాలాముఖ్యం. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అనుమానం వస్తే ముందుగా మీ బ్యాంకుకు సంప్రదించడం ఉత్తమం.





## రికరింగ్ డిపాజిట్లపై బ్యాంకుల సూపర్ వడ్డీ ఆఫర్..

**ముంబై, ఏప్రిల్ 23:** స్వల్ప కాలిక అవసరాల కోసం పెట్టుబడులు పెట్టేందుకు మనలో చాలా మంది రికరింగ్ డిపాజిట్లను ఎంచుకుంటుంటారు. ఇందులో యేడాది యేడాది నుంచి 10 యేళ్ల కాలానికి డబ్బు దాచుకునేందుకు వెసులుబాటు ఉంటుంది. రెగ్యులర్ ఇన్‌కమ్ ఉండేవారు వీటిలో మంచి వడ్డీ ఆదాయాన్ని పొందవచ్చు. రిజర్వ్ బ్యాంకు వరుసగా ఆరుసార్లు వడ్డీరేట్లను పెంచడంతో అనేక పెట్టుబడి సాధనాల వడ్డీరేట్లు పెరిగాయి. ఈ క్రమంలో 5యేళ్ల కాలానికి చేసే ఆర్డీలపై మంచి రేటు ఆఫర్ చేస్తున్న ఫైనాన్స్ సంస్థల జాబితాలో డిసిబి బ్యాంకు ముందు స్థానంలో నిలిచింది. రికరింగ్ డిపాజిట్లపై బ్యాంకు 7.60శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇన్వెస్టర్లు ఐదేళ్లపాటు ప్రతి నెల రూ.5వేలు ఇన్వెస్ట్ చేస్తే చివర్లో రూ.3.66 లక్షలు పొందుతారు. ఇక సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐదేళ్ల కాలవ్యవధికి 7.5శాతంవడ్డీని అందిస్తుంది. చిన్నఫైనాన్స్ బ్యాంకుల్లో సూర్యోదయ్ ఉత్తమ రేటుతో ఐదేళ్లపాటు నెలకు రూ.5వేలు ఇన్వెస్ట్ చేస్తే రూ.3.65లక్షలు పొందవచ్చు. ఇక ప్రైవేట్ బ్యాంకర్ ఇండస్ ఇండ్ ఐదేళ్ల కాల వ్యవధి కోసం ఆర్‌డిలపై 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. ఇందులో ఐదేళ్ల పాటు నెలకు రూ.5వేలు పొదుపు చేసే వారికి రూ.3.62 లక్షలు లభిస్తాయి. ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఉజ్జీవన్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐదేళ్ల కాలవ్యవధి ఆర్‌డిలపై 7.20శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. వీటిలో ఎవరైనా ఇన్వెస్టర్ నెలకు రూ.5వేలు పెట్టుబడి పెడితే, వారు డిపాజిట్ ముగిసే సమయంలో రూ.3.62 లక్షలు అందుకుంటారు. చివరగా ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులతో సహా ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు ఐదేళ్ల కాలానికి ఆర్‌డిలపై 7శాతం వడ్డీని అందిస్తున్నాయి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకు, ఎస్ బ్యాంకులతో సహా ఇతర చిన్న ప్రైవేట్ బ్యాంకులు కూడా ఐదేళ్ల కాలానికి 7శాతం వడ్డీని అందిస్తామని హామీ ఇస్తున్నాయి.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.